సాహితీ
సాహిత్య ఆలోచనలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
తాడేపల్లిగూడెం
fb.com/vaartha


మహారాష్ట్రలో బాలీవుడ్ పోరాటం
5లో
ఎన్సీపిలో చేరిన సిద్ధిఖీ తనయుడు జిశాన్


Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
26-10-2024శనివారం సంపుటి: 30 సంచిక: 268 పేజీలు: 10+4 వెల: 6.50


# రెండేళ్లలో పోలవరం పూర్తి

## అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు


## క్షేత్రస్థాయి కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు

## నేటి నుంచి టిడిపి సభ్యత్వ నమోదు

## రూ.100తో సభ్యత్వం తీసుకొంటే రూ.5లక్షల బీమా సౌకర్యం



**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** క్షేత్ర స్థాయి నుంచి పార్టీ కార్యకర్తల అంకితభావం, నిస్వార్థంతో చేసే త్యాగాలు తెలుగుదేశంపార్టీకి గట్టి రక్షణ కవచాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు,కష్టనష్టాల్లోను పార్టీకి అత్యంత విశ్వసనీయతో పనిచేసేది వారెనన్నారు. క్రమశిక్షణ,విధేయత, పట్టుదల ఉన్న కార్యకర్తలు టీడీపీకి ఉన్నాకన్నారు.ఈ నెల 26 నుంచి జరగనున్న టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ఆ పార్టీ అధినేత ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. పార్టీని బలోపేతం చేయడం, నామినేటెడ్ పదవుల భర్తీపై ఉండవల్లిలోని తన నివాసంలో నేతలతో చర్చించారు. శనివారం నుంచి ప్రారంభమయ్యే టిడిపి సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టేలా తెదేపా ఏర్పాట్లు చేస్తోంది. రూ.100సభ్యత్వంతో తెదేపా కార్యకర్తలకు రూ.5లక్షల వరకు ప్రమాద బీమా, వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం సాయం అందించనున్నారు. అలాగే రెండో దఫా నామినేటెడ్ పదవుల భర్తీపై ఉదయం నుంచి మూడు గంటల పాటు నేతలతో సీఎం చర్చించారు. సాధ్యమైనంత త్వరగా రెండో లిస్ట్ విడుదల చేసేలా కసరత్తు చేస్తున్నారు. మొదటి దశలో ఇచ్చిన 21నామినేటెడ్ పదవులకు రెట్టింపు సంఖ్యలో రెండో జాబితా ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో కూటమి పక్షాలతోనూ చంద్రబాబు సంప్రదింపులు జరుపుతున్నారు. కష్టపడిన వారికే పదవి అనే విధానంలో భాగంగా నామినేటెడ్ పోస్టులకు ఎంపికపై చర్చిస్తున్నారు. పార్టీని ఏ లాభం ఆశించకుండా అన్ని వేళల్లో అండగా ఉన్న కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యతను ఇస్తామన్నారు.ఏ ఒక్కరికి అన్యాయం జరుగదన్నారు.గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ నిర్ణయాన్ని గౌరవించి పోటీకి దూరంగా నిలిచిన కార్యకర్తలు,నాయకులను ఎప్పుడు ప్రాధాన్యతను ఇస్తామన్నారు. రాష్ట్రంలో గత నాలుగు నెలల కాలంలో మనం జెఎస్పీ,బిజెపిలతో కలిసి నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వం మంచి ఫలితాలను సాధిస్తుందన్నారు.మన నిర్ణయాలకు కేంద్రం నుంచి సంపూర్ణ మద్దతు లభించడం మనం సాధించిన విజయం అన్నారు.దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్ల కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు.సామాజిక పెన్షనులు పంపిణీ పథకం,ఫీజు రీఎంబర్సు మెంటు బకాయిల చెల్లింపుకు తీసుకున్న నిర్ణయాలు,ప్రతి నెల మొదటి రోజునే దాదాపు లబ్ధిదారులందరికి పెన్షన్ అందించడం,అన్నింటికి మించి రూ.5కే ఆహారం అందించే అన్నా క్యాంటీన్లు, అమరావతి,పోలవరం ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు తీసుకుని వచ్చే దిశలో మనం ప్రయత్నం చేసామన్నారు.రహదారి,రవాణా వ్యవస్థలో ప్రగతి దిశలో అడుగులు వేస్తున్నామన్నారు.ఇవన్ని ప్రజలందరికి ప్రజాప్రతినిధులు,పార్టీ క్యేడర్ అవగాహన కలిగే రీతిలో ప్రచారం చేయాలన్నారు.సభ్యత్వ నమోదు భారీగా ఉండాలన్నారు. ఇక పోలవరం అంశంపై ఆయన అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ >>2



శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్

# శాంతి బాటే మన మాట

## పశ్చిమాసియా నిప్పులపై నీళ్లు చల్లాలి: ప్రధాని మోడీతో భేటీ అయిన జర్మనీ ఛాన్సలర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** ఉక్రెయిన్,పశ్చిమాసియాలో పరిస్థితులు తీవ్ర ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఆయా ప్రాంతాల్లో శాంతిస్థాపనకు కృషి జరగాలని అందుకు భారత్ సిద్ధమేనని స్పష్టం చేసారు. భారత్ జర్మనీ ఏడవ అంతర్ప్రభుత్వ సంప్రదింపుల చర్చల్లోభాగంగా భారత పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్‌తో మోడీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ ఉక్రెయిన్ రష్యా మధ్య సుదీర్ఘంగా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో >>2

# బాధితులకు పూర్తి సాయం

> సాంకేతిక సమస్యలతో అందని వరదబాధితులకు రెండురోజుల్లో పరిహారం
>
> ప్రతి దరఖాస్తు పరిశీలించాలని అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇటీవ వచ్చిన భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ప్రజలకు అందించినా సాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష చేశారు. వరదలు తగ్గిన 15 రోజుల్లో 419528 మందికి ప్రభుత్వం పరిహారం అందించింది. ఇప్పటివరకు మొత్తం రూ.618 కోట్ల పరిహారం నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి జమచేశామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ముందుగా రూ.602 కోట్లు బదిలీ చేశామని తరువాత వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అధికారులు తెలిపారు. తరువాత కూడా చాలా మంది పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్నారని వాటిని కూడా పరిగణలోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. మళ్లీ కొత్తగా 2954 దరఖాస్తులు రాగా పరిశీలనలో 1646 దరఖాస్తులు అర్హత కలిగినవిగా గుర్తించామని మిగిలిన వాటిలో 1052 దరఖాస్తులు అర్హత లేనివిగా తేల్చామని చెప్పారు. అర్హత కలిగిన 1646 మందిలో 850 మందికి గురువారం బ్యాంక్ అకౌంట్లలో పరిహారం జమ చేశామని చెప్పారు. మిగిలిన 796 మందికి రేపు వారి అకౌంట్లలో పరిహారం జమచేస్తామని అధికారులు సీఎంకు తెలిపారు. అకౌంట్ల వివరాల్లో తప్పులు, ఇతర సాంకేతిక సమస్యలు పరిష్కరించి ప్రతి ఒక్కరికీ సాయం అందేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. పరిహారం కోసం వచ్చే ప్రతి దరఖాస్తు పరిశీలించాలని అర్హులు ఉంటే తప్పకుండా సాయం అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. సచివాలయాల్లో లబ్దిదారుల వివరాలు పూర్తిగా ప్రదర్శించాలని సీఎం సూచించారు. ఒకవేళ ఎవరైనా పరిహారం పొందడానికి అనర్హులు అయితే ఆ విషయాన్ని వారికి స్పష్టంగా తెలియజెప్పాలని ఆదేశించారు. మొత్తం 2954 దరఖాస్తుదారుల వివరాలను సచివాలయంలో వెబ్ సైట్‌లో ఉంచాలని సీఎం ఆదేశించారు. వీరితో పాటు మొదటి ఫేజ్‌లోపరిహారం పొందిన 419528 మంది పేర్లు కూడా ఆయా సచివాలయాల్లో ప్రదర్శించాలని సీఎం సూచించారు. బీమా విషయంలో తీసుకున్న చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటి వరకు 85% బీమా ప్రక్రియ పూర్తయ్యిందని మిగిలిన 15 శాతం కూడా పూర్తి చేస్తామని తెలిపారు. బీమా కంపెనీలతో చర్చించేందుకు రేపు వారిని పిలిపించాలని సీఎం అధికారులకు సూచించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సాయం చేసిందని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఏ ఒక్క అర్హునికి సాయం అందకుండా ఉండకూడదని అందుకే ఇప్పటికీ ఈ అంశంపై తాను సమీక్షలు చేస్తున్నా నని సీఎం అన్నారు. అతి పెద్ద విపత్తును అత్యంత సమర్థవంతంగా ఎదుర్కొన్న ప్రభుత్వం ఒకరిద్దరికి సాయం విషయంలో వెనకడుగు వేసేది లేదని చెప్పారు. అర్హత ఉన్న మిగిలిన అందరికీ సాయం అందుతుందని బాధిత ప్రజల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి ప్రకటించారు.

# దీపావళి నుంచే 'ఉచిత సిలిండర్'

## విధివిధానాలు నిర్దేశిస్తూ నేడు ఉత్తర్వులు: మంత్రి నాదెండ్ల

**సచివాలయం,అక్టోబరు 25,ప్రభాతవార్త :** రా ష్ట్రంలో అర్హులైన వారందరికీ ఈ దీపావళి నుండే మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని,సంబంధిత మార్గదర్శకాలను,విధి విధానాలను నిర్దేశిస్తూ నేడే ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు రాష్ట్ర రాష్ట్ర ఆహార,పౌర సరఫరాలు,వినియోగదారుల వ్యవహారాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.శుక్రవారం రాష్ట్ర సచివాలయంలోని నాల్గో బ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 31న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చ ంద్రబాబు లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తదుపరి వెంటనే ప్రతి ఇంటికి మొదటి గ్యాస్‌సిలెండర్ డెలివరీ చేయడం జరుగుతుందన్నారు.ఎల్‌పిజి కనెక్షన్, తెల్లరేషన్‌కార్డు,ఆధార్‌కార్డు అర్హతగా ఈ పథకం అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో 1.55కోట్ల గ్యాస్ కనెక్షన్లు,1.47 కోట్ల రేషన్ కార్డులున్నాయని,వీరిలో అర్హులు అందరికీ ఈ పథకం వర్తింప చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా ఏడాదికి ప్రభుత్వంపై >>2



శుక్రవారం సచివాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్. చిత్రంలో వీరపాండ్యన్, మనజీర్ జిలానీ సమూన్



# నటుడు అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

## నవంబరు 6 దాకా చర్యలు వద్దని ఆదేశం

**విజయవాడ,అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ చలనచిత్ర నటుడు అల్లు అర్జున్‌కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించారనే కారణంతో నంద్యాల పోలీసులు అల్లు అర్జున్‌పై కేసు నమోదు చేసారు.తనపై నమోదు చేసి కేసులను క్వాష్ చేయాలంటూ అల్లు అర్జున్,ఆయనతో పాటు మాజీ ఎంఎల్‌ఏ రవిచంద్రకిశోర్‌రెడ్డి వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది.ఎఫ్‌ఐఆర్ ఆధారంగా నవంబరు 6 వరకు వారిపై తదుపరి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానంఆదేశించింది. నవంబరు 6వ తేదీన తగిన ఉత్తర్వులు ఇస్తామని హైకోర్టు >>2

## రూ.284కోట్లతో ప్రాజెక్టుల

# అత్యవసర పనులు

### మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల్లో అత్యవసర పనులను చేపట్టాలని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల సీఈ, ఎస్ఈలతో విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల అత్యవసర పనుల నిర్వహణకు సీఎం చంద్రబాబు విడుదల చేసిన రూ.284 కోట్లతో ఆ పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. జగన్ పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టుల గేట్లు, షట్టర్లు రోప్స్ వంటివి నిర్వహణ సరిగా లేక నిర్వీర్యంగా మారాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టులో అత్యవసరంగా చేపట్టాల్సిన 2323 పనులకు వెంటనే టెండర్లు పిలిచి, యుద్ద ప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. సాగునీటి ప్రాజెక్టుల ఆపరేషన్ ,నిర్వహణ కోసం ఏటా రూ.983 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, గతప్రభుత్వం ఐదేళ్లలో కేవలంరూ.275 కోట్లుమాత్రమే ఖర్చు చేసిందని అధికారులు మంత్రికి వివరించారు. >>2




శుక్రవారం అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

# హోటళ్లకు బాంబు బెదరింపులు

## తిరుపతిలో పోలీసులను పరుగులు పెట్టించిన నకిలీ ఈ మెయిల్స్

**తిరుపతి,అక్టోబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం, యాత్రాస్థలం తిరుపతిలో పలు హోటళ్ళకు బాంబు బెదరింపు కలకలం రేపింది. ప్రశాంతమైన తిరుపతినగరంలో ఉన్నఫళంగా ఈ మెయిల్స్‌ద్వారా బాంబుల బెదరింపులు రావడంతో పోలీసులు పరుగులు తీశారు. నిశితంగా పలు హోటళ్ళలో తిరుపతి జిల్లా పోలీసులు తనిఖీలు చేశారు. ఈ మెయిల్స్ ఉత్తుత్తివని తేలడంతో అటు యాత్రికులు, హోటళ్ళ నిర్వాహకలతోబాటు ఇటు జిల్లా పోలీసులు ఒకింత ఊపిరిపీల్చుకున్నారు. అసలు ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా వాణిజ్యనగరాల్లాగా తిరుపతి నగరంలో హోటళ్ళలో బాంబులు బెదిరింపులు రావడంతో నగరజనంతో బాటు యాత్రికులు కూడా భయాందోళనకు గురయ్యారు. తిరుపతి నగరంలో తిరుమలకు వెళ్ళేందుకు ప్రధాన మార్గమైన లీలామహల్ కూడలిలోఉన్న మూడుహోటళ్ళకు, నిత్యం యాత్రికుల రాకపోకలతో రద్దీగా ఉండే రామానుజకూడలిలోని మరో హోటల్‌కు ఈ బాంబు బెదిరింపు మెయిల్స్ ఇప్పుడు పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. తిరుపతి యాత్రాస్థలంగానేగాక ప్రసిద్ధ ఆధ్యాత్మికనగరం, స్మార్ట్‌సిటీగా ఖ్యాతిచెందింది. ఇక్కడకు దేశవిధేశాలనుండి ప్రతిరోజూ 80 వేల మందివరకు యాత్రికులు తిరుమలకు >>2









శుక్రవారం న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జర్మనీ ఛాన్సలర్ షోల్జ్, సిజిఒలతో ప్రధాని మోడీ

# రెండేళ్లలో పోలవరం పూర్తి

>> పోలవరం ప్రాజెక్టు పనులనుకేంద్రం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రెండేళ్లలో పనులు పూర్తి చేసేలా ప్రణాళిక ఉండాలన్నారు. ఒక వేళ ఈ ప్రణాళిక రూపకల్పనలో ఇబ్బందులు ఎదురైతే తన వద్దకు కాంట్రాక్టరులతోపాటు అంతా రావాలని సమస్యలను తాను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.పోలవరం పనులపై చర్చించారు. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం, ఆ తర్వాత ప్రధాన రాతి, మట్టి డ్యాం నిర్మాణాలపై సీఎం అడిగి తెలుసుకున్నారు. 2025 మార్చి నాటికి కొత్త డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తవుతుందని, ఆ తర్వాత ప్రధాన డ్యాం పనులు ప్రారంభించి 2027 జులై నాటికి పూర్తి చేసేలా పోలవరం అధికారులు ప్రణాళిక రూపొందించారు. డయాఫ్రం వాల్ ఒక సీజన్‌లోనే పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. డయాఫ్రం వాల్ నిర్మాణం కొంత పూర్తయిన తర్వాత సమాంతరంగా ప్రధాన డ్యాం పనులు కూడాప్రారంభించి పూర్తి చేసేలా మార్గాలని చెప్పారు. 2027 జులైవరకు ప్రణాళిక ఏర్పాటు చేసుకుంటే ఎలా అని చంద్రబాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. డిజైన్ల విషయంలో కేంద్ర జలసంఘంతో సమన్వయం చేసుకుంటున్నామని అధికారులు పేర్కొన్నారు. డయాఫ్రంవాల్ నిర్మాణం పూర్తయిన తర్వాతే ప్రధాన డ్యాం నిర్మాణానికి వారు సుముఖంగా ఉన్నారన్న అభిప్రాయాన్ని అధికారులు కొందరు వ్యక్తం చేశారు. కేంద్రం రెండేళ్లలో పోలవరం పూర్తి చేయాలని గడువు విధించిందని డిజైన్ల ఆమోదం నేపథ్యంలో ఆ విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని చంద్రబాబు అన్నారు. కేంద్రం గడువును మీరకుండా ప్రాజెక్టుపనులు పూర్తి చేయాలన్నారు. షెడ్యూలు రూపొందిస్తే తాను పరిశీలించి ప్రజలకు వెల్లడిస్తానన్నారు. 2025 మార్చి వరకు సమయం కావాలనిబావర్ కంపెనీ కోరుతోంది. వరదల సమయంలో కొంత పని ఆటవిలని వస్తుందని అలా లెక్కించిన రోజుల విషయంలో అధికారులు, బావర్ కంపెనీ అంచనాల మధ్య వ్యత్యాసం ఉందని తెలిసింది. గ్యాప్ 2 ప్రధాన డ్యాం డిజైన్లు 2025 ఫిబ్రవరి నాటికి సిద్ధమవుతాయని 2025 నవంబరు నుంచి పనులు ప్రారంభించి 2027 జులైకి పూర్తి చేసేలా ప్రణాళికలో అధికారులు పేర్కొన్నారు. ప్రధాన డ్యాం గ్యాప్ 1లో రాతి మట్టికట్ట డ్యాంప నులు 2025 మార్చిలో ప్రారంభించి 2026 మార్చినాటికి పూర్తిచేసేలా ఈ ప్రణాళిక ఉంది.డయాఫ్రం వాల్ పనులు 2025 జనవరిలో ప్రారంభించి 2026మార్చికి పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

# దీపావళి నుంచే 'ఉచిత సిలిండర్'

>> రూ.2,684.75 కోట్ల భారం పడుతుం దన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులను రాష్ట్రప్రభుత్వం ఎదుర్కొంటున్నాసరే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మహిళల భద్రతను దృష్టిలో పెట్టుకొని కూటమిప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం అమల్లో భాగంగా ఈనెల 29నుంచి గ్యాస్ బుకింగ్స్ ప్రారంభించడం జరుగుతుందని, గ్యాస్ బుకింగ్ చేసుకోగానే ఒక ఎస్ఎమ్ఎస్ సంబంధిత లబ్ధిదారుని ఫోన్ కు వెళుతుందని, గ్యాస్ బుక్‌చేసుకున్న 24గంటల్లో పట్టణ ప్రాంతాల్లో, 48గంటల్లో గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సిలిండర్ డెలివరీ చేసిన 48గంటల్లోనే డిబిటి విధానం ద్వారా లబ్దిదారుల ఖాతాల్లోకి నేరుగా రాయితీ సొమ్ము జమ చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం అందజేసే మూడు ఉచిత సిలిండర్లలో మొదటి సిలిండర మార్చి 31లోపు, రెండోది జూలై 31లోపు, మూడోది నవంబర్ 30లోను ఎప్పుడైనా పొందవచ్చని తెలిపారు.ఈ పథకం అమలుకై ఏడాదిని మూడు బ్లాక్ పిరియడ్లుగా పరిగణించడం జరుగుతుందని,మొదటి బ్లాక్ పిరియడ్ ఏప్రిల్ 1 నుంచి జులై 31వరకు,రెండో బ్లాక్ పిరియడ్‌ను ఆగస్టు 1నుంచి నవంబర్ 30 వరకు మూడోబ్లాక్‌పిరియడ్‌ను డిసెంబర్ 1నుంచి మార్చి 31 వరకు పరిగణించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పథకం అమల్లో లబ్దిదారులకు ఏమన్నా సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నంబర్ 1967కుఫోన్‌చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చన్నారు.పథకం అమలుకు ఇప్పటికే మూడు ఆయిల్ కంపెనీలతో మాట్లాడం జరిగిందని,పథకం అమలుకై అడ్వాన్సుగా రూ. 894.92 కోట్లను ఈనెల 29న చెక్కు రూపేణా చెల్లించడం జరుగుతుందన్నారు. అనంతరం పౌరసరఫరాల ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ రాష్ట్రంలో ఉన్న 1.55గ్యాస్ కనెక్షన్లలో కేవలం 9.65లక్షల గ్యాస్ కనెక్షన్లకు మాత్రమే ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం వర్తింపు అవుతుందన్నారు.కాకినాడలో 52వేల మెట్రిక్ టన్నుల్లో 27వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పిడిఎస్ రైస్‌గా గుర్తించడం జరిగిందని, ఇందుకు సంబంధించి 11మందిపై కేసులు బుక్ చేయడం జరిగిందన్నారు.మాటిచ్చిన ప్రకారం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లోపు చెల్లింపులు చేయడం జరుగుతుందని ఇప్పటి వరకు 147మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 24గంటల్లోపే దాదాపు రూ.34లక్షలు చెల్లించడం జరిగిందన్నారు.ఎవరూ ఊహించని విధంగా రేషన్ డిపోల ద్వారా కేజి కందిపప్పు కేవలం రూ.67లకే అందజేయడం జరుగుతుందన్నారు. పామాయిల్‌పై ఉన్న కస్టం డ్యూటిని కేంద్రం 7నుంచి 27శాతానికి పెంచిన నేపథ్యంలో రూ.92ల ఉన్న దాని ధర దాదాపు రూ.130లకు పెరిగిందన్నారు.అయితే తమ కమిటీ చొరవతో దాని ధర రూ.110లకు తగ్గించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,300అవుట్ లెట్స్ ద్వారా ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు.జాతీయ ఆహార భద్రతా చట్టం కింద అర్హులైన వారందరికీ 2029వరకు ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేసేవిధంగా దేశ ప్రధాని నరేంద్రమోదీ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.అయితే రాష్ట్రంలో నున్న తెల్లకార్డుల్లో 60శాతం కార్డులకు మాత్రమే ఈ పథకం వర్తింపు అవుతుందని,మిగిలిన 40 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ మరియు కార్యదర్శి వీరపాండ్యన్,రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.



శుక్రవారం రాయ్‌పూర్‌లో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న చత్తీస్‌గఢ్ గవర్నర్, ముఖ్యమంత్రి విష్ణుదేవ్

# శాంతి బాటే మన మాట

>> ఈసమస్యకు పరిష్కారందిశగా భారత్ చొరవ చూపించాలని ఒలాఫ్ సూచించడంతో ప్రధానిమోడీ స్పందించి యుద్ధాలవల్ల సమస్యలు పరిష్కారం అవుతాయని భారత్ ఎప్పటికీ విశ్వసించదని అన్నారు. 20వ శతాబ్దంలో ఏర్పాటయిన గ్లోబల్ ఫోరమ్‌లు 21వ శతాబ్దపు సవాళ్లను పరిష్కరించ డానికి సరిపోవని మోడీ అభిప్రాయపడ్డారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలితో సహా పలు అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు తీసుకురావా ల్సి న అవసరం ఉందన్నారు. ఈ ప్రతిపాదనలతో షోల్జ్‌కూడా ఏకీభవించారు. అంతకుముందు సదస్సు ను ప్రారంభించిన మోడీ ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్తతలు, విభేదాలు పెరిగినాభారత్ జర్మనీ లమధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఇరుదేశాల అభివృద్ధికి బలమైన పునాదిగా మారిం దని అన్నారు.

ఈ రెండు దేశాలమధ్య భాగస్వా మ్యం కేవలం లావాదేవీలకే పరిమితం కాలేదని రెండు బలమైన ప్రజాస్వామ్య దేశాలపరివర్తనకు నిదర్శనంగా నిలిచిందని చెప్పారు. జర్మనీ ప్రకటించిన ఫోకస్ ఆన్ ఇండియాను ప్రధానిమోడీ స్వాగతించారు.ఇరుదేశాల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతంచేసేందుకు ఉభయపక్షాలకృషి జరుగు తున్నదన్నారు.

## సరస్వతి పవర్ భూములుపై తక్షణం నివేదికలు ఇవ్వండి

### అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశం

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** పల్నాడు జిల్లా దాచేపల్లి,మాచవరం మండలాల్లో సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో అటవీభూములు, వాటి విస్తీర్ణం ఎంత ఉందో తక్షణం నివేదికను ఇవ్వాలని ఏపీ అటవీ పర్యావరణ మంత్రిశాఖను చూస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల కోరారు.ఈ సంస్థకు 1515.93 ఎకరాల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయనే కథనాలు వెలుగు చూసిన క్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళాణ్ అత్యావసరంగా అధిరార యంత్రాంగంతో చర్చించారు. ఆ సంస్థ చెందిన భూముల్లో ప్రభుత్వ భూములు,జలవనరులు ఏ మేరకు ఉన్నాయో తెలియజేయడంతో పాటు, అటవీ భూములు ఏ మేరకు న్నాయో సమగ్రంగా పరిశీలించాల్సి న అవసరం ఉందన్నారు అధికారులకు పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.వాగులు,వంకలు, కొండలు ఉన్నందున ఆ సంస్థకు పర్యావరణ అనుమతులు ఏ విధంగా పొందారో తెలియజేయాలని పీసీబీని ఆదేశించారు. ఈ అంశంపై అటవీ,రెవెన్యూ, పీసీబీ ఉన్నతాధికారులతో త్వరలో ఉపముఖ్య మంత్రి సమీక్షించనున్నట్లు సమాచార, అటవీ భూములు విషయంలో ఎంతటి వారున్నా సహించేది లేన్నారు.రెంజ్ పారెస్ట్‌ల్లో అక్రమాలపై వివరాలను సేకరించి నివేదికను ఇవ్వాలని కోరారు.ప్రజలు, ప్రభుత్వ ఆస్తులు కాపాడటానికి రాజకీయాల్లో వచ్చాను.కబ్జాదారులు ఎవ్వరైనా సహించేది లేదన్నారు.

# ప్రగతికి బాటలు వేసే కొత్త రైలు మార్గం: డి.సిఎం పవన్

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలో రైల్వే లైను నిర్మాణానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలియచేయడం శుభపరిణామమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యా నించారు.ఆ మేరకు డీసీఎం కార్యాలయం నుంచి ఒక పత్రికా ప్రకటన విడుదల చేసారు. రూ.2245 కోట్ల నిర్మాణ వ్యయంతో 57 కిమీ మేర ఎర్రుపాలెం -అమరావతి-నంబూరు మధ్య రైల్వే లైన్ నిర్మించడం వల్ల రాజధాని అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది. రాష్ట్ర పురోభివృద్ధికి దోహదం చేసే రైల్వే ప్రాజెక్ట్ మంజూరు చేసిన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ



హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రత్యేక్ కృతజ్ఞతలు తెలిపారు.రాజధానికి వచ్చే ప్రజలకు అధికారులు, ఉద్యోగులకే కాదు అమరావతి స్తూపం, ఉండవల్లి గుహలు, అమలింగేశ్వర స్వామి ఆలయం, ధ్యానబుద్ధప్రాజెక్టు సందర్శనకు వచ్చేవారికి ఈ రైల్వే లైన్ అనువుగా ఉంటుంది. వాణిజ్యపరంగా , వ్యాపారపరంగా కూడా ఈ రైలు మార్గం కచ్చితంగా రాష్ట్రాభివృద్ధికి క్రియాశీలకంగా మారబోతోంది. మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినడా పోర్టులకు కొత్త రైలు మార్గం అనుసం ధామయ్యేలా ఉంటుంది కాబట్టి ఈ రైలు మార్గం వెంబడి పారిశ్రామిక పురోగతి జరుగుతుంది. ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. పర్యా వరణహితంగా 6 కోట్ల కేజీల కర్బన ఉద్గారాలు తగ్గించే విధంగా నిర్మతమవుతోంది. ఇన్ని కోట్ల కేజీల కర్బన ఉద్గారాల తగ్గించడం అంటే 25 లక్షల చెట్టు పెంచినట్లే. ఈ రైల్వే ప్రాజెక్ట్ ద్వారా 19లక్షల పని దినాలు కల్పించే అవకాశం లభిం చడం గొప్ప విషయం. కొండవల్లి రిజర్వ్ ఫారెస్ట్ కి ఎలాంటి విఘాతం లేకుండా అధునా తన పరిజ్ఞానంతో రైల్వే లైన్‌నిర్మాణం కాబోతుంది. అమరావతి రైల్వే లైన్ కచ్చితంగా మోడల్ రైలు మార్గంగా నిలుస్తుంది. బహు ముఖ ప్రయోజనం కలిగిన నూతన రైలు మార్గాన్ని సాధించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి అభినందనలు తెలియ జేస్తున్నాను.

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 803242
2nd Prize Rs.7000/- 99930
3rd Prize Rs.3500/-
00589 00736 08501 38622 44476
45313 66000 79908 89625 97594
4th Prize Rs.200/-
0203 0562 1405 1553 5720
5906 6282 6593 7488 9566
5th Prize Rs.100/-
0200 0274 0804 1318 1403
1611 1715 3177 3315 4617
6th Prize Rs.50/-
0015 1030 2413 4645 6264 7663
0017 1038 2476 4904 6283 7675
0019 1224 2653 5005 6286 7934
0121 1271 2663 5087 6290 8086
0169 1313 3016 5114 6528 8172
0174 1599 3349 5162 6657 8187
0192 1697 3500 5186 6734 8922
0246 1704 3621 5393 6771 8963
0389 1861 3762 5585 6974 9056
0496 1935 3782 5622 6981 9153
0579 1956 3898 5757 7248 9194
0620 2034 3959 5943 7258 9467
0874 2242 4215 6045 7274 9629
0907 2271 4216 6061 7325 9893
0926 2335 4229 6081 7406 9976
0999 2359 4452 6103 7556
1028 2402 4638 6123 7575

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 065664
2nd Prize Rs.7000/- 65711
3rd Prize Rs.3500/-
07446 35032 43019 49057 52817
59477 69424 73728 96234 97562
4th Prize Rs.200/-
1266 2807 2841 2960 3293
3776 4784 5794 7836 8800
5th Prize Rs.100/-
0139 0273 1120 1858 2742
5296 5387 6238 6857 8417
6th Prize Rs.50/-
0154 1697 3160 5221 6212 7841
0187 1810 3421 5230 6248 7950
0195 1871 3589 5336 6284 8021
0482 1894 3612 5378 6423 8149
0671 1982 3613 5407 6425 8229
0784 2018 3766 5437 6547 8282
0813 2153 3849 5470 6566 8309
0882 2172 3881 5577 6646 8473
0906 2255 3989 5725 6657 8506
1099 2493 4355 5742 6763 9117
1443 2834 4370 5752 6955 9146
1547 2903 4442 5789 7052 9331
1554 2968 4553 5815 7140 9363
1589 3015 4793 5858 7263 9488
1598 3067 4834 5872 7337 9634
1604 3099 5059 5975 7345
1669 3132 5117 6092 7807

KUIL SERIES Dr No:17
1st Prize Rs.100000/- 462192
2nd Prize Rs.7000/- 37744
3rd Prize Rs.3500/-
04451 21460 34377 36403 38240
59687 64633 78139 85086 95207
4th Prize Rs.200/-
0495 1213 2009 2297 5423
6085 6352 7317 9430 9773
5th Prize Rs.100/-
0448 1295 2038 2049 3047
3453 4250 5972 8165 8465
6th Prize Rs.50/-
0089 1514 3188 4663 6982 8592
0286 1606 3300 5231 7000 8825
0328 1786 3389 5389 7174 8831
0364 1987 3412 5445 7238 9022
0461 2025 3445 5496 7303 9161
0559 2065 3446 5615 7617 9206
0720 2136 3552 5871 7640 9270
0883 2211 3616 6041 7644 9435
0892 2309 3718 6087 7891 9476
0903 2471 3852 6100 8085 9500
0952 2477 3930 6112 8189 9528
1035 2587 3958 6383 8242 9717
1097 2802 3970 6589 8269 9877
1107 2814 3975 6635 8273 9879
1207 2896 4104 6640 8441 9949
1271 3085 4338 6862 8457
1322 3092 4401 6869 8535

ROSA SERIES Dr No:17
1st Prize Rs.100000/- 637503
2nd Prize Rs.7000/- 69128
3rd Prize Rs.3500/-
02851 35594 43505 44858 68223
68261 68902 74900 87081 93263
4th Prize Rs.200/-
0467 0879 1171 1340 2874
4409 4756 8088 9517 9997
5th Prize Rs.100/-
0586 2164 2277 2926 4661
5149 5184 6820 8233 9809
6th Prize Rs.50/-
0091 1309 2563 4672 6133 8339
0172 1324 2720 4715 6428 8408
0174 1406 2846 4803 6589 8500
0236 1420 3074 4994 6689 8559
0253 1489 3128 5013 6693 8700
0402 1544 3236 5304 6786 8799
0500 1620 3532 5357 6833 8872
0565 1692 3595 5385 7062 8890
0595 1719 3647 5395 7134 8994
0621 1726 3712 5457 7208 9054
0626 2031 3764 5602 7256 9333
0782 2074 3793 5680 7348 9375
0836 2191 4078 5860 7617 9421
1042 2230 4210 5930 7750 9660
1061 2250 4585 5958 8201 9983
1127 2269 4654 5969 8245
1175 2384 4665 6036 8266

DEAR SERIES Dr No:17
1st Prize Rs.100000/- 782412
2nd Prize Rs.7000/- 75898
3rd Prize Rs.3500/-
26517 28827 30370 33162 36923
55929 66387 88119 93359 96803
4th Prize Rs.200/-
0377 2857 5049 5289 6064
6188 7192 8132 8813 9273
5th Prize Rs.100/-
0576 1756 2551 2669 3257
3700 6628 6783 6996 8779
6th Prize Rs.50/-
0025 2037 4450 5708 7163 8789
0389 2223 4526 5803 7357 8887
0501 2286 4701 5822 7396 9176
0757 2290 4747 5972 7486 9211
0933 2312 4763 6039 7679 9289
1020 2347 4818 6158 7718 9328
1077 2996 4822 6220 7863 9456
1119 3154 4862 6308 7872 9488
1181 3248 4985 6454 7881 9589
1199 3269 5175 6630 8271 9601
1492 3388 5288 6804 8371 9799
1533 3463 5330 6823 8504 9823
1716 3509 5401 6838 8524 9863
1891 3684 5446 6909 8650 9880
2003 4121 5449 6958 8711 9978
2007 4164 5531 7013 8723
2036 4360 5635 7117 8771

THANGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 427324
2nd Prize Rs.7000/- 11182
3rd Prize Rs.3500/-
03781 17939 31966 38371 46729
48685 53617 56982 62112 96758
4th Prize Rs.200/-
2268 3768 5148 6624 7183
7706 7839 8189 9123 9280
5th Prize Rs.100/-
0434 1136 4274 4647 5048
6866 7278 7712 9309 9996
6th Prize Rs.50/-
0030 1256 2368 4664 6627 7692
0039 1291 2647 4832 6630 7809
0118 1363 2666 5009 6646 8259
0157 1472 2769 5304 6736 8438
0332 1519 2920 5331 6782 8461
0461 1673 3053 5369 6804 8580
0474 1694 3056 5379 6838 8601
0528 1711 3440 5416 6980 8620
0690 1835 3498 5442 7190 8627
0700 1860 3550 5495 7193 8659
0750 1883 3705 5607 7246 8811
0777 2027 3773 5866 7309 9033
0966 2044 3784 6067 7336 9162
1082 2159 3992 6275 7438 9244
1164 2242 4275 6342 7530 9978
1187 2244 4322 6363 7533
1209 2267 4580 6430 7545

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 292718
2nd Prize Rs.7000/- 40789
3rd Prize Rs.3500/-
39892 51124 65296 66109 69492
87406 89720 91175 98039 98558
4th Prize Rs.200/-
0483 0957 1720 3170 4454
4547 4833 5671 6690 8947
5th Prize Rs.100/-
0215 2149 3017 3262 4088
4354 6490 6750 8082 8694
6th Prize Rs.50/-
0243 1600 3160 5401 6942 8306
0266 1624 3237 5558 7066 8425
0327 1790 3286 5667 7119 8479
0506 1803 3922 5762 7175 8499
0545 1933 3968 5851 7231 8647
0663 1941 3981 5903 7235 8773
0795 2069 4068 6087 7487 8811
0823 2320 4260 6148 7548 8846
0839 2379 4438 6196 7844 8887
0861 2397 4487 6257 7858 9254
0871 2481 4518 6409 7877 9287
1031 2792 4759 6596 7904 9504
1048 2809 4798 6598 7907 9662
1225 2821 5074 6691 8147 9699
1228 3045 5205 6782 8190 9900
1332 3059 5341 6808 8215
1447 3069 5377 6860 8220

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 379867
2nd Prize Rs.7000/- 07541
3rd Prize Rs.3500/-
00456 18390 18595 25487 38267
55593 58166 58620 59647 67122
4th Prize Rs.200/-
3595 4417 5861 6085 6457
6512 7002 7038 8915 9096
5th Prize Rs.100/-
1783 2861 3166 4478 5172
5408 5688 5893 6053 8737
6th Prize Rs.50/-
0123 1851 3122 4200 6340 8215
0132 1852 3154 4220 6357 8245
0381 1860 3165 4357 6385 8329
0400 1963 3219 4468 6422 8402
0448 2015 3230 4541 6510 8439
0730 2035 3271 4972 6589 8495
0768 2051 3329 4992 6606 8632
1081 2248 3343 5068 6632 8715
1091 2286 3369 5299 6842 8932
1170 2301 3381 5330 7112 9184
1175 2388 3418 5546 7252 9304
1352 2408 3627 5634 7324 9388
1389 2418 3727 5638 7691 9687
1491 2525 3895 5891 7725 9763
1570 2703 3954 5987 7730 9802
1676 2784 4106 6154 7872
1826 3040 4163 6156 8181

KUMARAN SERIES Dr No:17
1st Prize Rs.100000/- 863964
2nd Prize Rs.7000/- 65706
3rd Prize Rs.3500/-
04850 07001 11182 26797 30491
32170 71735 88643 92600 96168
4th Prize Rs.200/-
1095 1677 3989 4194 6261
6301 6322 7389 8392 8668
5th Prize Rs.100/-
0250 1172 1619 2102 2427
4720 6506 8102 8215 8571
6th Prize Rs.50/-
0150 1574 3218 4683 7186 8641
0228 1658 3275 4735 7192 8710
0284 1959 3326 4756 7262 8741
0336 2118 3412 5009 7382 8913
0379 2154 3522 5086 7607 8931
0462 2329 3702 5313 8023 8933
0489 2350 3719 5354 8028 9013
0534 2357 3789 5362 8096 9024
0684 2390 3846 5458 8145 9037
0859 2463 3916 5780 8165 9133
0915 2524 4138 6222 8251 9363
1072 2610 4231 6330 8256 9393
1105 2679 4297 6625 8272 9537
1184 2748 4350 6674 8418 9620
1194 2929 4485 6927 8498 9716
1195 3079 4626 6993 8532
1265 3193 4662 7128 8542

VISHNU SERIES Dr No:17
1st Prize Rs.100000/- 536647
2nd Prize Rs.7000/- 36245
3rd Prize Rs.3500/-
00348 06473 10579 19356 43583
62522 64191 74826 75803 94023
4th Prize Rs.200/-
0122 0384 1930 3722 6447
7563 8468 8654 9889 9940
5th Prize Rs.100/-
0455 1775 1855 2535 2589
4073 4800 5487 6795 9550
6th Prize Rs.50/-
0141 1945 3557 5331 6777 8610
0239 1964 3699 5383 6905 8623
0368 1981 3766 5509 7002 8980
0624 2092 4112 5701 7044 9017
0652 2146 4122 5760 7162 9103
0655 2203 4144 5854 7330 9270
0711 2331 4189 6059 7384 9271
0779 2412 4213 6077 7530 9382
0857 2693 4238 6179 7562 9436
0858 2736 4418 6218 7709 9494
1040 2738 4470 6244 8070 9625
1208 3023 4581 6257 8135 9705
1582 3181 4685 6285 8191 9749
1687 3272 4793 6311 8204 9803
1698 3371 5152 6321 8227 9923
1752 3466 5261 6610 8383
1889 3511 5323 6752 8460

SWARNALAXMI SERIES Dr No:17
1st Prize Rs.100000/- 831292
2nd Prize Rs.7000/- 42964
3rd Prize Rs.3500/-
18242 29273 29822 31537 53716
64778 75693 86612 97182 97740
4th Prize Rs.200/-
2794 3920 5329 6118 6150
6755 7845 7862 7985 8900
5th Prize Rs.100/-
0053 0237 1186 1629 2141
4795 8313 9596 9617 9717
6th Prize Rs.50/-
0222 1960 3299 5517 6653 8110
0273 1966 3794 5541 6672 8273
0360 2028 3856 5657 6759 8301
0386 2062 3880 5835 6767 8372
0541 2206 4048 6040 6814 8769
0654 2268 4081 6065 7023 8830
0886 2273 4251 6215 7174 9016
1071 2434 4466 6273 7186 9184
1152 2551 4509 6287 7249 9332
1357 2815 4629 6298 7254 9511
1402 2889 4694 6365 7322 9546
1502 3011 4951 6371 7450 9606
1694 3067 4993 6377 7595 9669
1720 3077 5013 6419 7674 9871
1725 3088 5210 6527 7864 9879
1754 3113 5361 6557 7887
1808 3159 5488 6606 7995

LION SERIES Dr No:17
1st Prize Rs.100000/- 241988
2nd Prize Rs.7000/- 96895
3rd Prize Rs.3500/-
17275 17977 28399 28910 39524
52678 63587 74330 85542 96135
4th Prize Rs.200/-
0592 0615 1636 2249 2905
3685 5648 6677 9268 9542
5th Prize Rs.100/-
1112 1552 3178 3298 3461
4442 7571 7905 8967 9880
6th Prize Rs.50/-
0007 1945 3469 5278 6610 8851
0237 2023 3676 5324 6612 8901
0416 2054 3883 5404 6702 8970
0446 2163 4252 5449 6751 9039
0570 2296 4260 5602 6887 9150
0582 2328 4349 5634 6891 9301
0710 2359 4382 5675 6939 9339
0738 2381 4460 5686 6979 9355
0768 2430 4487 5839 7389 9423
0775 2515 4507 6035 7545 9647
0951 2648 4522 6065 7589 9741
1142 2719 4542 6109 7754 9793
1187 2732 4584 6143 7777 9947
1526 3040 4662 6151 8172 9970
1564 3091 4937 6274 8352 9998
1751 3294 5022 6520 8577
1783 3363 5209 6562 8774

# పల్నాడు జిల్లాలో అతిసారపై జిల్లా కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడిన సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా దాచేపల్లి లో అతిసారతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారనే సమాచారం పై కలెక్టర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి. ప్రస్తుతం దాచేపల్లిలో పరిస్థితి ప్రభుత్వ పరంగా తీసుకున్న చర్యలను వివరించిన కలెక్టర్. ఆ ప్రాంతంలో సాధారణ స్థితి వచ్చేంత వరకు నిత్యం పర్యవేక్షించాలని సూచించిన సీఎం బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేసారు.

# ఇసుక సీనరేజ్ రద్దు ఉత్తర్వులు జారీ

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉచిత ఇసుక పాలసీ-2024లో సీనరేజ్ చార్జీని రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనా జీవోను విడుదల చేసారు. ఉచిత ఇసుకల పాలసీపై ఈ నెల 21న జరిగిన సమీక్షా సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిండి..జీవోలో ఇకపై ఎటువంటి రుసుం చెల్లించకుండానే నిర్మాణ అవసరాలకు ఇసుకనుతీసుకుని వెళ్ళేలా ఆదేశాల్లో పేర్కొంది, నిర్మాణరంగం వల్ల ఉపాధి ఆదాయం పెరుగుతున్నందున ఉచిత ఇసుక పూర్తి స్థాయిలో అమలుకు చర్యలు చేపట్టినట్లు జీవోలో పేర్కొంది. దీనిలో భాగంగా సీనరేజ్ ఫీజు, మెరిట్ ఆన్ శాండ్,డీఎంఎఫ్ మాఫీకి చర్యలు చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. స్థానికంగా ఇసుక లభ్యత రవాణా పెరుగు తుందని ప్రభుత్వం తెలిపింది. ఇసుక బ్లాక్ మార్కెటింగ్‌ను విచారించేలా విజిలెన్స్ సైతం పటిష్టం చేయాలని నిర్ణయించింది. ఇసుక లభ్యతను పెంచే విధంగా పాలసీలో మార్పులు, చేర్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఉచిత ఇసుకపై ఉన్న పన్నులు స్వయంగా ఇసుక తవ్వకం తరలింపు,ఇసుక లభ్యంగాని జిల్లాల్లో స్టాక్ యార్డులు ఏర్పాటు చేయాలని సూచించింది. విజిలెన్స్ మానిటరిం గ్‌పై విధి, విధానాలను మార్పు చేసింది. ఇసుక అక్రమంగా తరలిపోకుండా జీపీఎస్ చెక్‌పోస్టుల వద్ద తనిఖీలకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.

## వారం - వర్జ్యం

తేది : 26-10-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
దశమి తె.5.24
ఆశ్లేష ఉ.9.45
వర్జ్యం : రా.11.04-12.51
దు.ఉ.6.11-7.45
శుభసమయం:ఉ.7.50-8.30
(2) సా.6.00-6.40
రాహుకాలం - ఉ.9.00-10.30

# రూ.284కోట్లతో ప్రాజెక్టుల అత్యవసర పనులు

>> ఈ ఏడాదికి అవసరమైన రూ.983 కోట్లు ఇచ్చేందుకు సీఎం సుముఖత వ్యక్తంచేసినట్లు మంత్రి నిమ్మల తెలిపారు. పంట కాలువలు, డ్రైనేజీలు ,రిజర్వా యర్లు నిర్వహణకు అవసరమైన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ మేనేజ్‌మెంట్ పద్దతిలో తీసుకోవాలని సీఎం సూచించారన్నారు. గత ప్రభుత్వ అసమర్థ పాలన నిర్వహణ లోపాల కారణంగా ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 467 లిఫ్ట స్కీంలు మూలన పడ్డాయనీ దీంతో 2.90 లక్షల ఎకరాల సాగు తగ్గిందని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో నీటిపారుదల ప్రత్యేకచీఫ్ సెక్రటరీ జి. సాయిప్రసాద్ ఈఎన్‌సీ ఎం. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నటుడు అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

>> తెలిపింది.సార్వత్రిక ఎన్నికల సమయంలో నంద్యాల వైకాంగ్రెస్‌పార్టీ అసెంబ్లీ అభ్యర్ధి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఇంటికి అల్లు అర్జున్ వచ్చారు,ఈ క్రమంలో వైకాంగ్రెస్ పార్టీ క్యాడర్ పట్టణ శివారుల నుంచి భారీ వాహనాలు,మోటారు సైకిళ్ళతో ర్యాలీ నిర్వహించాయి.ఆయన పర్యటనకు అధికారిక అనుమతులు లేకపోయినా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేసారు.ఈ విషయాన్ని కొందరు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు.దీంతో అల్లు అర్జున్,శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి లపై ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారంటూ నంద్యాల టూటౌన్ పోలీసులు కేసునమోదు చేసారు.

# హోటళ్లకు బాంబు బెదరింపులు

>> పలు రకాల వ్యాపారాల కోసం విమానాల్లో, రోడ్డుమార్గాల్లో, రైళ్ళలో చేరుకుంటుంటారు. ఇలా వచ్చిన యాత్రికులు తమతమ టూర్ షెడ్యూల్‌లో బిజీగా ఉంటారు. తిరుపతినగరంలో పర్యాటకశాఖ అతిధిగృహాలు, హోటళ్ళతోబాటు టిటిడి వసతిసముదాయాలు, విశ్రాంతి గృహాలు, స్టార్‌హోటళ్ళు, ప్రైవేటు హోటళ్ళు దాదాపు పదివేలకుపైగా ఉంటాయి. అధికశాతంమంది యాత్రికులు ప్రైవేటు హోటళ్ళు, స్టార్ హోటళ్లలో గదులు తీసుకుని ఒకటిరెండురోజులుతో బాటు ఏకంగా వారం రోజులు కూడా తమ వ్యాపారలావాదేవీలపై బసచేస్తుంటారు. ఇలా వచ్చిన ప్రతి యాత్రికుడి నుండి వారివారి ఆధార్‌కార్డు, ఫోన్‌నంబర్ హోటళ్ల నిర్వాహకులు తీసుకుని గదులును అద్దెకు ఇస్తారు. ముఖ్యంగా దేశంలోని పలు రాష్ట్రాల నుండి తిరుమల యాత్రలో భాగంగా తిరుపతిలో బసచేస్తుంటారు. గత మూడునాలుగు దశాబ్ధాలులో ఎప్పుడూ లేనంతగా తిరుపతిలోని ఏకంగా నాలుగైదు హోటళ్ళకు బాంబు బెదిరింపు ఈమెయిల్స్ రావడం ఇప్పుడు దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న భద్రత సిబ్బందిని అప్రమత్తం చేసింది. తమిళనాడులో ఓ కేసులో ఉగ్రవాది జాఫర్ సాధిక్‌కు జైలుశిక్షపడింది. ఈ నేపథ్యంలో సిఎం కుటుంబంతోబాటు రాష్ట్రంలోని పాఠశాలలకు బాంబు బెదిరింపులు, సమీపంలోని తిరుపతిలో హోటళ్ళను కూడా బాంబులతో పేల్చేస్తామంటూ మెయిల్స్‌ద్వారా హెచ్చరికలు వచ్చాయి. హోటళ్ల యజమానులు సమాచారం ఇవ్వడంతో రాత్రికిరాత్రే తిరుపతిజిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆదేశాలతో తిరుపతి అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి, తిరుపతి డిఎస్పీ జొన్నలగడ్డ వెంకటనారాయణ, సిఐలు రామ్‌కిశోర్, శ్రీనివాసులు తమతమ సిబ్బందితోబాటు బాంబుడిస్పోజల్ టీమ్‌లతో ఐదు హోటళ్ళను నిశితంగా తనిఖీ చేశారు. ఎక్కడా కూడా బాంబులు లేవని తేల్చారు. తిరుపతిలో భద్రత విభాగం మరింత అప్రమత్తమైంది. మరోవైపు తిరుపతి రేణిగుంట విమానాశ్రయం లోని స్టార్‌ఎయిర్‌లైన్స్‌కు బాంబు బెదిరింపులు వచ్చాయి. భద్రత విభాగం అప్రమత్తమైంది. ఈ బెదిరింపులపై తిరుపతి అలిపిరి, ఈస్టు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా ఈ మెయిల్స్ వచ్చిన ప్రాంతాన్ని కనుగొనే పనిలో తిరుపతి పోలీసులు నిమగ్నమయ్యారు. తిరుపతి ఆధ్యాత్మికనగరం సురక్షితంగా ఉన్నా, నిరంతరం పోలీసులు అప్రమత్తంగానే ఉంటున్నా మరింతగా వారి పనితీరుకు పదునుపెట్టారు.

## వార్తాఫలం

**మేషం :** కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. సోదరుల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**వృషభం :** ఉద్యోగాలలో నూతన అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**మిథునం:** ప్రత్యర్థులు మిత్రులుగా మారి సాయం అందిస్తారు. రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి సన్మానాలు పొందుతారు.

**కర్కాటకం :** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా వుండటం మంచిది.

**సింహం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా ఉంటుంది. ఇంటా బయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**కన్య :** జీవిత భాగస్వామి నుండి ఆస్తి, వస్తులాభాలు పొందుతారు. అతిథుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**తుల :** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు.

**వృశ్చికం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. కష్టానికి తగిన ఫలితం దక్కుతుంది.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరట చెందుతారు. ప్రయాణాలు.

**మకరం:** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కుంభం:** రాజకీయ, పారిశ్రామిక, కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మీనం :** అనుకోని అవకాశాలు పొందుతారు. సంతానం నాకు అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# వైఎస్సార్సీ అభిమానులకు షర్మిల మూడు పేజీల బహిరంగ లేఖ

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి మాజీ సీఎం జగన్‌పై ఆయన సోదరి ఏపీపీసీసీ అధ్యక్షురాలు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు వైఎస్సార్ అభిమానులకు 3 పేజీల బహిరంగ లేఖరాశారు. వైఎస్ అభిమానులకు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే ఈ లేఖ రాసినట్లు పేర్కొన్నారు. అమ్మ వైఎస్ విజయమ్మ, నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గురించి ఒక పుస్తకం రాశారు. అందులోనాన్న గురించి ప్రత్యేకంగా ఒక మాట రాశారు. రాజశేఖర్‌రెడ్డి కి లోకం అంతా ఒకెత్తయితే తన బిడ్డ షర్మిల ఒకెత్తే అని రాశారు. నాన్నకునేనంటే ప్రాణం, నాన్న నన్ను ఎప్పుడూ ఆడపిల్ల కదా అని చిన్న చేసో తక్కువ చేసో చూడలేదు. నాన్న బతికి ఉన్నన్ని రోజులూ ఒకే మాట అనేవారు. నా నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ నాకు సమానం. వైఎస్సార్ బతికి ఉండగా స్థాపించిన అన్ని కుటుంబ వ్యాపారాల్లో నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కూ సమాన వాటా ఉండాలి. రాజశేఖర్ రెడ్డి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలే. అవి జగన్ మోహన్‌రెడ్డిసొంతం కాదు. ఉన్న అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ గార్డియన్ మాత్రమే . అన్ని వ్యాపారాలు నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచి పెట్టాల్సిన బాధ్యత ఆయనదే. ఇది రాజశేఖర్ రెడ్డి మ్యాండేట్. వైఎస్సార్ ఈ ఉద్దేశం ఆయన బిడ్డలమైన మాకు, ఆయన భార్యకు, కేవీపీ రామచంద్రరావు, వైవీ సుబ్బారెడ్డి విజయ సాయిరెడ్డి సహా సన్నిహితులందరికీ స్పష్టంగా తెలుసు. నాన్న బతికి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాల్లో సరస్వతి భారతి సిమెంట్స్ , సాక్షి మీడియా క్లాసిక్ రియాలిటీ యలహంక ప్రాపర్టీ ఇలాంటివి ఏమైనా నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కు సమాన వాటా ఉండాలన్నది వైఎస్ఆర్ మ్యాండేట్ అన్నారు.

# సిఐడి కోర్టుకు చేరనున్న కాదంబరి కేసు

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** బాలీవుడ్ నాటి కాదంబరీ జెత్వానీ కేసు సీఐడీ కోర్టుకు బదిలీ కానుంది. ఈ కేసు విచారణ బాధ్యతను సీఐడీకి ప్రభుత్వం అప్పగించింది. ఇటీవల విజయవాడ పోలీసుల నుంచి కేసు రికార్డులను సీఐడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సీఐడీ అధికారులు ప్రస్తుతం ఈ కేసు విచారణ సాగుతున్న విజయవాడలోని నాలుగో ఏసీజేఎం కోర్టులో మెమో దాఖలు చేశారు. కాదంబరీ జెత్వాని కేసు తమకు బదిలీ అయిందని అందులో పేర్కొన్నారు. ఈ విషయాన్ని నాలుగో ఏసీజేఎం కోర్టు న్యాయాధికారి రామ్మోహన్ జిల్లా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతోకేసు దస్త్రాలను నాలుగో ఏసీజేఎం కోర్టు నుంచి సీఐడీ కేసులు విచారించే మూడో ఏసీజేఎం న్యాయస్థానాకి ఈ రోజు అవకాశం ఉంది.

# ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్

**అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో** జిల్లాఓ పత్తి సాగు చేసిన రైతులు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. గత వారం రోజుల క్రితం క్వింటా పత్తి ఎనిమిదిన్నర వేలు ఉండగా ప్రస్తుతం ఆరు, ఆరున్నర వేలకు పడిపోయింది. ప్రభుత్వం రూ.7,250 మద్దతు ధర ప్రకటించినా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారుల మోసాలు పెరుగుతున్నాయి. పత్తి పంట గిట్టుబాటు కాకపోవడంతో ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. విత్తనాలు, పురుగు మందుల కల్తీ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి బదులు కంపెనీలకు ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయన్నారు. పెరిగిన పెట్టుబడి ఖర్చులు పత్తి రైతులను అప్పుల్లో ముంచాయి. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు రాకపోవడంతో పంట దిగుబడి సగానికి పైగా తగ్గింది. అమలు చేయని ప్రభుత్వ మద్దతు ధర ప్రకటన రైతులను దగా చేయడానికేనన్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి సిఐఐ (కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు.

# కార్తీక మాసం దేదీప్యమానం

## దీపాలు వెలిగించుటకు ప్రత్యేక షెడ్డు



కార్తీక మాసం నదీ హారతుల దృశ్యం(ఫైల్ ఫోటో)

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసంలో ప్రత్యేక కార్యక్రమాలతో పాటు ఆ నెలలో స్వామి అమ్మవార్ల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లతో పాటు మహిళల మనోభావాలకు అనుగుణంగా దీపాలు వెలిగించుకొనుటకు మొదటి గోపురం బిక్షాల గాలిగోపురం సమీపంలో ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నారు. కార్తీకమాసం అమావాస్య రోజు జీవనది స్వర్ణ ముఖి నదిలో 'స్వర్ణమ్మ హారతులు' నిర్వహించుటకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. కార్తీక మాసం అంటే శివాలయంలో దీపం వెలిగిస్తే శ్రేష్టం అనే నమ్మకం ముఖ్యంగా మహిళా భక్తుల్లో ఉంది. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం దక్షిణ కాశి శ్రీకాళహస్తీశ్వరాలయం. మిగిలిన నాలుగు లింగాలు తమిళనాడులో ఉండగా ఒకే ఒక లింగం ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీకాళహస్తిలో ఉంది.కాబట్టి ఇక్కడకు కార్తీక మాసం భక్తులు తండోపతండాలుగా హాజరై తమమొక్కులు తీర్చుకొని శివయ్యను దర్శించుకుంటారు. **ఆకాశదీపంతో ప్రారంభం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి వేద పండితులు, పౌరోహితులు,అర్చకులు కలసి ధార్మిక కార్యక్రమాలను రూపకల్పన చేసారు.ఈ కార్యక్రమాలకు ఆలయ ఇఓ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.నవంబర్ 1 కార్తీకమాసం ప్రారంభం రోజు కేదార గౌరీ వ్రతంతో పాటు సాయంత్రం ఆకాశ దీపం ఆవిష్కరణతో కార్యక్రమాలు శ్రీకారం చుడతారు. నవంబర్ 1 నుంచి30 వరకు కార్యక్రమాలను రూపకల్పన చేసారు.నవంబర్ 4న మొదటి సోమ వారం అంబారి ఉత్సవం నిర్వహిస్తారు.5న నాగుల చవితి,రుద్రపాదాల వద్ద ప్రత్యేక పూజలు ఏర్పాటు.7న స్కందషష్టి,రాత్రి చెంగల్వ రాయస్వామిని నెమలి వాహన సేవ 8న కార్తీక శుక్రవారం ఉదయం అంబారి ఉత్సవం,11న సోమవారం రాత్రి అంబారి ఉత్సవం 15న రాత్రి స్వామి అమ్మవార్ల ఊంజల్‌సేవ 18న రాత్రి అంబారి ఉత్సవాన్ని నిర్వహించుటకు తీర్మానించారు. 20నుంచి 29 వరకు స్వామి అమ్మవార్లకు లక్ష బిల్వార్చన,లక్ష కుంకుమార్చన 25న రాత్రి అం బారి ఉత్సవం, 30న అష్టోత్తర కలశాభిషేకం ఉచ్చికాలంలో స్వర్ణముఖినదిలో బిల్వం కుంకుమలు నిజమజ్జనం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 12న బాలదీపం(భరణిదీపం) 13న చొక్కాణి ఉత్సవం నిర్వహించుటకు తీర్మానించారు.

**దీపాల వెలిగింపుకు ప్రత్యేక ఏర్పాట్లు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా శివాలయంలో దీపాలు వెలిగించటం శ్రేష్టమనే నమ్మకం ఉంది.అయితే కొన్ని సంవత్సరాల క్రితం దీపాలను ఆలయం లోపల వెలిగించే వారు. కొంత కాలం కోటమండపం వద్ద పరిమితం చేసారు.

తరువాత నాలుగు గోపురాల మధ్య వెలిగించుటకు గాను బిక్షాల గాలిగోపురం, రంగుల గోపురం మధ్య ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసి ఇక్కడ అవకాశం కల్పించారు.ఈ మేరకు ఒక వేళ వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా దీపాలు వెలిగించుకొనుటకు ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేయాలని ఇఓ ఆజాద్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.ఈ మేరకు ఇంజనీరింగ్ శాఖ ఏర్పాట్లు చేస్తున్నారు.

# పంచాయతీల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు: డివిజన్‌ల వారీగా శిక్షణలు

## శ్రీకాళహస్తి ఇటిసి కేంద్రంలో శిక్షణలు: ప్రిన్సిపల్ నాగపద్మజ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 25 ప్రభాతవార్త** రాష్ట్రంలోని పంచాయతీల్లో సమగ్రాభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను రూపొందించుకొని వచ్చిన నిధులతో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి ఎలా చేపట్టాలనే అంశానికి సంబంధించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఆయా డివిజన్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలను శ్రీకాళహస్తి ఇటిసి కేంద్రంలో నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలు ప్రారంభమయ్యాయి.నాలుగు జిల్లాలకు రెండేసి రోజుల చొప్పున శిక్షణ ఇవ్వటానికి ప్రభుత్వం ఆదేశించింది.ఈ మేరకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈటిసి కేంద్రం ప్రిన్సిపల్ నాగపద్మజ సారధ్యంలో శిక్షణా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం, ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఈటిసి కేంద్రంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ఉన్నత స్థాయి అధికారులకు అభివృద్ధి ప్రణాళికలను రూపొందించుటకు సంబంధించి ఇక్కడ శిక్షణ ఇవ్వబడుతుందని ప్రిన్సిపల్ నాగపద్మజ వివరించారు.మొదట డివిజన్ స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వబడుతుందని తరువాత క్షేత్ర స్థాయిలో శిక్షణ ఇచ్చి సమగ్ర ప్రణాళికలు రూపకల్పనే చేస్తామన్నారు. వచ్చిన ఆర్థిక వనరులు ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను ఏ ప్రాతిపదికన కేటాయించాలనే అంశంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందన్నారు.గ్రామస్థాయిలో చేపట్టాల్సిన పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టుటకు సంబంధించి తీసుకో వాల్సిన నిర్ణయాలను ఈ శిక్షణ లో చెప్ప బడుతుందన్నారు. ఇటీవల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు 'గ్రామాల అభివృద్ధికి 'ప్రత్యేక పథకాలు, నిధులు అందిస్తున్నారని వాటిని వినియోగించి గ్రామాల రూపు రేఖలను మార్చాలని, గ్రామాల అభివృద్ధియే దేశాభివృద్ధి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తున్నాయని ఈ నేపధ్యంలో ఈ శిక్షణలు అని ఆమె వివరించారు. ప్రస్తుతం తొలివిడతలో సత్య సాయి, కర్నూలు, అనంతపురం జిల్లాల ఉన్నతాధికారులకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు.రెండో దశలో కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరుజిల్లా ఉన్నత స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా స్థాయిలో జడ్పి సిఇఒ, డిపిఒ,డిఆర్డిఏ,పిడి, డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, జిల్లా స్థాయిలో నలుగురు ఎంపిడిఓలు, నలుగురుడిపిఎల్‌ఓలు నలుగురు గ్రామ కార్యదర్శులకు పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. రీజినల్ స్థాయి అధికారులు మలి దశలో జిల్లా, మండల, పంచాయతీస్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. కార్యక్రమంలో ఈటిసిప్రిన్సిపల్ నాగపద్మజ, వైస్ ప్రిన్సిపల్ విద్యారమ, ఎపిఎస్ఐఆర్‌డి జాయింట్ డైరెక్టర్ రమేష్, కడప సిఈవో ఓబులమ్మ, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్‌లు సత్యసాయి, నంద్యాలజిల్లాలకు చెందిన సిబ్బందితో పాటు ఈటిసి సిబ్బంది సాయి తదితరులు హాజరయ్యారు.



ఇటిసి శిక్షణ కేంద్రంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ నాగపద్మజ తదితరులు

# క్రీడల మంత్రి రాంప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఆర్టీసి నూతన ఇడిఇ

**విజయవాడ అక్టోబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి బదిలీలలో భాగంగా బాధ్యతలు చేపట్టిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంజనీరింగ్ చెంగల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆపరేషన్స్ అప్పల రాజు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని విజయవాడలోని విడిది కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని అభినందించారు.రాష్ట్రంలో మంచి బలీయమైన కార్మిక వ్యవస్థ ఆర్టీసీ ఉందని,సంస్థను ఆర్థికంగా పరిపుష్టం చేయాలని ఆదేశించారు. ప్రయాణీకుల అవసరాలకు అనుగుణంగా నూతన సర్వీసులు ఏర్పాటు చేయాలన్నారు.బస్సుల సర్వీసు కండీషన్‌పై దృష్టి ఉంచాలన్నారు.వీటితో పాటు మనం ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రయాణీకుల అవసరతను గుర్తించి బస్సు సర్వీసులు పెంచడమే కాకుండా, కొత్త రూట్లుల్లో నడపాలన్నారు.గత ప్రభుత్వ విధానాలు కొన్ని ఆర్టీసీ దెబ్బదీసాయన్నారు. ఆర్టీసీని లాభాల బాటలో ముందుకు నడపాలన్నారు.



# తెలుగు రాష్ట్రాల రైల్వే విద్యుత్ ప్రధానాధికారిగా బిఎం మీనా

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 25,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే జోనల్ విద్యుత్ ప్రధాన ఉన్నతాధికారిగా బ్రిజ్‌మోహన్ మీనాను నియమిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం పిసిఇఇగా పనిచేస్తున్న పిడి మిశ్రా ఈ నెలాఖరులో పదవీ విరమణ చేయనున్నారు. దీంతో రైళ్ల నిర్వహణలో,విద్యుత్ రైలు మార్గాల నిర్మాణంలో,విద్యుదీకరణలో కీలకమైన ప్రధాన పాత్ర పోషించే ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ సర్వీసెస్ ఇంజనీర్(సిఇఎస్ఇ)గా పనిచేస్తున్న 1989వ బ్యాచ్ ఐఆర్ఎస్ఇఇ అధికారి బ్రిజ్ మోహన్ మీనాను దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్

# భవిష్యత్తు కాంగ్రెస్‌పార్టీదే

- నవంబర్ 7న ఛలో విజయవాడ
- పిసిసి ప్రధానకార్యదర్శి సుధాకర్‌రెడ్డి



**తిరుపతి,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకానుందని, ప్రజలందరూ కాంగ్రెస పార్టీవైపు మొగ్గుచూపుతున్నారని పిసిసి ప్రధాన కార్యదర్శి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఈద సుధాకర్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. నవంబర్ 7వతేదీ విజయవాడలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పార్టీనాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారన్నారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా నుండి ప్రతి ఒక్కరూ కదలిరావాలన్నారు.శుక్రవారం తిరుపతిలోని యూత్‌హాస్టల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,

కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు, నెల్లూరుజిల్లా అధ్యక్షుడు మాంగాటి గోపాల్‌రెడ్డి, ఏఐసిసి బిసి సెల్‌కో ఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, మాజీ అధ్యక్షుడు గోపీగౌడ్, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, డిసిసి ప్రధాన కార్యదర్శి లోకేశ్,

జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు కలందర తదితరులు పాల్గొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనపై విమర్శలు చేశారు.

# సారా బట్టీలపై దాడులు! - 800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** మండలంలోని మెట్టు చింతలో సారా బట్టీలపై శుక్రవారం ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా తయారీకి ఉంచిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సారా తయారీకి ఉపయోగించిన సామాగ్రిని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రత్తిపాడు ఎక్సైజ్ సిఐ పి.శివప్రసాద్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై పి.వంశీరామ్, మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## టిటిడి ఉద్యోగుల బ్యాంకు ఎన్నికలు



**తిరుమల,అక్టోబర్ 25ప్రభాత వార్తప్రతినిధి:** టిటిడి ఉద్యోగుల బ్యాంకు ఎన్నికలకు ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని టిటిడి జెఇఒ గౌతమి ఆదేశించారు. ఉద్యోగులు తిరుపతి లోని ఎస్వీ హైస్కూల్, ఎస్‌జిఎస్ హైస్కూల్, ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. 28వతేదీ సోమవారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోవచ్చని చెప్పారు.

## వెంకన్నకు మొక్కులు చెల్లించుకున్నా :నందమూరి రామకృష్ణ



**తిరుమల,అక్టోబర్ 25ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంక టేశ్వరస్వామికి మొక్కులు తీర్చు కున్నానని, నా మనసు ఆనందంగా ఉందని సినీనటుడు నందమూరి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం వేకువజామున శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామి వారి అభిషేకసేవ దర్శనం చేయించారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిచి ప్రభుత్వం ఏర్పాటుచేయాలని, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రావాలని కోరుతూ మొక్కుకున్న మొక్కు తీర్చుకోవడం జరిగిందన్నారు.

## తిరుమలలో శారదాపీఠం మఠం భవనాలకు అనుమతులు రద్దు

### - నిర్మాణాలను కూల్చేసేందుకు టిటిడి చర్యలు




**తిరుమల,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధిగాంచిన తిరుమలపుణ్య క్షేత్రంలో తిరుమల తిరుపతిదేవస్థానంకు సంబంధించిన భూములు,స్థలాలు మాత్రమే ఉన్నాయి. ఈ స్థలాల్లో కొందరు ప్రజాప్రతినిధులు, అధికారంలో ఉండే ప్రభుత్వాలు తమతమ పబ్బంగడుపు కునేందుకు స్వామీజీలకు గౌరవం, భక్తిపేరుతో మఠాలు నిర్మించేందుకు అనుమతిలిచ్చారు. ఇలా తిరుమలలో గోగర్భమ్‌డ్యామ్ పరిసరాల్లో పలు రకాల మఠాలు తమతమ భవనాలను నిర్మించుకుని వ్యాపారాలు సాగిస్తున్నాయి. గత ఐదేళ్ళలో రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం పెద్దలు, అప్పటి టిటిడి పాలకమండళ్ళు ఏకంగా విశాఖశారదాపీఠంకు చెందిన మఠానికి అదనంగా స్థలాలు కేటాయించింది. అంతేగాక బహుళఅంస్థుల భవనాలను నిర్మించుకునేందుకు కూడా టిటిడి అంగీకరించింది. ఇప్పుడు రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో టిటిడి గత పాలకమండలి తీసుకున్న తప్పిదాల నిర్ణయాలను, మఠంకు స్థలం కేటాయింపులను తప్పుపట్టింది. ఈ భవనాలను నిర్మించిన స్థలాలను తిరిగి టిటిడి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఈ శారదామఠంకు కేటాయించిన స్థలాల ఉత్తర్వులు రద్దుచేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం తిరుపతికి చెందిన జనసేన ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, అనుచరులు రాజారెడ్డి, హరి,మనోజ్,కిశోర్ తదితరులు మఠం వద్దకు చేరుకుని దేవుని స్థలాన్ని దారాదత్తం చేయడాన్ని నిరసించారు. దీంతో టిటిడి అధికారులు కూడా కదిలారు. ఏకంగా ఆ భవనాలను కూల్చివేసేందుకు సిద్ధమయ్యారు. మరీ తిరుమలలో ఉద్రిక్తతత పరిస్థితులు నెలకొన్నాయి. పూర్తిస్థాయిలో పోలీసు, టిటిడి రెవెన్యూ,విజిలెన్స్ అధికారుల భద్రత నడుమ ఈ భవనాలను కూల్చివేసేందుకు సిద్ధమయ్యారు.

## కాలినడకన వచ్చే వృద్ధులు, గుండెవ్యాధి భక్తులకు అత్యవసర వైద్యసేవలు

**తిరుమల,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా వేంకటరమణా.... ఆపద మొక్కులవాడా అనాధరక్షకా గోవిందా... గోవింద అంటూ మొక్కుబడుల్లో భాగంగా నిత్యం తిరుమలకు కాలినడకన భక్తులు వస్తున్నారు. వీరిలో 60ఏళ్ళు పైబడిన వృద్ధులతోబాటు చిన్నపిల్లలు, యువకులు, మహిళలు ఉంటున్నారు. అంతేగాక ఊబకాయంతో బాధపడేవారు, గుండె వ్యాధులకు సంబంధించిన అనారోగ్యంతో ఉన్న వాళ్ళు కాలినడక మార్గాల్లో వస్తున్నారు. ఇలా వస్తున్న వారిలో కొంతమంది మెట్టమార్గాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. దీనిపై టిటిడి అధికారులు కూడా ఒకింత మానవతా దృక్పథంతో ఆలోచన చేశారు. ఇలాంటి వారికోసం ప్రత్యేకంగా అలిపిరి కాలిబాట మార్గంలోని 1,500 మెట్లు గాలిగోపురం, భాష్యకార్లసన్నిధి వద్ద వైద్యశాలలు ఏర్పాటు చేసి, వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచారు. ఇక్కడ అత్యవసర సమయంలో వైద్యసేవలు పొందవచ్చు. తిరుమలలోని అశ్వనీ ఆస్పత్రి, ఇతర వైద్యశాలల్లో 24 గంటలూ అందుబాటులో వైద్యసదుపాయం ఉంటుంది. భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచు కుని టిటిడికూడా కొన్ని సూచనలు చేసింది.

60ఏళ్ళు దాటిన వృద్ధులు, మధుమేహం, అధికరక్తపోటు, ఉబ్బసం, మూర్ఛ, కీళ్ళ వ్యాధులు ఉన్న భక్తులు తిరుమలకు కాలినడకన రావడం మంచిదికాదు. ఊబకాయంతో బాధపడుతున్న భక్తులు, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవాళ్ళు తిరుమలకు నడకదారిన రావడం మంచిదికాదు. కాలినడకన రావడం చాలా ఒత్తిడితో కూడుకున్న విషయం కావున భక్తులు తదనుగుణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

## సామాన్యభక్తులకు సకల సౌకర్యాలు:టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,అక్టోబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** గోవిందా గోవింద అంటూ తిరుమలకు వచ్చిన భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యంగా సామాన్యభక్తులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకకుండా ఏర్పాట్లు చేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులకు ఆదేశించారు. తిరుమలలోని ఔటర్‌రింగురోడ్డులో భక్తుల సౌకర్యార్థం నిర్మితమవుతున్న నూతన క్యూలైన్లు, మరుగుదొడ్లు,ఫుడ్‌కోర్టులను ఇద్దరూ తనిఖీ చేశారు. అలాగే కౌస్తుభం, సప్తగిరి, ఎస్‌ఎంసి, షాపింగ్ కాంప్లెక్స్‌ల వద్ద హోటళ్ళను తనిఖీ చేశారు. శుభ్రత పాటించాలని, ధరల బోర్డులు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. అనంతర శిలాతోరణం వద్దకు వెళ్ళి యాత్రికులు సందర్శనకు అనువైన వాతావరణం కల్పించాలని తెలిపారు. ఈతనిఖీల్లో టిటిడి సిఇ సత్యనారాయణ, ఇఇలు వేణుగోపాల్, సుబ్రమణ్యం, డిప్యూటీ ఇఒ హెల్త్ ఆశాజ్యోతి, విఎస్‌ఒ సురేంద్ర, సిపిఆర్‌ఒ డాక్టర్‌తలారి రవి ఉన్నారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.26/VMC/CDB/2024-25, Dt.25-10-2024
RCC Drain. Compound wall. Lighting and C.C Cameras. white Kerosene, BTI Powder. Engaging of tractors with truck. VAN (Total 18 works)-Est. Amount.374.74 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.
S/d-
For COMMISSIONER

వార్త

విద్యకు మించిన శక్తివంతమైనదేదీ లేదు, అందుకే విద్యావంతుడు అజేయుడు.

-మాక్సింగోర్కి

# ప్రాణాలు తీస్తున్న చదువులు!

పవిత్రమైన విద్య వ్యాపారంగా రూపాంతరం చెందిన తర్వాత పరిస్థితులు వికటించి భావి భారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థులజీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇవి రానురాను పెరిగిపోతుండడం అందరిలోనూ ఆందోళన కలిగిస్తున్నది. విద్యార్థి దశలోనే అర్థాంతరంగా తనువుచాలిస్తున్న భావిభారత పౌరులను చూసి భారతావని నివ్వెరపోతున్నది. తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చి కుటుంబంలో కాంతులు వెదజల్లే దీపాల్లాంటివారు భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన దివ్వెలు అర్థాంతరంగా ఆకస్మికంగా వాడిపోతున్నాయి. కని, పెంచిన వారి ఆశలను చిధిమేస్తూ కుటుంబాల్లో అంధకారాన్ని నింపుతూ కనుమరుగవుతున్న ఈ విద్యాదీపాల వెనుక ఎన్నోకారణాలు పైకి కన్పిస్తున్నా ఒత్తిడి తట్టుకోలేకపోవడమే ప్రధాన కారణమనేది కాదనలేని వాస్తవం. కొన్నిసందర్భాల్లో ఆ గర్భశోకాన్ని భరించలేక అనారోగ్యంపాలై తనువు చాలిస్తుంటే మరికొందరు తల్లిదండ్రులు బలవంతపు చావులకు కూడా వెనుకాడడం లేదు. దేశవ్యాప్తంగా విద్యార్థుల బలవంతపు మరణాలు పెరిగిపోతుండడం పట్ల మన ప్రధాని నరేంద్రమోడీ ఆవేదన వ్యక్తం చేయడమే కాదు, ఒత్తిడిని తట్టుకునేందుకు ఏకంగా 'ఎగ్జామ్స్ వారియర్స్' అనే పుస్తకాన్నేరాశారు. మార్కులకన్నా తమకు సహజంగా ఉండే నైపుణ్యాలపై దృష్టి సారించాలని ఆ పుస్తకంలో విశ్లేషించారు. ఈ ఆత్మహత్యల్లో తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, వెస్ట్ బెంగాల్, తదితర రాష్ట్రాలు ముందున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా శిక్షణాసంస్థల కేంద్రంగా పేరుగాంచిన రాజస్థాన్‌లోని 'కోటా'లో యేటా దాదాపు లక్షాతొంభైవేల మందికిపైగా విద్యార్థులు చేరుతున్నారు. అక్కడ ప్రతియేడాది పదులసంఖ్యలో బలవన్మరణాలు జరుగుతున్నాయి. ఈయేడాది ఇప్పటికే దాదాపు ఇరవై మందివరకు మెరికల్లాంటి విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. గత యేడేళ్లలో దాదాపు పన్నెండువేల మందికిపైగా విద్యార్థులు దేశవ్యాప్తంగా మరణాలకు పాల్పడినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. పోని పది, ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులతో పాసై ర్యాంకులు సంపాదించి ప్రతిష్టాకరమైన ఐఐటిల్లో సీటు వచ్చిందని ఆనందంగా చేరుతున్న విద్యార్థులు కూడా ఆ తర్వాత అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. దేశంలో 2018 నుంచి 2023 వరకు ఐఐటిల్లో చదువుతున్న మెరికల్లాంటి ముప్పైమూడుమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ బలవంతపు చావులకు కారణాలెన్నో ఉన్నాయి. కారకులు ఎందరో ఉన్నారు. ప్రాచీనభారత విద్యావిధానంలో కళలకు చక్కటి స్థానం ఉండేది. ఆచరణాత్మక పరీక్షా విధానాలు అవలంబించేవారు. నలంద, తక్షశిల, తదితర విశ్వవిద్యాలయాల్లో పరీక్షల్లో పాల్గొనేందుకు విదేశాల నుంచి విద్యార్థులు వచ్చేవారు. అప్పట్లో తరగతిగదుల్లో తక్కువగా బోధించేవారు. కానీ స్వాతంత్య్రం వచ్చిన అనంతరం పరిస్థితులు మారిపోయాయి. ప్రైవేట్ విద్యపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనికితోడు పిల్లల చదువులకై తల్లిదండ్రుల ఆరాటం, ఆసక్తి, ఆతృత అంతకంతకు పెరిగివారిని చదివించుకోవడం ఒక్కటే వారి జీవితలక్ష్యంగా మారింది. పిల్లల చదువుల కోసం కడుపుచేత పట్టుకొని పట్టణాలకు, నగరాలకు వలస వచ్చి చిన్నచితక ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. మరోకపక్క ఇంజినీరింగ్, ఐఐటి, మెడికల్ వంటి ఉన్నతవిద్యను అభ్యసిస్తేనే పిల్లలకు వెంటనే ఉద్యోగాలు దొరకడమో, లేక విదేశాల్లో సౌకర్యవంతమైన జీవనోపాధి లభించడమో చూస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలకు కూడా అలాంటి సుస్థిర జీవన సుఖాన్ని అందించాలనే ఆరాటంలో పడుతున్న వ్యయప్రయాసలు అన్నీఇన్నీ కావు. ఈ బలహీనతలను సొమ్ము చేసుకోవడానికి కొన్ని ప్రైవేట్ కాలేజీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఇంటర్ విద్య ఐదు లక్షల నుండి పది లక్షల వరకు చేరుకున్నది. ఈయేడాది మరింత పెరిగిందని చెప్తున్నారు. ఫీజులపై నియంత్రణ చేస్తున్నట్లు అధికారగణం ప్రకటిస్తున్నదే తప్ప ఆచరణకు వచ్చేసరికి కాగితాల వరకే పరిమితమవుతున్నది. అటు తల్లిదండ్రులపై ఫీజులభారం ఇటు పిల్లలపై చదువుల ఒత్తిడి ఊహించని రీతిలో పెరుగుతుందని చెప్పొచ్చు. ఆట పాటలు లేవు. మరో ధ్యాస, వ్యాపకానికి అవకాశం లేకుండా చదువు ఒక్కటే ఏకైక లక్ష్యంగా రాత్రింబవళ్లు వారిపై ఒత్తిడిపెంచి చదివిస్తున్నారు. మానసిక ఒత్తిడితోపాటు అశాంతి భరించలేక అటు తల్లిదండ్రులను ఒప్పించలేక చదివే చదువులు అర్థంకాక, తమలోతాము నలిగి నలిగి విపరీతమైన టెన్షన్‌కు గురై మరో మార్గం కానరాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొన్నిసందర్భాల్లో తాము ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడాల్సి వచ్చిందో స్పష్టంగా లేఖలురాసి చనువు చాలిస్తున్నారు. ప్రధానంగా తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్తు కోసం ఫీజుల రూపంలో చెల్లించడంతోపాటు వారు తీసుకుంటున్న శ్రద్ధాశక్తులన్నీ గమనిస్తూ వారు ఆశించిన మేరకు తాముచదవలేకపోవడం, చదివినా మనసుకెక్కకపోవడంతో మానసిక సంఘర్షణకు గురై అటు తల్లిదండ్రులకు తాము ఎదుర్కొంటున్న వాస్తవపరిస్థితులు చెప్పి ఒప్పించలేక ఇటు బోధన చేసిన అధ్యాపకులతో మనసువిప్పితమ బాధలు వివరించలేక, ఒత్తిడిని తట్టుకోలేక తనువు చాలిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒత్తిడిలేని విద్యావిధానానికి రూపకల్పన దిశగా మేధావులు అడుగులు వేయాలి. ఏ కోణంలో చూసినా చదువుల పేరుతో లేత మనసులను బలిపీఠం ఎక్కించడం ఏమాత్రం సమంజసంకాదు.

చాలా మంది లోభులవడం వల్ల ఎందరో ఆకలితో అలమటిస్తున్నారు. ఇతరులతో పంచుకోవడం ఎలాగో తెలుసుకుంటే సమస్య ఉండదు.



ఐ.జాన్సన్

చేయకూడని పనులు చేసినందు వల్ల మనిషి ఏ విధంగా చెడుతాడో, చేయవలసిన పనులు చేయకపోయినా అలాగే చెడుతాడు.



జి.ముర్రే

# ప్రజావాక్కు



### అక్రమ నిర్మాణాల విషయంలో అలసత్వం తగదు!

వైకాపా నేత విజయసాయిరెడ్డి కుమార్తె సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయాలని, కూల్చివేత ఖర్చులను నిర్మాణదారుని నుంచి రాబట్టాలని రాష్ట్ర హైకోర్టు నెలరోజులక్రితం జివిఎంసి అధికారులను ఆదేశించింది. తాజాగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారా, తదుపరి చర్యలు ఏమి తీసుకున్నారో చెప్పాలని కోర్టు కోరడం జరిగింది. కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని, రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగితే కూల్చివేయడమే కాకుండా, కూల్చివేత ఖర్చు, కోర్టు ఖర్చులు రాబట్టడం, ఆపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. అక్రమ నిర్మాణాలపై అలసత్వం వహించిన బాధ్యులైన అధికారుల మీద కూడా చర్యలు తీసుకోవాలి. కోర్టు ఆదేశాలు ఇచ్చేవరకు పాలకులు ఉపేక్ష వహించడం కూడా తప్పిదమే అవుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పెచ్చులూడుతున్న యం.జియం ఆస్పత్రి

ఉత్తర తెలంగాణ జిల్లాలోనే పెద్ద ఆస్పత్రిగా పేరు తెచ్చుకున్న వరంగల్‌లోని మహాత్మాగాంధీ మెమోరియల్ ఆస్పత్రిలోని వివిధ విభాగాల గదులు పెచ్చులు ఊడి స్లాబ్ల నుండి సలాకలు బయటకు రావడం వల్ల వివిధ ప్రాంతాల నుండి వచ్చే రోగులు, సహాయకులు, డాక్టర్లు, సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఉంటున్నారు. తాజాగా ఆంకాలజీ విభాగంలో ఒకేసారి పెచ్చులు ఊడి పెద్ద ప్రమాదం తప్పింది. ఉత్తర తెలంగాణకు తల మానికమైన యం.జి.యం ఆస్పత్రిలో శిధిలావస్థలో ఉన్న గదులను మరమ్మత్తు చేయాలని రోగుల భయం పోగొట్టాలి.

- కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

### రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మార్పులు

ఎపిలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రాచరికపు పోకడల రద్దుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రజలకు చేరువగా పరిపాలన ఉండాలన్న సిఎం ఆకాంక్ష మేరకు ప్రభుత్వానికి ఆదాయ వనరుగా ఉన్న స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రిజిస్ట్రార్, సబ్‌రిజిస్ట్రార్‌లకు ప్రత్యేకంగా ఉండేఎత్తైన పోడియం, చుట్టూఉండే ఎర్రనివస్త్రం తొలగిస్తున్నారు. ఇక వారి కుర్చీ సాధారణ అధికారి తరహాలోనే ఉంటుంది.

-సి. చంద్రశేఖర్, నల్గొండ

### అభివృద్ధి బాటలో ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మరల శంకుస్థాపనలు చేయడం మంచిదే. కానీ గతంలో లాగా ఆచరణ సాధ్యంకానీ, సుదీర్ఘ కాలంపట్టే నిర్మాణాలు చేపట్టి, తరువాత వచ్చే పాలకులు, వాటిని ఆపి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే విధంగా కాకుండా, త్వరతిగతిన పూర్తిఅయ్యేటట్లు చూడవలసిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం మీద ఉన్నది. అలాగే రాజధానిప్రాంతంలో ఆ రాష్ట్ర ప్రజలకు సంబంధించిన ప్రధానమైన వనరులు ఉండాలి. ముఖ్యంగా వైద్యం కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లకుండా, ఆ రాష్ట్ర రాజధానిలోని ఎలాంటి వ్యాధులు వచ్చినప్పటికీ, చికిత్సలు చేసే వైద్యశాలలు ఉండాలి. అలాగే ఆ రాష్ట్ర ప్రజలు చదువుకునే ఉపాధి, ఉద్యోగ కల్పనకు లభ్యమయ్యే చదువులకు సంబంధించిన కళాశాలలు ఉండాలి. ఏ ప్రాంతం నుంచి వెళ్లినా సురక్షితమైనరహదారులుండేలా ప్రభుత్వాలుఏర్పాటు చేయాలి.

-తరిగోపుల నారాయణస్వామి, రామాపురం, అనంతపురం

### పత్రికలపై అక్కసు తగదు!

కుటుంబంలో ఆస్తుల పంపకంలో వచ్చిన తగవులతో కోర్టుకెక్కిన పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్, అదే వార్తను పత్రికలు ప్రచురిస్తే మీఇంట్లో గొడవలు లేవాఅంటూ ఆక్రోశం వెళ్లగక్కడం హాస్యాస్పదంగా ఉంది. జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదా నుంచి ప్రతివిషయానికి కోర్టుకి పోతారు. తాజాగా తల్లీ, చెల్లిని కోర్టుకిఈడ్చారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమంగా ఆస్తులు కూడబెట్టినట్లు సిబిఐ అభియోగాలు నమోదు చేసి దశాబ్దకాలందాటిపోయింది. అదే ఆస్తుల పంపకాలపై కుటుంబ సభ్యుల మధ్య వచ్చిన తగవువివరాలు పత్రికలు ప్రచురించకుండా ఎలా ఉంటాయి. ఇతర పత్రికలు వాస్తవాలు కూడా ప్రచురించకూడదా? అధికారం పోయినా ఆలోచనలు మారలేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రమాణాలు పాటించని షాపులు

మధుమేహ రోగులకు వాడే ఇన్సులిన్, ఇతర రోగాలకు వాడే ప్రాణాధార ఇంజక్షన్లను మందుల దుకాణాల నిర్దిష్ట శీతల వాతావరణంలో భద్రపరచాల్సి ఉంటుంది. అప్పుడే వాటి పనితీరు సమర్థవంతంగా ఉంటుంది. కానీ ప్రముఖ మందుల దుకాణాలు సైతం ఈ ప్రమాణాలను సరిగ్గా పాటించడం లేదు. సంబంధిత అధికారులు విరివిగా తనిఖీలు చేపట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది.

-ఎం.ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# 'మత్తు'పై ఆరాటమే కాని పోరాటమేది?

*ప్రధానంగా అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్ద పెద్ద నేరముఠాలు మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మార్చు కున్నాయి. మత్తు ముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు కూడా చెప్తున్నారు. మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను ఏర్పర్చుకున్నారు. లాటిన్ అమెరికాలో తయారవుతున్న మత్తుమందులు ప్రపంచ నలుమూలలకు విస్తరించడంతోపాటు రసాయనాలు తయారుచేసే యాంఫెటమైన్ టైప్ సిస్టమ్ లెన్స్ ఎక్కడికక్కడ తయారవుతున్నాయి. భారత దేశంలో ఈతరహా మత్తుమందులు పెద్దఎత్తున ఉత్పత్తి అవుతున్నాయి. అందుబాటులోకి వస్తున్న ఆధునికసాంకేతిక పరిజ్ఞానాన్ని ఈమత్తుమందుల వ్యాపారులు ఉపయోగించుకుంటున్నారు.*

దామెర్ల సాయిబాబ

మాదకద్రవ్యాల వ్యసనం జాతి వినాశనానికి దారి తీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతో కాలంగా ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు చెబుతున్నారు. కానీ అంతకు రెట్టింపుస్థాయిలో ఈ మహమ్మారి యేడాది యేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ఇటీవల కాలంలో ఈ వ్యసనం పదిహేను, పదహారేళ్ల వయసున్న పిల్లలపై కూడా తీవ్రప్రభావం చూపుతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియకుండా పోతున్నది. ఫలితంగా నేరాల సంఖ్య కూడా అదుపులేకుండా పెరిగిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా డార్క్‌నెట్ ద్వారా జరిగిన మత్తుమందుల కొనుగోళ్లలో ఆసియా ఖండం వాటా పద్నాలుగు శాతంపైగా పెరిగిపోయింది. అందులో చైనా తర్వాత అగ్రస్థానం భారతే ఉంది. భారతదేశంలో ఈ వినియోగం ఊహాకందని రీతిలో పెరిగిపోతున్నదని అధికార వర్గాలే ఆందోళన చెందుతున్నాయి. 2004లో భారతదేశంలో కోటి డెబ్బైలక్షల మందికిపైగా మత్తుమందు వాడకందార్లు ఉండగా ప్రస్తుతం పదికోట్లకు చేరుకున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. వాడకంలో పంజాబ్ అగ్రస్థానంలో ఉన్నట్లు అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఆ రాష్ట్రంలో యేటా పది నుంచి పదిహేనువేల కోట్ల రూపాయలకుపైగా మత్తుమందులకు ఖర్చుపెడుతున్నారని అంచనా. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. నిత్యం ఎక్కడో ఒక దగ్గర పట్టుబడుతూనే ఉన్నాయి. దీనికితోడు గంజాయి సాగు ఊహించని రీతిలో పెరిగిపోయింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ఏజెన్సీలోనూ, ఇటు తెలంగాణలోని ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ తదితర జిల్లాల అటవీ ప్రాంతంలో గంజాయి సాగు ఇటీవల కాలంలో బాగావిస్తరించినట్లు వార్తలు అందుతున్నాయి. ఆ మధ్య ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ గంజా' తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అప్పట్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి కూడా దారితీసింది. ఈ అక్రమదారులను ప్రోత్సహిస్తున్నది మీరంటే మీరని ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించుకున్నారు. ఎందుకో ఏమోకానీ ఆ తరువాత అలాంటి ఆపరేషన్ ఆగిపోయింది. ఇతర రాష్ట్రాల మాట ఎలా ఉన్నా కనీసం రెండుతెలుగురాష్ట్రాల సరిహద్దులు, అలాగే పొరుగునున్న కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుండి వచ్చేమార్గాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తే కొంతవరకు అయినా కనీసం గంజాయి రవాణా తగ్గే అవకాశాలున్నాయి. ఇకపోతే విదేశాల నుండి భారీఎత్తున డ్రగ్స్ తెలుగు రాష్ట్రాలకు చేరుకుంటున్నట్లు పట్టుబడుతున్న సంఘటనలు రుజువు చేస్తున్నాయి. గతంలో గుజరాత్‌లోని ముండ్రా పోర్టులో ఇరవైవేల కోట్ల రూపాయల విలువైన మూడువేల కిలోల హెరాయిన్ పట్టుబడినట్లు విజయవాడ లింకులు వెలుగులోకి వచ్చాయి. మత్తుమందు సరఫరాకు కోట్లడాలర్ల వ్యవహారంలో ఎక్కువ భాగం ఉగ్రవాద సంస్థలకే చేరుతున్నదని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, ఉజ్బికిస్థాన్‌తోపాటు మరికొన్ని ఆఫ్రికా దేశాలు ఇందులో విరివిగా పాల్గొంటున్నాయి. కాశ్మీరులోని ఉగ్రవాదులకు పంజాబ్‌లోని మత్తుమందుల సరఫరాదారులకు గట్టిసంబంధమే ఉన్నట్లు బయటపడింది. అయితే పట్టుబడుతున్నది వందో వంతు కూడా ఉండకపోవచ్చు. అన్నింటికంటే ప్రధానంగా అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్ద పెద్ద నేరముఠాలు మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మార్చుకున్నాయి. మత్తు ముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు కూడా చెప్తున్నారు. మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను

**ఒక్క మాట**

ఏర్పర్చుకున్నారు. లాటిన్ అమెరికాలో తయారవుతున్న మత్తుమందులు ప్రపంచ నలుమూలలకు విస్తరించడంతోపాటు రసాయనాలు తయారు చేసే యాంఫెటమైన్ టైప్ సిస్టమ్ లెన్స్ ఎక్కడికక్కడ తయారవుతున్నాయి. భారత దేశంలో ఈ తరహా మత్తుమందులు పెద్దఎత్తున ఉత్పత్తి అవుతున్నాయి. అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ మత్తుమందుల వ్యాపారులు ఉపయోగించుకుంటున్నారు. బ్యాంకులు, ఇతర వ్యవస్థలతో సంబంధం లేకుండా సరాసరి ఒకరి ఖాతానుంచి మరొకరి ఖాతాకు బదలీ చేయగలిగే క్రిప్టో కరెన్సీ వాడకం సైతం పెరగడంతో లావాదేవీలకు అదుపులేకుండాపోతున్నది. గతంలో మత్తుమందులు కొనేవారు తెలిసినా, వాడకందారు నమ్మకంఉన్న వ్యాపారినే సంప్రదించేవారు. మత్తుమందులు తీసుకొని డబ్బు చేతిలో పెట్టేవారు. ఆ వ్యాపారి కూడా అత్యంత రహస్యంగా మూడోకంటికి తెలియకుండా మత్తుమందు తెప్పించి అప్పగించేవాడు. అయితే అత్యంత పకడ్బందీగా జరుగుతున్న నిఘావిభాగం అధికారులు పటిష్టమైన వ్యూహంతో పట్టుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితిలేదు. ఇండియాలో మారుమూల ప్రాంతంలో కూర్చొని ఎక్కడో విదేశాల్లో ఉన్న మత్తుమందుల వ్యాపారికి ఆర్డరు ఇవ్వొచ్చు. మత్తుమందు రవాణా చెల్లింపులు సులభం కావడంతో విక్రయాలు విపరీతంగా పెరిగిపోయాయి. చివరకు పోస్టల్ పార్సిల్ ద్వారా మత్తుమందులు రవాణాచేస్తున్న విషయం తరుచుగా బయటపడుతున్నది. ప్రస్తుతం హైదరాబాద్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. పట్టుబడిన కేసుల్లో కూడా పటిష్టంగా వ్యవహరించలేకపోవడమో, లేక చట్టంలో ఉన్న లొసుగులు ఏమోకానీ జైళ్ల నుంచి బయటకు వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. అసలు పట్టుబడుతున్న కేసులను సమర్థవంతంగా దర్యాప్తు జరిపి రుజువు చేయడంలో అధికారులు విఫలం కావడంతో అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. దీనికితోడు ఆరోపణలకు గురవుతున్నవారిలో ప్రముఖులు, వారి సుపుత్రులు ఉండడంతో వీగిపోవడానికి కారణాలవుతున్నాయనే కారణాలను తోసిపుచ్చలేం. గతంలో హైదరాబాద్‌లో ఇలాంటి వ్యాపారం బయటపడడంతో పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకొని పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అప్పట్లో కొందరు రాజకీయ నాయకులు పుత్రరత్నాల పేర్లు, వారి సన్నిహితుల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఆ తర్వాత ఆ కేసు ఏమైందో తెలియదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా ఎక్సైజ్ అధికారుల దాడుల్లో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కొందరు ప్రముఖులను పిలిపించి విచారణ పేరుతో పెద్దఎత్తున హడావుడి చేశారు. ఆ కేసులో కూడా ఎవరిపై చర్యలు తీసుకున్నారో చివరికి ఏమైందో వెలుగుచూడలేదనే చెప్పొచ్చు. విచారణ చేసే సమయంలో చేసిన హడావుడి ఆ తర్వాత ఉండడం లేదు. ఇలాంటి సంఘటనలతో చట్టాలు, అధికారులన్నా మత్తు వ్యాపారులకు, వినియోగదారులకు భయభక్తులు లేకుండా పోయాయి. రానురాను ఈరక్కసి సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నది. చివరకు ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువుతున్న బాలబాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దాదాపు యుద్ధమే ప్రకటించారు. తెలంగాణ స్టేట్ నార్కోటిక్ డైరెక్టర్‌గా ఉన్నత స్థాయి పోలీసు అధికారిని నియమించి రాష్ట్రంలో మత్తుమందులకు స్థానం లేకుండా చూడాలని ఆదేశించారు. అయినా ఇవేమీ ఆగడం లేదు. ఎక్కడో ఒక చోట పట్టుబడుతూనే ఉన్నాయి. ఈ మహమ్మారిని పారద్రోలేందుకు ఒక నార్కోటిక్ విభాగమే కాదు స్థానిక పోలీసుల సహకారం కూడా ఎంతో అవసరం. వారి సహాయ సహకారాలు తోడ్పాటు లేకుండా వీటిని నిరోధించడం సాధ్యంకాకపోవచ్చు. స్థానిక పోలీసులను కూడా ఇందులో భాగస్వాములను చేయాలి. వారి పరిధిలో పెద్దఎత్తున మాదకద్రవ్యాలు పట్టుబడితే వారిని కూడా బాధ్యులను చేయాలి. మానవ జీవితాలతో ఆటలాడుకుంటున్న ఈ మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. ఏదో ఒక రాష్ట్రం చర్యలు తీసుకుంటే ఆగే అవకాశాలు లేవు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రాలు ఉమ్మడి కార్యాచరణ రూపొందించి అమలుచేయగలిగితే కొంతమేరకైనా నియంత్రించవచ్చు. అన్నిటికంటే ముఖ్యంగా మాదకద్రవ్యాల ఉత్పత్తిలో, రవాణాలో, వినియోగంలో పట్టుబడితే జీవితకాలం జైళ్లలోమగ్గిపోవాల్సి వస్తుందనే భయం నేరస్తుల్లో ఏర్పడితే తప్ప ఆ మహమ్మారికి అడ్డుకట్టవేయలేం. అంతేకాదు దీనిని నిరోధించే విషయంలో బాధ్యత అంతాపాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన సమయమిది. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. ●

# అమరావతికి నిధుల కొరత లేదు!



శిరందాసు నాగార్జున

రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాజధాని అమరావతికి మళ్లీ కొత్త కళ వచ్చింది. అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరిగిపోతున్నాయి. గత ప్రభుత్వం అయిదేళ్లపాటు మూలనపడేసిన అమరావతి నిర్మాణ పనులను ఈ ప్రభుత్వం కసితో అత్యంత వేగంగా పూర్తి చేయడానికి పూనుకుంది. అమరావతికి సంబంధించి ఈ నాలుగు నెలల్లో తీసుకున్న చర్యలే అందుకు నిదర్శనం. ఎపికి ఏకైక రాజధానిగా అమరావతి ఖాయమైపోయింది. ఇక్కడే రాజధాని నిర్మించాలని భూములిచ్చిన రైతుల ఆశలు కూడా నెరవేరినట్లయింది. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అదే లక్ష్యంతో చంద్రబాబు, ఆయన మంత్రివర్గం, అధికారులు చకచకా చర్యలు చేపట్టారు. పనులు ప్రారంభించారు. ముళ్ల కంపలు పెరిగి ఓ చిన్నపాటి అడివిలా తయారైన అమరావతి ప్రాంతాన్ని రాత్రిపగలు జెసిబిలతో పనులు చేయించి నెల రోజుల్లో శుభ్రం చేశారు. అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు రూ.15వేల కోట్లు రుణం ఇవ్వడానికి అంగీకరించింది. ఆ రుణాన్ని కేంద్రప్రభుత్వమే తిరిగి చెల్లిస్తుంది. అంతేకాకుండా హౌసింగ్, అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రూ.11 వేలకోట్ల రుణం ఇచ్చేందుకు అంగీకరించింది. రాజధాని నిర్మాణానికి ఇంకా అనేక సంస్థలు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా కృష్ణానది ఒడ్డున గుంటూరు, విజయవాడ మధ్య ప్రాంతాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నట్లు 2014సెప్టెంబరు 4న నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాసనసభలో ప్రకటించారు. అమరావతి నిర్మాణానికి 2015 జూన్ 6న తాళాయపాలెం వద్ద చంద్రబాబు భూమి పూజచేశారు. 2015 అక్టోబరు 22న ఉద్దండరాయునిపాలెం వద్ద ప్రధాన మంత్రి




నరేంద్రమోడీ శంకుస్థాపన చేశారు. అమరావతి నగరానికి ఫైనల్ మాస్టర్ ప్లాన్‌ను సింగపూర్‌కు చెందిన సర్బనాజురాంగ్ సింగపూర్ సంస్థ 2016 ఫిబ్రవరిలో సిద్ధం చేసింది. ఇందులో 9 నగరాలు, 27 టౌన్‌షిప్‌లు ఉంటాయి. ప్రభుత్వానికి ఒక్క పైసా కూడా ఖర్చుకాకుండా, రైతులు కూడా లాభపడే విధంగా రాజధాని నిర్మాణం కోసం 28,538 మంది రైతుల నుంచి 34,395.50 ఎకరాలు సమీకరించడం ఓ ప్రపంచ రికార్డు. ఆ క్రెడిట్ ఒక్క చంద్రబాబునాయుడుకే దక్కుతుంది. 217.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో ప్రపంచస్థాయి మహానగరం నిర్మించాలన్నది చంద్రబాబు లక్ష్యం. సిఆర్డీఏ అప్పట్లో విడుదల చేసిన శ్వేతపత్రం ప్రకారం రాజధాని మొదటి దశ నిర్మాణ వ్యయం రూ.52,837 కోట్లు. రూ.41,678 కోట్ల విలువైన పనులు గ్రౌండ్అయ్యాయి. రూ.5,674 కోట్లవరకు ప్రభుత్వం చెల్లించింది. అయితే అంచనా వ్యయం ప్రస్తుతం రూ.60వేల కోట్లకుచేరింది. అప్పటి టిడిపి ప్రభుత్వంలోనే శాసనసభ, శాసనమండలి భవనం, సచివాలయం భవనాలు, హైకోర్టు భవనం నిర్మించారు. అలాగే రాజధానిలోని 29 గ్రామాలలో ఇళ్లు లేని పేదలందరికీ దాదాపు ఐదువేల ప్లాట్లతో అపార్ట్‌మెంట్లు, కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తిచేశారు. రోడ్లు, విద్యుత్, టెలికం వంటి మౌలిక సదుపాయాలు కల్పించారు. ఏడు నెలల వ్యవధిలోనే ఆరులక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో తాత్కాలిక సచివాలయం, శాసనసభ భవనాల నిర్మాణం పూర్తిచేసి పరిపాలన, శాసనసభ సమావేశాలు ప్రారంభించడం ద్వారా అప్పటి టిడిపి ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించింది. 2019లో వైసీపీ ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి నిర్మాణ పనులన్నిటిని నిలిపివేసింది. మూడు రాజధానుల అంశాన్ని తెరమీదకు తెచ్చింది. దాంతో ఎపికి రాజధాని ఏదో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. దాంతో రాజధానికి భూములు ఇచ్చిన రైతులు ఉద్యమించారు. అమరావతి ఏకైక రాజధానిగా కొనసాగాలని ఆందోళనకు దిగారు. వారికి రాష్ట్ర ప్రజానీకం కూడా మద్దతుపలికారు. చంద్రబాబు నాయ కత్వంలో ప్రభుత్వం ఏర్పడటంతో అర్థాంతరంగా ఆగిపోయిన నిర్మాణాలన్నిటీని జెట్‌స్పీడ్‌తో పునఃప్రారంభిస్తున్నారు. వివిధ దశల్లో ఉన్న పనులకు డిసెంబరులో టెండర్లు పిలుస్తారు. జనవరిలో పనులు మొదలు పెడతారు. ●

# గృహ హింస నిరోధక చట్టంపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

భారతదేశంలో స్త్రీలపైన హింస రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. ప్రభుత్వం ఎన్నిచట్టాలు చేసినా, న్యాయ వ్యవస్థ బాధితులకు అండగా నిలబడుతున్నా హింసకు గురయ్యే వారిసంఖ్య మాత్రం ఏమాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. గృహ హింస చట్టం చాలావరకు బాధితులకు న్యాయం చేకూరుస్తుంది. ఇది ఒక సివిల్ చట్టం. నేరం చేసినా వాళ్లను దండించడం కాకుండా బాధితులకు ఉపశమనం కల్పించే చట్టం. వేధింపులకు గురవుతున్న మహిళలకు రక్షణ కవచంగా ప్రభుత్వం మహిళలకు రక్షణ చట్టానికి 2005లో పార్లమెంట్ ఆమోదం తెలిపింది. గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం, 26 అక్టోబర్ 2006 నుండి అమల్లోకి వచ్చింది. భార్యను వేధించే భర్తపైనే గృహ హింస కేసు పెట్టడంకాదు, భర్తను వేధించే భార్యపై కూడా కేసు పెట్టవచ్చని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చింది. ఒక వ్యక్తి శారీరక, మానసిక ఆరోగ్యానికి హాని కలిగించే లేదా గాయపరిచే ప్రమాదానికి గురి చేసే ఎలాంటి చర్య అయినా గృహ హింస కిందకే వస్తుంది. అవతలి వ్యక్తి శారీరక, మానసిక, ఆర్థిక లైంగిక దాడుల్లో దేనికి గురి చేసినా అది గృహ హింస కిందకే వస్తుంది. ఇలాంటి హింసకు గురవుతున్న వారు ముఖ్యంగా మహిళలకు చట్టం చాలా రక్షణ కల్పిస్తుంది. పురుషులకు కూడా ఈ చట్టం వర్తిస్తుందని చాలా మందికి తెలియనే తెలియదు. గృహ హింసకి గురైన మహిళ స్థానిక మహిళా కోర్టు, మహిళా పోలీస్ స్టేషన్ లేదా ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వద్ద తనపై జరిగిన హింస గురించి వివరిస్తూ కేసు ఫైల్ చేయవచ్చు. నిందితులపై కేవలం క్రిమినల్ కేసులు మాత్రమేకాదు. సివిల్ కేసు పెట్టే అవకాశం కూడా ఉంటుంది. గృహ హింస బాధితులు కేసుఫైల్ చేయగానే ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎంక్వైరీ ప్రారంభిస్తారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి దగ్గర సమాచారం సేకరించి, ఆ తర్వాత జరిగిన సంఘటనల గురించి సాక్షులను ప్రశ్నించి రిపోర్టు తయారు చేస్తారు. ఈ రిపోర్టుని ఇన్సిడెంట్ రిపోర్టు అంటారు. గృహ హింస బారినపడిన మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం 2005లో గృహ హింస నిరోధక చట్టం



తీసుకొచ్చింది. అంతేకాదు సెక్షన్ 498ఎ, 406, 323, 354ల ప్రకారం గృహ హింస కేసులో నిందితులకు శిక్ష పడుతుంది. ఈ నిందితుల్లో ఆడవాళ్లు ఉంటే వారిపై కూడా ఈ చట్టం ద్వారా శిక్ష అమలు చేసే వీలుంటుంది. కేవలం వివాహం అయిన మహిళలకే కాకుండా లివ్ ఇన్ రిలేషన్ షిప్‌లో ఉండేవారికి కూడా గృహ హింస చట్టం రక్షణ కల్పిస్తోంది. పెళ్లయిన లేదా లివ్ ఇన్ రిలేషన్ షిప్‌లో ఉన్న స్త్రీని ఇల్లు వదిలి వెళ్లిపోవాలని హింసించడం కూడా గృహ హింస కిందకే వస్తుంది. ఈ చట్టం కింద ఎల్ జిబిటిలకు కూడా రక్షణ ఉంటుంది. గృహ హింస జరిగిందని నిర్ధారించేందుకు దాన్ని ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి వాంగ్మూలం, డాక్యుమెంటరీ ప్రూఫ్, ఆడియో, వీడియో ప్రూఫ్ వంటివి సాక్ష్యాలుగా పనికొస్తాయి. గృహ హింస చట్టం అనేది కేవలం వరకట్నం కోసమే కాకుండా ఎలాంటి సందర్భాల్లో అయినా, ఎందుకోసమైనా ఒక వ్యక్తి తన కుటుంబంలోని మరోవ్యక్తి ముఖ్యంగా స్త్రీలనుహింసిస్తే వారికి వర్తించేచట్టం. మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎలా హింసించినా అది గృహ హింస కిందకే వస్తుంది. ఒక స్త్రీ వరకట్నం తీసుకురావాలని డిమాండ్‌చేస్తూ అది తీసుకురానప్పుడు హింసిస్తే దానికి 498ఎ కింద కేసు నమోదు చేస్తారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికంటే ముందు మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ కార్యాలయంలో గృహ హింస చట్టం కింద దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అక్కడ దరఖాస్తు చేసుకున్న కేసులు న్యాయస్థానం వరకు వెళ్లకుండా కౌన్సిలింగ్‌లోనే పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. మహిళలకు కొన్ని ప్రత్యేక హక్కులున్నాయి. 18 యేళ్లు నిండని బాలికను ప్రేమ పేరుతో తీసుకుని వెళ్లి వివాహం చేసుకుంటే సెక్షన్ 366 ప్రకారం యువకునికి 10యేళ్ల జైలుశిక్ష విధించవచ్చు. ఏ స్త్రీ అయినా భర్త బతికి ఉండగా మరో వ్యక్తినివివాహం చేసుకోవడానికి వీల్లేదు. అలా వివాహం చేసుకుంటే నేరం. ముస్లిం మహిళల విషయంలో ఈ నిబంధన చెల్లదు. వివాహమైన ఏ మతానికి చెందిన మహిళ అయినా భర్తతో కాక మరోవ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోరాదు. మగవారిపై కూడా గృహ హింస జరగొచ్చు. అలాంటప్పుడు వారు వెంటనే ఈ విషయాన్ని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ కాపీ తీసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం మెడికల్ డాక్యుమెంట్స్ వంటి ఆధారాలు కూడా సమర్పించాల్సి ఉంటుంది. ●

# మహారాష్ట్రలో బాలీవుడ్ పోరాటం

### శివసేన వర్సెస్ శివసేన
### షిండే వర్గం నుంచి మిలింద్ దేవ్‌రా, థాకరే గ్రూప్ నుంచి ఆదిత్యథాకరే





**ముంబయి, అక్టోబరు 25:** అవిభక్త శివసేనకు మంచి పట్టుగా ఉన్న ముంబయిలోని వొర్లిస్థానం ఇపుడు బాలివుడ్ సినిమాల పోటీని తలపిస్తోంది. థాకరే శివసేన చీఫ్ ఉద్ధవ్‌థాకరే కుమారుడు ఈస్థానంనుంచి పోటీచేస్తుంటే షిండే శివసేన ఈసారి ఎలాగైనా గెలుపు సాధించాలని కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి పార్టీలో చేరిన పారిశ్రామికవేత్త మిలింద్ దేవరాను పోటీకి దించుతోంది. గత జనవరిలోనే కాంగ్రెస్ ఎంపిగా కూడా పనిచేసిన మిలింగ్ దేవ్‌రారాజీనామాచేసి షిండే శివసేనలో చేరారు. అలాగే మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్‌సేన నుంచి కూడా సందీప్‌దేశ్‌పాండే ఈసారి పోటీచేస్తున్నారు. 2019 ఎన్నికల్లో అయితే రాజ్‌థాకరే ఆదిత్యథాకరేకు మద్దతుగా తన అభ్యర్థిని పోటీకి దించలేదు. అయితే ఈసారి ఎన్నికలు పోటీ పెరుగుతుండటంతో ఆయన తన అభ్యర్థిని కూడా దించారు. దీనితో వొర్లిస్థానంలో ఇపుడు త్రిముఖపోటీ అనివార్యం అయింది. ఈస్థానానికి పోలింగ్ వచ్చేనెల 20వ తేదీనే జరుగుతుంది. ఇపుడు ముంబయి దక్షిణ లోక్‌సభ స్థానం అయితే దేవ్‌రా కుటుంబానికి పట్టున్న ప్రాంతం. మురళీ దేవ్‌రా ఈ స్థానం నుంచి నాలుగు పర్యాయాలు ఎన్నికయ్యారు. 1984నుంచి 1991వరకూ కూడా హ్యాట్రిక్ విజయం సాధించారు. ఆయన కుమారుడు మిలింద్ దేవరా కూడా రెండుపర్యాయాలు విజయం సాధించారు. 2004,2009 ఎన్నికల్లో ఆయనే పోటీచేసి గెలిచారు. ఈసారి ఆయన షిండే శివసేన అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. అప్పటినుంచి కూడా సేనకు కూడా పట్టుపెరిగింది. అరవింద్ సావంత్ ఏప్రిల్, జూన్ సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించాడు. మూడో పార్టీగా థాకరే సేన నిలిచింది. కాంగ్రెస్, శరద్‌పవార్ ఎన్సీపీ కూడా లోక్‌సభ ఎన్నికల్లో ఆధిపత్యం చూపించింది. ఆదిత్య థాకరేకు మద్దతుగా నిలిచారు. గత మార్చిలో షిండేశివసేన మిలింద్ దేవ్‌రాను పోటీకిదించింది. అరవింద్ సావంత్ మార్జిన్ కూడా 2019 ఎన్నికల్లో తగ్గింది1.28 లక్షల నుంచి లక్షకు పడిపోయింది. అయితే ఆదిత్య థాకరే మార్జిన్ గత ఎన్నికల్లో 65శాతం పెరిగింది. షిండేసేన, మిలింద్ దేవరా రాక ఇపుడు ఎంతమేర పనిచేస్తుందన్నది థాకరే శివసేన అధ్యయనంచేస్తోంది. ఇదిలా ఉంటే జూనియర్ థాకరే నామినేషన్ దాఖలు సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. బిజెపి కల్లబొల్లి హామీలు ఇస్తోందని,ఏక్‌నాథ్‌షిండే ఈసారి ఎన్నికల్లో కనిపించకుండాపోతారంటూ సవాళ్లు విసిరారు. వొర్లిస్థానం పోటీపై ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులు మీకు కనిపిస్తున్నాయికదా నేనేం చెప్పనవసరం లేదని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికలు ఈసారి దేశంలోనే కీలక ఎన్నికలుగా తెలుస్తోంది. నవంబరు 20వ తేదీ జార్ఖండ్ ఎన్నికలు ఒకే విడతలో జరుగుతుంటే మహారాష్ట్రలో కూడా అదే తేదీల్లో జరుగుతున్నాయి. 2019 ఎన్నికల్లో బిజెపి శివసేన కూటమిలో విజయం సాధించినా ఉద్ధవ్‌థాకరే తిరుగుబాటుతో కాంగ్రెస్, ఎన్సీపీలతో కలిసి ఎంవిఎ ప్రభుత్వం ఏర్పాటయింది. రెండేళ్ల తర్వాత ఏక్‌నాథ్‌షిండే తిరుగుబాటుతో ఎంవిఎ కూటమిని గద్దెదించి ముఖ్యమంత్రి అయ్యారు. గత ఏడాది జులైలో అజిత్‌పవార్ కూడా ఎన్సీపీపై తిరుగుబాటుచేసి శరద్‌పవార్ వర్గాన్ని చీల్చి బిజెపి మద్దతుపలకడంతో ఉపముఖ్యమంత్రి పదవిని పొందారు.



## హార్యానా స్పీకర్‌గా హార్వీందర్ కల్యాణ్ ఏకగ్రీవం

**చండీఘుర్, అక్టోబరు 25:** చండీఘర్ అసెంబ్లీ స్పీకర్‌గా బిజెపి ఎమ్మెల్యే హార్వీందర్ కల్యాణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ ఇందుకు సంబంధించి చట్టసభలో తీర్మానం ప్రతిపాదించారు. కల్యాన్‌పేరునే ఆయన సూచించారు. బిజెపి ఎమ్మెల్యే రన్‌బీర్ గాంగ్వా ఈ ప్రతిపాదనను సమర్థించారు. మూడుసార్లు ఎమ్మెల్యే అయిన కల్యాన్ కర్నాల్ జిల్లాలోని ఘరౌందాస్థానంనుంచి గెలుస్తూ వస్తున్నారు.స్పీకర్‌గా ఆశీనులైన వెంటనే ముఖ్యమంత్రి సైనీ ఆయన పార్టీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భూపీందర్ సింగ్ హూడా, ఐఎన్ఎల్‌డి ఎమ్మెల్యేలు ఆదిత్యదేవిలాల్, అర్జున్ చౌతాలా మరికొందరు ఎమ్మెల్యేలు స్పీకర్‌ను అభినందించారు. అంతకుముందు ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ ఇతర కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారంచేసారు. ప్రొటెమ్ స్పీకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రఘువీర్‌సింగ్ కడియాన్ ఎమ్మెల్యేలతోప్రమాణంచేయించారు. ఈనెల 17వ తేదీనే పంచ్‌కులలో నాయబ్‌సింగ్ సైనీ సీఎంగా ప్రమాణంచేసారు. సైనీతోపాటే ఆయన కేబినెట్‌సహచరులు ఏడుసార్లుఎమ్మెల్యేల అయిన అంబాలా కంటోన్మెంట్ ఎమ్మెల్యే అనిల్‌విజ్, ఇస్రానా ఎమ్మెల్యే కృషన్‌లాల్‌పన్వర్, బాద్‌షాపూర్‌ఎమ్మెల్యే రావ్ నర్‌బీర్‌సింగ్; పానిపట్ రూరల్ ఎమ్మెల్యే మహీపాల్ దండా, ఫరీదాబాద్ ఎమ్మెల్యే విపుల్‌గోయల్, గోహానా ఎమ్మెల్యే అరవింద్ శర్మ, రాదౌర్ ఎమ్మెల్యే శ్యాంసింగ్ రానాలతో ప్రొటెమ్‌స్పీకర్ ప్రమాణాలు చేయించారు. మంత్రులపరంగా బర్వాలా ఎమ్మెల్యే రణ్‌బీర్ గాంగ్వా, నర్వానా ఎమ్మెల్యేయ కృషన్‌కుమార్ బేడీ, తోషామ్ ఎమ్మెల్యే శృతిచౌదరి, ఆటేలి ఎమ్మెల్యే ఆర్తిసింగ్‌రావు, టిగోంవ్ ఎమ్మెల్యే రాజేష్‌నగర్, పల్వాల్ ఎమ్మెల్యే గౌరవ్‌గౌతమ్‌లు ప్రమాణస్వీకారం చేసారు. బేడీ తన ప్రమాణం సంస్కృతంలోచేస్తే చౌదరి తన ప్రమాణం ఆంగ్లంలో చేసారు. మంత్రుల తర్వాత మహిళా ఎమ్మెల్యేలు ప్రమాణాలు చేసారు. బిజెపి ఎమ్మెల్యే బిమ్లా చౌదరి, కాంగ్రెస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గీతా భుక్కల్, బిజెపి ఎమ్మెల్యేయ కృష్ణగహ్లావత్, కాంగ్రెస్ ఎమ్మెల్యే మంజు చౌదరి, కాంగ్రెస్ నుంచే పూజా, స్వతంత్ర ఎమ్మెల్యేసావిత్రి జిందాల్, బిజెపి ఎమ్మెల్యే శక్తిరాణి శర్మ, కాంగ్రెస్ ఎమ్మెల్యే శకుంతల ఖటక్, అదేపార్టీకి చెందిన ఒలింపియన్ రెజ్లర్ వినేష్ ఫొగట్‌లు గెలిచారు. ప్రమాణస్వీకారం తర్వాత వినేష్ ఫొగట్ ఒక క్రీడా జెర్సీని ధరించి మాట్లాడుతూ జైజవాన్, జైకిసాన్; జైఖిలాడీ, జైనౌజవాన్, జైహార్యానా అని నినాదాలు చేసారు.

## ఇంకెంతకాలం ఉగ్రదాడులు, తక్షణమే ఆపండి

### జమ్ముకాశ్మీర్ పాక్‌లో అంతర్భాగమన్నది కేవలం అపోహాలే
### నేషనల్ కాన్ఫరెన్స్ బాస్ ఫరూక్ అబ్దుల్లా



**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** జమ్ముకాశ్మీర్‌లో పాకిస్థాన్ వైపునుంచి వస్తున్న ఉగ్రదాడులు నిలిపివేయాలని, ఆదేశం కట్టడిచేయాలని తరచూ జరుగుతున్న ఈ దాడులకుముగింపు చెప్పాలని నేషనల్ కాన్ఫరెన్స్ బాస్ ఫరూక్ అబ్దుల్లా హెచ్చరించారు. లేనిపక్షంలో సమస్యలు తప్పవని కూడా ఆయన అల్టిమేటమ్ ఇచ్చారు. స్నేహపూర్వకంగానే సమస్యలకు పరిష్కారం మంచిదని ఆయన సూచించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ఉగ్రదాడులు జరుగుతుండటంపై ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. ముందురోజు రాత్రి కూడా బారాముల్లాలో ఆర్మీ వాహనంపై దాడులుజరిపారు. నలుగురు చనిపోయారు. ఇద్దరు సైనికులు, ఇద్దరు పౌరులు మృతుల్లో ఉన్నట్లు ఆర్మీ ప్రకటించింది. మూడురోజుల క్రితం ఆరుగురు నిర్మాణరంగ కార్మికులు, ఒక వైద్యుడిని కూడా ఈ ఉగ్రమూకలు పొట్టనపెట్టుకున్నాయి. ఒక సముచిత పరిష్కారం అమలుకు వచ్చేంతవరకూ ఈ దాడులు కొనసాగుతూనే ఉంటాయని భావిస్తున్నట్లు ఆయన అన్నారు. 30 ఏళ్లుగా ఈ ప్రాంతంలో అమాయక పౌరులు చనిపోవడం కూడా చూసానని, పాకిస్థాన్ ఇలా ఎందుకు చేస్తోంది. వారి భవిష్యత్తుకు వారే ద్రోహంచేసుకుంటున్నారని అన్నారు. మా సహచరులు అనేకమంది చనిపోయారని, ప్రతి ఏటా కూడా ఇదే జరుగుతోందని, ఎవరు బాధ్యులో మీకు కూడా తెలుసని, ఇలాంటి దాడులు కాశ్మీర్‌ను పాకిస్థాన్‌తో కలుపుతాయని వారు అపోహపడుతున్నారని ఫరూక్ అబ్దుల్లా అన్నారు. వారిదేశానికి ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ఫోకస్ పెట్టాలని,ఈ హింసాత్మక వాతావరణానికి ముగింపు చెప్పాలని, ఇరుగుపొరుగున స్నేహపూర్వక వాతావరణం ఉండాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో సమస్యలు మళ్లీ పెరుగుతాయని అబ్దుల్లా మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. అంతకుముందే పాకిస్థాన్‌లోని అబొట్టాబాద్‌లో ఉగ్రవాదశిక్షణ స్థావరం కొనసాగుతోందని పాక్ ఆర్మీ బేస్‌కు సమీపంలోనే ఈ స్థావరం ఉందని భారత్ నిఘా సంస్థలు వెల్లడించాయి.



## లుకౌట్ నోటీసులపై సిబిఐకి సుప్రీం వార్నింగ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ మృతికేసులో సిబిఐకి సుప్రీంకోర్టు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. కేసులో నిందితురాలిగా ఉన్న రియాచక్రవర్తి ఆమె కుటుంబంపై సిబిఐ జారీచేసిన లుక్‌ఔట్ నోటీసును ఢిల్లీ హైకోర్టు స్తంభింపచేసింది. ఈ ఉత్తర్వును సవాల్‌చేస్తూ సిబిఐ సుప్రీంకోర్టులో అప్పీలుచేయడంతో పిటిషన్ విచారించిన సుప్రీంబెంచ్ సిబిఐని హెచ్చరించింది. జస్టిస్ బిఆర్ గవాయి, కెవివిశ్వనాథన్‌లతో ఉన్న బెంచ్‌పైకిఈ పిటిషన్ విచారణకు వచ్చింది. ఇదొక పనికిమాలిన పిటిషన్ అని మేం మిమ్మల్ని హెచ్చరిస్తున్నామని తీవ్రస్వరంతో ప్రశ్నించారు. ఇలాంటి నిష్ప్రయోజన పిటిషన్లు ఇకపై వేయవద్దని సూచించింది. నిందితులు హైప్రొఫైల్ కుటుంబానికి చెందిన వారేనని, అయినా కూడా వారికి సమాజంలో లోతైన సంబంధాలున్నాయని అలాగే లుకౌట్ నోటీసులు జారీచేయడం సముచితం కాదని చురకలువేసింది. రియాచక్రవర్తి ఆమె కుటుంబం సమాజంలో లోతైన సంబంధాలున్నావారని, అంతేకాకుడా విచారణలో దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరించారని కోర్టు గుర్తుచేసింది. సుశాంత్‌కేసులో సిబిఐ 2020లోనే రియా చక్రవర్తి, ఆమెఓ సోదరుడు షౌవిక్ చక్రవర్తి, తండ్రి లెఫ్టినెంట్ కల్నల్ ఇంద్రజిత్ చక్రవర్తి ఆమె తల్లి సంధ్యా చక్రవర్తిలపై లుకౌట్ నోటీసులు జారీచేసింది. సుశాంత్ కుటుంబం పాట్నాలో చేసిన ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదయింది., సిబిఐ ఈకేసు దర్యాప్తుచేపట్టి ముందు లుకౌట్ నోటీసులు జారీచేసింది. అయితే బాంబే హైకోర్టు లుకౌట్ నోటీసులు కొట్టివేసింది. ఇందుకు సంబంధించి సరైన సమాచారం ఇవ్వలేదని హైకోర్టు వెల్లడించింది. అదే సంవత్సరంలో రియా చక్రవర్తి, ఆమె కుటుంబంకూడా సుశాంత్‌రాజ్‌పుత్ కేసుకు సంబంధించి మనీలాండరింగ్‌కేసు నమోదు చేయడాన్ని అభ్యంతరం పెట్టింది. ఈడీ దర్యాప్తులో ఆమె ఆదాయవనరులు, పెట్టుబడులు, వృత్తిపరమైనడీల్స్‌పై దృష్టిసారించింది. రాజ్‌పుత్ కుటుంబం తమ ఫిర్యాదులో రియా 15 కోట్ల రూపాయలు విడతలవారీగా సుశాంత్ ఖాతా నుంచి తన ఖాతాకు బదిలీ చేసుకుందని ఆరోపించారు.

## డొనాల్డ్ ట్రంప్ ప్రచారానికి ఎలన్‌మస్క్ ఆర్థిక అండదండలు
## రూ. 470 కోట్లు అందజేత : అంతర్జాతీయ మీడియా




**వాషింగ్టన్, అక్టోబరు 25:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ఆ దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచారానికి టెస్లా అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మద్దతివ్వడమే కాకుండా పెద్ద మొత్తంలో విరాళాలు అందజేస్తున్నారు. ట్రంప్ తరపున ప్రచార కార్యక్రమాల నిర్వహణ కోసం తాజాగా మస్క్ మరో రూ.470 కోట్లు అందజేసినట్లుగా ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ వెల్లడించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అధ్యక్ష ఎన్నికల ప్రచారాల్లో ట్రంప్‌నకు గానీ, బైడెన్‌కు గానా తనవైపు నుంచి ఆర్థిక సహకారం అందబోదంటూ గతంలో ప్రకటించిన మస్క్ తాజాగా ట్రంప్ తరఫున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న పొలిటికల్ యాక్షన్ కమిటీ (పిఏసి)కి పెద్ద మొత్తంలో విరాళాలు కుమ్మరిస్తుండటం గమనార్హం.

విరాళాలు ఇవ్వడమే కాకుండా మస్క్ ట్రంప్ కోసం ముమ్మర ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఫిలడెల్ఫియాలో ట్రంప్‌నకు మద్దతుగా సోలో క్యాంపెయిన్ నిర్వహించారు. ట్రంప్ ప్రచార కార్యక్రమాల కోసం పొలిటికల్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసి 75 మిలియన్ డాలర్ల విరాళాన్ని ఇచ్చారు. ముఖ్యంగా అధ్యక్ష ఎన్నికలను ప్రభావితం చేసే స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్‌నకు మద్దతుగా భారీగా ఖర్చు పెడుతున్నారు. ఓటర్లను ట్రంప్‌నకు అనుకూలంగా మార్చేందుకు మస్క్ తాయిలాలు ఇస్తున్నట్లుగా, వాక్ స్వాతంత్ర్యం, తుపాకీ హక్కులపై తాము రూపొందించిన పిటిషన్‌పై సంతకాలు చేసిన ఓటర్లకు ఆయన డబ్బులు పంచుతున్నట్లు సమాచారం.

ఇదిలా ఉంటే తాను అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైతే టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్‌కు కేబినెట్‌లో చోటిస్తానని అలా కానిపక్షంలో సలహాదారుడిగానైనా నియమించుకుంటానని ట్రంప్ ఇటీవల జరిగిన ఓ ర్యాలీలో ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై మస్క్ సానుకూలంగా స్పందిస్తూ 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ'కి నేతృత్వం వహించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. మరోవైపు మస్క్ తానే సృష్టించినట్లుగా చెబుతున్న పొలిటికల్ యాక్షన్ కమిటీపై మిషిగన్, నార్త్ కరోలినా ఎన్నికల బోర్డు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. కమిటీ ఓటర్ల సమాచారాన్ని దుర్వినియోగం చేస్తోందని అనేక మందిపై నిఘా వేస్తోందనే ఆరోపణలు ఉన్నాయి.

## పిక్నిక్ స్పాట్‌లో దారుణం: భర్తను కట్టేసి భార్యపై సామూహిక లైంగిక దాడి



**భోపాల్, అక్టోబరు 25:** స్వచ్ఛనగరంగా రికార్డు సాధించిన మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన రెండు అత్యాచారఘటనలు సభ్యసమాజాన్ని ఉలికిపాటుకు గురిచేసాయి. ఒకటి రేవాలో జరిగితే మరోటి ఇండోర్‌లో జరిగింది. కోల్‌కత్తాలోని ఆర్జీకర్ ఆసుపత్రిలో ట్రైనీడాక్టర్ హత్యాచార సంఘటన తర్వాత కూడా కేంద్రం చెపుతున్న కఠిన చర్యలు ఎక్కడా కనిపించడంలేదు. ఘోరాలు యధావిధిగా కొనసాగుతూనే ఉన్నాయి. మహారాష్ట్రలోని బద్లాపూర్‌లో కూడా ఇద్దరు మైనర్లపై అత్యాచారానికి ఒడిగట్టారు. రేవా కేసులో అయితే మరింతదారుణంగా ఉంది. ఒక జంట దేవాలయం సమీపంలోని ఒక పిక్నిక్ స్పాట్‌కువెళ్లింది. దుండగులు వారిపై దాడి చేసారు. భర్తను చెట్టుకు కట్టేశారు. ఆతని భార్యపై సామూహిక అత్యాచారంచేసారు. అంతేకాకుండా ఈరేపిస్టులు పైశాచికంగా దాడిని చిత్రీకరించి విడియోను అన్‌లైన్‌లో పెడతామని, పోలీసులకు ఫిర్యాదులు చేస్తే కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. ఈనెల 21వ తేదీ ఈసంఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఆ తర్వాతరోజునే పోలీసులు కేసు నమోదుచేసి కొందరు అనుమానితులను అరెస్టు చేసారు.ఇక ఇండోర్‌లో అయితే మానసికంగా సతమతం అవుతున్న మహిళపై ఒక దినసరి కూలీ లైంగిక దాడికి పాల్పడ్డాడు. సిసిటివిఫుటేజిలో ఈమహిళ అర్ధనగ్నంగా అక్కడ రక్తస్రావంతో తిరుగుతున్నట్లు కనిపించింది. నగరంలోని సదర్‌బజార్ ప్రాంతంలో ఈసంఘటన జరిగింది. సోను అనే వ్యక్తి ఈమెపై ఈ దాడి చేసాడు. ఈ మహిళను మురుగుశుద్ధి కేంద్రం సమీపంలోకి తీసుకెళ్లాడని కనిపించింది. ఆతడిని అదుపులోకి తీసుకోగా నేరం అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఈ సంఘటనలపై కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ జీతుపట్వారి అధికార బిజెపిపై మండిపడ్డారు. ఎంపి బిడ్డ నగ్నంగా రోడ్డుపై తిరుగుతుంటే సీఎం వేడుకల్లో బిజిగా ఉన్నారని ఎద్దేవా చేసారు. లాడ్లీబెహనా యోజనా అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఇదే తరహాలో 2023లో ఉజ్జయినలో కూడా ఒక అత్యాచారం కేసునమోదయింది. ఒక మైనర్ బాలికను లైంగికంగా హింసించి రక్తస్రావం జరుగుతుండగా వీధుల్లో వదిలేసారు. సాయంచేయాలని ఇంటింటికీ వెళ్లి తలుపు తట్టినా ఎవ్వరూ కనికరించకపోవడం దారుణంగా మారింది. రెండు గంటలవద్ద ఆమె అలాగే ఇంటింటికీ వెళ్లి అభ్యర్థించడం కనిపించింది. సుమారు 500 ఇళ్లు, రెస్టారెంట్లు కూడా ఆమెను విస్మరించాయి. ఒక దేవాలయ పూజారి ఆమెను ఆసుపత్రిలో చేర్పించి పోలీసులకు ఫిర్యాదు చేసేంతవరకూ ఆబాలికకు న్యాయం జరగలేదు.

## సైనికదళాల ఉపసంహారణ నెలాఖరుకు పూర్తి
### తాత్కాలిక స్థావరాలు కూడా తొలగింపు



**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** భారత్ చైనా సరిహద్దుల్లో రెండుదేశాల భద్రతా బలగాల ఉపసంహరణ ఈనెలాఖరుకు పూర్తికావచ్చని ఆర్మీ వర్గాలు పేర్కొంటున్నాయి. మంగళవారం నాటికి 2020 ఏప్రిల్ 20వ తేదీనాటికి ముందున్న స్థితికి వస్తుందని ఆర్మీవర్గాల సమాచారం. కొంతమేర తాత్కాలిక మౌలికవనరులు, షెడ్లు లేదా టెంట్లు వంటి వాటిని కూడా తొలగించడం జరుగుతుందని, క్షేత్రస్థాయి కమాండర్లు తమ నిరంతర సమీక్షలు, సమావేశాలు మాత్రం కొనసాగిస్తారని తెలుస్తోంది. ఒక్కోవైపున నిఘా వ్యవస్థలు ఉంటాయి. దేశ్‌పాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల్లో ఈ నిఘా మరింతగా ఉంటుందని, పెట్రోలింగ్‌కువెళ్లేముందుగా సమాచారం కూడా ఇచ్చిపుచ్చుకోవడం జరుగుతుందని తెలుస్తోంది. గతవారంలోనే రెండుదేశాలు ఎవరికివారు పెట్రోలింగ్ నిర్వహించుకునేందుకు ఒప్పందం జరిగింది. దీనితో ఏళ్లతరబడి కొనసాగుతున్న మిలిటరీ, దౌత్యపరమైన ఉద్రిక్తతలకు తెరపడనట్లయింది. ప్యాంగాంగ్ సరస్సు ప్రాంతంలో 2020 మేనెలనుంచి తరచూఈ ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. లడక్‌లోని గాల్వాన్ లోయలో కూడా జూన్‌నెలలో జరిగిన ఘర్షణలో 20 మంది భారత సైనికులు చనిపోయిన సంగతి తెలిసిందే. వారాలు నెలల తరబడి గాల్వాన్ హింస రెండుదేశాలమధ్య కూడా కొనసాగింది. దీనితో ఈప్రాంతాల్లో మిలిటరీ మొహరింపు అనివార్యం అయింది. నిర్ధారణకాని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఎవరికి వారు కలుదువ్వుకుంటుండటం కనిపించింది. అయితే గత ఏడాది ఆగస్టులో 70 వేల మంది సైనికులు, 90 ట్యాంకులు ఈ ప్రాంతానికి రవాణా అయ్యాయి. వందలాదిగా యుద్ధవాహనాలు కూడా వచ్చాయి. సుఖోయ్ యుద్ధవిమానాలు, జాగ్వార్ యుద్ధవిమానాలు తూర్పులడక్‌లో మొహరించడంతో యుద్ధవాతావరణాన్ని తలపించింది. అదేస్థాయిలో చైనా కూడా సైనికులను మొహరించింది. తూర్పులడక్‌నుంచి ఉత్తరప్రాంతం వరకూ కూడా ఈ మొహరింపు జరిగింది. తూర్పు కమాండ్ వద్దకూడా ఆర్మీ ఇరువైపులా మొహరించాయి.

## ఎన్సీపీలో చేరిన బాబా సిద్ధిఖీ తనయుడు జిశాన్



**ముంబయి, అక్టోబరు 25:** మహారాష్ట్ర ఎన్సీపి పవార్ వర్గం నేత బాబా సిద్ధిఖీ కుమారుడు జిశాన్ సిద్దిఖీ కూడా ఎన్సీపి కండువా కప్పు కున్నారు. కాంగ్రెస్‌లో టికెట్ దక్కకపోవడంతో అతడు అజిత్ పవార్ వర్గంలో చేరినట్లుగా సమా చారం. ఎన్సీపి తరఫున బాంద్రా ఈస్ట్ నుంచి జిశాన్‌ను బరిలో దింపుతున్నట్లుగా పార్టీ వెల్లడించింది. గతంలో జిశాన్ కాంగ్రెస్ టికెట్‌పై వంద్రే ఈస్ట్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలతో పార్టీ ఆయన్ను బహిష్కరించింది. దీంతో ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి అతడికి టికెట్ దక్కలేదు. ఎన్సీపి పవార్ వర్గం నేత, జిశాన్ తండ్రి బాబా సిద్ధిఖీ కొద్దిరోజుల క్రితమే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ చేతిలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ఎన్సీపీలో చేరడంతో ప్రాధన్యం సంతరించుకుంది. పార్టీలో చేరిన అనంతరం జిశాన్ మాట్లాడుతూ నాకు, నా కుటుంబానికి ఇది ఎంతో ముఖ్యమైన రోజు. మేము కష్టంలో ఉన్నప్పుడు మా వెంట ఉండి ధైర్యం చెప్పిన అజిత్ పవార్, ప్రఫుల్‌పటేల్, సునీల్ తట్కరేలకు కృతజ్ఞతలు. బాంద్రా నుంచి ఎన్నికల బరిలోకి దిగుతున్నాను. ఇక్కడి ప్రజల ప్రేమ, మద్దతుతో మళ్లీ గెలుస్తానని నమ్ముతున్నాను అని అన్నారు. బాబా సిద్ధిఖీ 1999, 2004, 2009లో బాంద్రా వెస్ట్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004, 2009లో రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. దాదాపు అయిదు దశాబ్దాలపాటు కాంగ్రెస్‌పార్టీలో ఉన్న సిద్ధిఖీ కొన్ని నెలల కిందట ఎన్సీపిలో చేరారు. ప్రజాసేవ చేయడంతోపాటు గ్రాండ్‌గా పార్టీలు నిర్వహిస్తుంటారని ఆయనకు పేరుంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్సీపి పవార్ వర్గం అభ్యర్థుల రెండో జాబితాను ప్రకటించింది. ఇందులోను బాబా సిద్ధిఖీ కుమారుడు జిశాన్‌కు బాంద్రా స్థానం నుంచి టికెట్ కేటాయించనట్లుగా ప్రకటించింది. ఇటీవల ఈ పార్టీ మొదటి జాబితాను విడుదల చేసిన విషయం తెలిసిందే. పార్టీ అధినేత అజిత్ పవార్ అతడి కుటుంబానికి కంచుకోట అయిన బారామతి స్థానం నుంచి పోటీ చేయనున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నవంబర్ 20న ఒకే దశలో పోలింగ్ జరగనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వెల్లడించింది. అయితే శివసేన, ఎన్సీపి చీలిక తర్వాత జరుగుతున్న తొలిఅసెంబ్లీ ఎన్నికలు కావడంతో మహారాష్ట్ర ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## కెనడాలో ఘోర రోడ్డు ప్రమాదం
### టెస్లా కారులో చెలరేగిన మంటలు, నలుగురు భారతీయులు మృతి



**టొరంటో, అక్టోబరు 25:** కెనడాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. టొరంటో సమీపంలో అర్ధరాత్రి సమయంలో ఓ టెస్లా కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు భారతీయుల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. మృతుల్లో ఇద్దరు గుజరాత్‌లోని గోద్రాకు చెందిన వారిగా గుర్తించారు. గోద్రాకు చెందిన కేతా గోహిల్ (30), నిల్ గోహిల్ (26), మరో ఇద్దరితో టెస్లా కారులో ప్రయాణిస్తున్నారు. అయితే, వీరు ప్రయాణిస్తున్న కారు టొరంటో సమీపంలోని డివైడర్‌ను ఢీకొట్టింది. తర్వాత కారులో మంటలు చెలరేగాయి. ప్రమాదం జరిగిన తర్వాత కారు బ్యాటరీకి మంటలు అంటుకున్నట్లు గుర్తించారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారంతా ప్రాణాలు కోల్పోయారు. అటుగా వెళ్తున్న వాహనదారులు కారులోని వారిని రక్షించేందుకు ఎంత ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. మృతుల్లో ఇద్దరు ఇటీవలే కెనడా పౌరసత్వం పొందినట్లుగా తెలిసింది.

## బిష్ణోయ్ సోదరుడి ఆచూకీ చెపితే రూ.10 లక్షల రివార్డు
### ఎన్ఐఎ లుకౌట్ నోటీసులు కూడా జారీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌సోదరుడు అన్మోల్‌బిష్ణోయ్ ఆచూకి చెప్పినవారికి పదిలక్షల రూపాయలు రివార్డు ఇస్తామని జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్ఐఎ ప్రకటించింది. ప్రస్తుతం జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్‌బిష్ణోయ్‌కు వరుసకు తమ్ముడవుతాడు. సల్మాన్‌ఖాన్ నివాసం ముందు జరిగిన కాల్పుల సంఘటనలో అన్మోల్ ప్రమేయం ఉందన్న సమాచారంతో ఎన్ఐఎ ఆతడిపై నిఘా పెంచింది. అన్మోల్ బిష్ణోయ్ అలియాస్ భాను ప్రస్తుతం కెనడాలో ఉంటున్నట్లు ఎన్ఐఎ అనుమానిస్తోంది. అంతేకాకుండా అమెరికాకు తరచూ ప్రయాణిస్తున్నట్లు కూడా గుర్తించింది. మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్దిఖీ హత్యకేసులో అన్మోల్ పాత్రకూడా ఉందని, తెరవెనుక కుట్ర అంతా ఆతడిదేనని ఎన్ఐఎ అనుమానిస్తోంది. ముంబయిలోని బాంద్రాలో ఈనెల 12వ తేదీ మాజీ మంత్రి సిద్ధికీని నలుగురు సాయుధ దుండగులు అతిసమీపంనుంచి కాల్చి చంపిన సంగతి తెలిసిందే. ఈకేసులో సల్మాన్ ఇంటివద్ద పేలుళ్లకేసులోని ఇద్దరు నిందితులకు కోర్టు బెయిల్ నిరాకరించింది. అన్మోల్ ఒత్తిడితోనే వారంతా ఖాన్‌ను హత్యచేసేందుకు కుట్రచేసారని పోలీసులు అభియోగాలునమోదుచేసారు. అన్మోల్, లారెన్స్ ఇద్దరూ కూడా పంజాబ్‌లోని ఫాజిల్కానుంచి వచ్చినవారే. లారెన్స్ ప్రస్తుతం గుజరాత్‌లోని సాబర్మతిజైలులో ఉన్నాడు. గత ఏప్రిల్‌లోనే అన్మోల్‌పై లుకౌట్‌నోటీస్ జారీ అయింది. తొమ్మిది మంది నిందితులపై ఎన్ఐఎ కేసులునమోదుచేసింది. వీరిలో బిష్ణోయ్ సోదరులు కూడా ఉన్నారు.ఢిల్లీ, దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఉగ్రతరహా దాడులుచేసేందు నిధులు సేకరించడంలో నిమగ్నం అయ్యారని వీరిపై ఆరోపణలున్నాయి.

## బిన్‌లాడెన్ స్థావరంలో పాక్ మెగా ఉగ్ర ఫ్యాక్టరీ

### పసిగట్టిన భారత్ ఇంటెలిజెన్స్



**అబోటాబాద్ (పాకిస్థాన్), అక్టోబరు 25:** ప్రపంచం విస్తుపోయే విధంగా పాకిస్థాన్ ఓ మెగా ఉగ్ర ఫ్యాక్టరీని అబోటాబాద్‌లో నడుపుతోంది. ఈ విషయాన్ని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టాయి. ఈ ఉగ్ర శిబిరాన్ని ఏకంగా సైన్యంలోని కీలక జనరల్ పర్యవేక్షిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆంగ్లపత్రిక ఎన్డీటివి కథనంలో పేర్కొంది. నిషేధిత ఉగ్ర సంస్థలు, లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిద్దీన్లు ఏకంగా పాక్ సైనిక స్థావరం పక్కనే సంయుక్తంగా ఓ మెగా టెర్రర్ క్యాంప్‌ను ఏర్పాటు చేశాయి. ఇందులోకి అనుమతి లేకుండా బయటి వ్యక్తులు అడుగుపెట్టడం అసాధ్యం. పాక్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీకి చెందిన ఓ గుర్తుతెలియని జనరల్ దీనిని పర్యవేక్షిస్తున్నారు. ఇక్కడ యువకులు, యువతకు ఆయుధ వినియోగం, ఇతర టెర్రర్ కార్యకలాపాల్లోను శిక్షణ ఇస్తున్నారు. గతంలో అబోటాబాద్‌లోని ఓ సేఫ్‌హౌస్‌లోనే అల్‌ఖైదా ఉగ్ర సంస్థ నాయకుడు దాక్కొన్నాడు. 2011 మే నెలలో అమెరికా కమాండోలు రహస్యంగా హెలికాప్టర్లలో ఇక్కడికి వచ్చి లాడెన్‌ను మట్టుబెట్టడంతో ప్రపంచం మొత్తం అవాక్కయింది. ఆ తర్వాత పాకిస్థాన్ ఆ ఇంటిని పూర్తిగా ధ్వంసం చేసింది. అదే స్థలంలో ఇప్పుడు అక్కడి సైన్యం కొత్తగా ఉగ్రవాద శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అనుమానిస్తున్నారు. ఈప్రదేశంపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. టెర్రర్ చీఫ్‌లు హాఫీజ్ సయీద్, మసూద్ అజర్,సయ్యద్ సలావుద్దీన్‌లు ఈ శిబిరాన్ని సందర్శించినట్లు తెలుస్తోంది. ఇది పాకిస్థాన్‌లోనే అతిపెద్ద టెర్రర్ క్యాంప్‌గా ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. లష్కరే, జైషే, హిజ్బుల్ సంస్థలు ఇక్కడే నియామకాలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. కొన్నాళ్లుగా జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడులు తీవ్రం కావడంతో అబో టాబాద్‌లో ఉగ్రశిబిరం అంశం వెలుగులోకి రావడం గమనార్హం.

# క్రీడారంగానికి పారిశ్రామికవేత్తల తోడ్పాటు అవసరం

## - పిపిపి విధానం అమలుకు ప్రభుత్వం కృషి
## - శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు



**మంగళగిరి,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** క్రీడారంగం అభివృద్ధికి పారిశ్రామికవేత్తల తోడ్పాటు అవసరమని ఆదిశగా ఏపిఐఐసీ కూడా సహకరించాలని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవినాయుడు కోరారు,గుంటరు జిల్లా మంగళగిరి లోని ఏపిఐఐసి కార్యాలయంలో ఏపిఐఐసీ చైర్మణ మంతెన రామరాజును శాప్ చైర్మన్ మర్యాదపూర ్వకంగా కలిసి దుశా ్శలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భగా రవినాయుడు మాట్లాడుతూ క్రీడారంగం అభివృద్ధిలో పరి శ్రమలు,కార్పొరేట్ కంపెనీల పాత్ర కీలకమని పారి శ్రామికవేత్తలు కూడా ఆర్థికంగా తోడా ్పటునందిస్తే క్రీడారంగంలో సత్ఫలితాలను సాధించవచ్చన్నారు.సీఎం చంద్రబాబు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా క్రీడల పట్ల చిత్తశుద్ధితో ఉన్నారన్నారు.అలాగే క్రీడారంగం అభివృద్ధికి పిపిపి విధానం అమలుపైప్రత్యేక దృష్టిసారిస్తున్నామన్నారు.ఏపిని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని వివరించారు. దీనిలో భాగంగా ఏపిఐసిసి చైర్మన్‌గా తమరు కూడా పారిశ్రమికవేత్తలు క్రీడారంగాన్ని ప్రోత్సహించేలా ప్రభావతం చేయాలని కోరారు.దీనిపై మంతెన రామారాజు కూడా సానుకూలంగా స్పందించారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడారంగంలో పిపిపి విధానాన్ని అమలుచేయడం ఒక బృహత్తర కార్యక్రమమన్నారు.కీడ్రారంగాన్ని అభివృద్ధి చేయడంలో ఏపిఐఐసి నుంచి అందించాలి ్సన పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని తనవంతు సాయశక్తుల కృషిచేస్తానని రామరాజు బదులిచ్చారు.

## ఉచిత ఇసుకపై జిల్లా నేతలు అధికారులతో సమీక్షించిన ఇన్‌చార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ధవళేశ్వరం కాటన్ అతిథి గృహంలో శుక్రవారం రాత్రి ఉచిత ఇసుకపై జిల్లా నేతలు, అధికారులు, మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పాలొ ్గన్న ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, ముప్పిడి వెంకటేశ్వరరావు, కలెక్టర్ ప్రశాంతి, జేసి ఎస్ చిన్న రాముడు, ఆర్డీఓలు రాణి సుస్మిత, ఆర్. కృష్ణ నాయక్, పోలవరం సీఈ నరసింహమూర్తి, ఎస్ఈజీ శ్రీనివాసరావు ఇతర అధికారులు డిమాండ్‌కు అనుగుణంగా ప్రజలకు ఇసుక సరఫరా చేయడానికి ఉన్న అడ్డంకులపై సమీక్ష అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సులువుగా ఇసుక లభించేలా సమస్యను వెంటనే పరిష్కరించాలని మంత్రి అన్నారు.

# విదేశీ, అంతర్రాష్ట్ర డ్రగ్స్ సరఫరాదారులు అరెస్ట్

### వివరాలు వెల్లడించిన హైదరాబాద్ సిపి ఆనంద్



**హైదరాబాద్ (పంజగుట్ట), అక్టోబరు 25, ప్రభాత వార్త:** విదేశీ డ్రగ్‌పెడ్లర్‌ను నగర పోలీసులు అరెస్ట్ చేయడమే కాకుండా అతని వద్ద నుండి విలువైన మత్తు పదార్థా లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నగర పోలీసు కమీషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. శుక్రవారం నగర పోలీసు కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు విషయాలను వెల్లడించారు.మహ్మద్ అబ్దుల్ రహ్మాన్ సౌత్‌డార్ఫన్, సూడాన్ దేశస్థుడు.2016 సంవత్స రంలో సంవత్స రం చెల్లబాటు అయ్యే స్టూడెంట్ వీసా పొంది హైదరాబాద్‌కు చేరుకున్నాడు. హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా చేయాలని నిర్ణయించుకున్నాడు. గురువారం సాయంత్రం విశ్వసనీయ సమాచారం మేరకు హుమయూన్‌నగర్ పోలీసులు, హెచ్‌న్యూటీం సంయుక్తంగా రహ్మాన్‌ను అదుపులోకి తీసుకన్నారు. అతని వద్ద నుంచి 50 గ్రాముల ఖరీదైన ఎండిఎం డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు రహ్మాన్ అరెస్ట్ చేసినట్లు కమిషనర్ అధికారికంగా వెల్లడించి తదుపరి చర్యలు తీసుకోనున్నామని తెలిపారు. కంచన్‌భాగ్ పోలీసులు,హెచ్‌న్యూ సంయు క్తంగా విశ్వసనీయ సమాచారం మేరకు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి అంతరాష్ట్ర డ్రగ్ సరఫరాదారు, స్థానిక డ్రగ్‌పెడ్లర్లను అదుపులోకి తీసుకు న్నారు. కమీషనర్ సీవీ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం..కేరళ రాష్ట్రానికి చెందిన ఇంటర్ స్టేట్ డ్రగ్ పెడ్లర్ మహ్మద్ ఇమ్రాన్, హైద రాబాద్‌కు చెందిన మహ్మద్ ఇమ్రాన్, చందానగర్‌కు చెందిన నవీన్ మత్తు పదార్థాల అమ్మకం సాగించసాగారు. కంచన్‌భాగ్ పోలీసులు, హెచ్‌న్యూ సిబ్బంది వీరిని అదుపులోకి తీసుకున్నారు. వీరివద్ద నుండి 80 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్,10ఎల్ఎస్‌డిబ్లాస్ట్స్, మొబైల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

### తనిఖీలు నిర్వహించి బాంబు లేదన్న అధికారులు

**శంషాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ నుంచి జార్ఖండ్ వెళ్లా ల్సిన ఇండిగో విమానంలో బాంబు పెట్టినట్లు బెదిరించి అగాంతకులు కలకలం సృష్టించారు. శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానా శ్రయం నుంచి జార్ఖండ్ వెళ్లాల్సిన విమానానికి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. అందులో ఉన్న ప్రయాణికులను కిందికి దింపి సురక్షిత ప్రాంతానికి తరలించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు సిఐఎస్ఎఫ్ సిబ్బంది వెంటనే అవిమానాన్ని నిలిపివేసి తనిఖీలు నిర్వహించారు. పేలుడు పదార్థాలను పసిగట్టే వస్తువులతోపాటు మెటల్ డిటెక్టర్ శునకాలను రంగంలోకి దింపి విమానంలో అణువణువునా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వ హించారు. అందులో ఎలాంటి పేలుడు పదార్థం లభించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలోని విమానాలకు ఈ నెలలో వచ్చిన ఐదవ ఫేక్ బాంబు బెదిరింపుగా అధికారులు పేర్కొన్నారు.

## తప్పుడు ధ్రువీకరణపత్రాల కేసులో శ్రీకాంత్‌గౌడ్ లొంగుబాటు

### తన వాహనంలో విడిచిపెట్టిన మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 25, ప్రభాతవార్త:** మాజీమంత్రి శ్రీని వాస్‌గౌడ్ సోదరుడు శ్రీకాంత్‌గౌడ్ పోలీసుల ఎదుట లొంగిపోవడం సంచ లనంగా మారింది. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని క్రిస్టియన్ పల్లి శివారులోని 523 సర్వే నంబర్‌లోని ప్రభుత్వం భూమిని తప్పుడు ధ్రువీకరణ పత్రాలు.. సంతకాలతో ప్లాట్లుగా చేసి విక్రయాలు చేసిన వ్యవహా రంలో నలుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు అయిన సంగతి తెలిసిందే. మహ బూబ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలోన కేసు నమోదు విచారణ చేపట్టిన పోలీసులు ముగ్గురిని రిమాండ్ చేశారు. ఎ4గా ఉన్న శ్రీకాంత్‌గౌడ్ కొన్నిరోజులుగా బెయిల్ కోసం కోర్టులను ఆశ్రయించినప్పటికీ ఫలితం లేకపోవడంతో లొంగిపోయారు. మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ తన సోదరుడిని స్వయంగా వాహనంలో తీసుకొచ్చి మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో వదిలిపెట్టారు. కాగా శ్రీకాంత్‌గౌడ్ లొంగిపోతున్న విషయం తెలు సుకు న్న పలువురు బిఆర్ఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు.

# డబుల్‌బెడ్ ఇళ్ల కోసం ప్రజావాణికి భారీగా తరలివచ్చిన మహిళలు

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 25, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 509దరఖాస్తులు అందాయి.వీటిలో మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 200దరఖాస్తులు,రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 76దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 57దరఖాస్తులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 35దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణీ ద్వారా 5దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 136 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.



# నదీ ప్రవాహం తగ్గిన వెంటనే అందుబాటులోకి ఓపెన్ రీచ్‌లు

### బోట్స్‌మ్యాన్ సొసైటీ సభ్యులతో సమస్యలపై చర్చించిన మంత్రి రామానాయుడు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, శాసనసభ్యులు, మైనింగ్, ఇరిగేషన్ అధికారులతో కలిసి వాడపల్లి, ఔరంగాబాద్ ఇసుక ర్యాంపులను క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, బోట్స్‌మ్యాన్ సొసైటీ సభ్యులతో ముఖాముఖి సంభాషించి, వారి ఇబ్బందులు తెలుసుకుని, అనంతరం విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఇసుకను ఉచితంగా ప్రజలకు మరింత సరళీకృత విధానంలో వినియోగదారులకి అందించే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగా నేడు క్షేత్రస్థాయిలో ఇసుక ర్యాంపులు పరిశీలన నిమిత్తం రావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఇష్టానుసారం ఇసుక దోపిడీ చేసిందన్నారు. నేషనల్ ట్రిబ్యునల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అభ్యంతరాలు ఉండటం వలన కొన్ని ఇసుక ర్యాంపులను ప్రారంభించలేకపోయామని, దీంతో ప్రారంభించిన ఇసుక ర్యాంపులు పైనే ఒత్తిడి ఉండటం క్షేత్రస్థాయి పరిశీలన చేసిన సందర్భంలో గమనించడం జరిగిందని పేర్కొన్నారు. బోట్స్‌మ్యాన్ సొసైటీ సభ్యులతో తీసుకువచ్చే ఇసుకను ఆన్లైన్, ఆఫ్‌లైన్ విధానంలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే విధంగా, సమస్యను పరిష్కరించి వినియోగదారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంకా గోదావరిలో అటు కృష్ణానదిలో వరద ప్రభావం ఉందని దీనిని అధిగమించి వినియోగదారులకు పూర్తిస్థాయిలో ఇసుకను అందజేస్తామన్నారు. ఓపెన్ రీచ్‌లు కూడా ప్రారంభమైతే వినియోగదారుల డిమాండ్ తగ్గట్టుగా అందరికీ అందుబాటులో ఇసుక ఉంటుందనే విషయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. వినియోగదారులకు డిమాండ్‌కు అనుసరించి ఇసుకను అందుబాటులో ఉండేలా రెవెన్యూ, ఇరిగేషన్, మైన్స్ అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఆదేశించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 30 నుంచి 40 వేల కోట్లు రూపాయలను ఇసుకపై అక్రమ ఆదాయాన్ని సమకూర్చుకుందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక పథకం ద్వారా ప్రజలకు ఉచితంగానే ఇసుకను అందించాలని ప్రభుత్వ నిర్ణయానికి అందరూ సహకరించాలని మంత్రి కోరారు. వినియోగదారులు వారి అవసరాలకు అనుగుణంగా ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లపై ఇసుకను ఉచితంగా తీసుకుని వెళ్లవచ్చు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే స్పష్టం చేశారన్నారు. ఈ విధానానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు అధికారులు పని చెయ్యాల్సి ఉంటుందని, ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరదనీరు తగ్గిన తరావ్త మరో వారం, పది రోజుల్లో ఓపెన్‌రీచ్‌లను పూర్తి స్థాయిలో ఇసుకను అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందన్నారు. సముద్ర తీర ప్రాంతంలో 50 కిలోమీటర్ల దూరంలో ఇసుకను త్రవ్వేందుకు అనుమతులు లేదని ఎన్జీటీ వారి ఉత్తర్వులు మేరకు తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు అవసరమైన ఇసుక కొవ్వూరు రాజమండ్రి నుంచి వినియోగదారులకు అందుబాటులో అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇసుకరీచ్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చే విధంగా కలెక్టర్‌కు, మైన్స్ డిపార్ట్‌మెంట్‌కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ప్రజలకు పూర్తిస్థాయిలో ఉచిత ఇసుకను ఆన్లైన్ ఆఫ్‌లైన్ విధానంలో అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆ దిశగా ప్రతీరోజూ ఇసుక ర్యాంపులను పరిశీలించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో త్రవ్విన ఇసుకకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆ మేరకు జిల్లా కలెక్టర్‌కు, అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బోట్స్‌మ్యాన్ సొసైటీలకు అక్టోబర్ 13 నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులను చెలి ్లంపులు జరుపుతామని ఆ మేరకు అధికారులకి స్పష్టంగా ఆదేశించడం జరిగిందన్నారు. ఇసుకను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే వారు రాకపోతే ఆఫ్ లైన్‌లో వచ్చిన వారికి ఇసుకను అందించే విధంగా అధికారులు సహకరించాలన్నారు.

వాడపల్లి ఇసుక ర్యాంపు ద్వారా ప్రతీరోజూ 5వేల టన్నులు బయటకి వెళ్లే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ ప్రక్రియను కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. దీనివలన డిమాండ్ తగ్గి సప్లై పెరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. అదేవిధంగా అన్ని రీచ్‌లలో ఇసుక లభ్యత ఉంటుందో అంతా మార్కెట్‌లోనికి పంపించడం వలన ఇసుక డిమాండ్ తగ్గి సప్లై పెరుగుతుందని తద్వారా బ్లాక్ మార్ట్ మార్కెటింగ్ కూడా నిరోధించ వచ్చునని మంత్రి పేర్కొన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు వెంట శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, బత్తుల బలరామకృష్ణ, కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, ఆర్డీఓ ఆర్.కృష్ణనాయక్, రాణి సుస్మిత, ఏడి మైన్స్ డి ఫణి బూషణ్ రెడ్డి, పోలవరం సిఈ నరసింహామూర్తి, ఇరిగేషన్ ఎస్ఈ జి.శ్రీనివాసరావు, కొవ్వూరు డిఎస్పి దేవకుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మఆలయంలో 30న శ్రీ మహాలక్ష్మి యాగం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 25, ప్రభాత'వార్త' :** ఈనెల 30న ధనత్రయోదశి సందర్భంగా దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ మహాలక్ష్మి యాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. రు.1000ల రుసుము గల ఈటికెట్లతో ఉదయం 8గంటలకు దంపతులు నూతన యాగశాలలో జరిగే ఈ యాగంలో పాల్గొనాలని తెలిపారు. - దుర్గమ్మ సేవలో మంత్రి నారాయణ: దుర్గమ్మను శుక్రవారం రాష్ట్ర మున్సిపల్, అర్బన్ డెవలెప్‌మెంట్ శాఖ మంత్రి పి నారాయణ, కేంద్ర హడ్కో అధికారులతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నారు.
వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - దుర్గమ్మవారి సేవలో హైకోర్టున్యాయమూర్తి: దుర్గమ్మవారిని శుక్రవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె సుమతి దంపతులు తమ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. న్యాయమూర్తి దుర్గమ్మ వారి పంచ హారతుల కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేద పండితులు వేదా శీర్వచనాలు పలికారు. - సౌందర్య లహరి, శివానందలహరి పారాయణం : దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం కళావేదికపై వి ప్రసన్న కుమార్ బృందం సౌందర్యలహరి, శివానందలహరి లను తమ శిష్యులతో కలిసి పారాయణం చేసి భక్తులను రంజింపచేశారు.



మంత్రి నారాయణ, హడ్కో అధికారులకు దుర్గమ్మవారిచిత్రపటం అందిస్తున్న ఇఓ కెఎస్ రామారావు

# రేపటితో ముగియనున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు

### నాలుగోరోజు 67 శాతం హాజరు
### నేడు పేపర్-5 సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డాటా ఇంటర్‌ప్రిటేషన్ పరీక్ష

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ఈ నెల 21 నుంచి తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమైన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు రేపటి (ఆదివారం)తో ముగియనున్నాయి. నాలుగు రోజులుగా మెయిన్స్ పరీ క్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. సోమవారం క్వాలిఫైయింగ్ టెస్ట్ జనరల్ ఇంగ్లీష్ జరుగగా.. మంగళవారం పేపర్-1 జనరల్ ఎస్సే పరీక్ష జరిగింది, బుధవారం పేపర్-2 హిస్టరీ, కల్చర్ అండ్ జియోగ్రఫీ పరీక్ష జరిగింది. గురువారం పేపర్-3 ఇండియన్ సొసైటీ, కాన్స్టిట్యూషన్ అండ్ గవర్నెన్స్ పరీక్ష జరగగా.. శుక్రవారం పేపర్-4 ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్ పరీక్ష జరిగింది. మంగళవారం నుంచి సబ్జెక్టు పరీక్షలు ప్రారంభం అయ్యాయి. సోమవారం జరిగిన క్వాలిఫైయింగ్ పరీక్ష జనరల్ ఇంగ్లీష్‌కి 31,383 మందికి గానూ 22,744 మంది(72.40 శాతం) మంది హాజరు కాగా.. ఆ తరువాత నుంచి జరిగే సబ్జెక్టు వారీ పరీక్షలకి 70 శాతం లోపు హాజరు ఉంటుంది. శుక్రవారం జరిగిన పేపర్-4 ఎకానమీ అండ్ డెవలప్ మెంట్ పరీక్షకు 31,383 మందికి గానూ 21,759 మంది హాజర య్యారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా నిర్వహి స్తున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లోని 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రిలిమ్స్ పరీక్ష అనంతరం మెయిన్స్‌కి 31,383 మందిని ఎంపిక చేశారు. వారికి హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 27 కలిపి … మొత్తం 46 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణ కోసం పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. రేపటి(అక్టోబర్ 27)తో పరీక్షలు ముగియనున్నాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగుతున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష కావడంతో.. మధ్యాహ్నం 1.30 గంటలకే పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తున్నారు. 1.30 లోపుగా వచ్చిన అభ్యర్థులను మాత్రమే పరీక్షా కేంద్రాల్లోనికి పోలీసులు అనుమతిస్తున్నారు. నేడు(అక్టోబర్ 26న) పేపర్-5 సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ డాటా ఇంటర్‌ప్రిటేషన్ పరీక్ష జరగనుండగా.. రేపు(అక్టోబర్ 27న) చివరి పరీక్ష పేపర్-6 తెలంగాణ మూవ్‌మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ పరీక్ష జరగనుంది. దీంతో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ముగియనున్నాయి.

# ఎప్‌సెట్(బైపిసి) కౌన్సెలింగ్‌కు ముగిసిన వెబ్‌ఆప్షన్లు


### 10,354 మంది వెబ్‌ఆప్షన్లు.. 28న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ఇంటర్మీ డియట్‌లో బైపీసీ గ్రూపునకు సంబంధించిన విద్యార్థుల కౌన్సె లింగ్ ప్రక్రియలో భాగంగా ఎప్‌సెట్-2024లో (బైపీసీ) విభాగంలో కౌన్సె లింగ్‌కు సంబంధించిన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ గురు వారం(అక్టోబర్ 25)తో ముగిసింది. ఎప్‌సెట్ (బైపీపీ) కౌన్సె లింగ్ ముగిసే సరికి 16,913 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో సుమారు 9786 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజర య్యారు. ఈ నెల 19 నుంచి కౌన్సె లింగ్ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ నెల 21 నుంచి విద్యా ర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. బుధవారంతో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగిసింది. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ కూడా గురువారంతో ముగి సింది. 10354 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. ఎప్‌సెట్(బైపీపీ) కౌన్సె లింగ్‌లో భాగంగా.. బీఫార్మ సీతోపాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజి నీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను చేపట్టను న్నారు. ఈ నెల 21 నుంచే ప్రారంభమైన వెబ్ ఆప్షన్లకి 10354మంది విద్యార్థులు వెబ్‌ఆప్షన్లను ఇచ్చా రు. అన్ని కోర్సుల్లో కలిపి 9531 సీట్ల కోసం కౌన్సె లింగ్ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఈ నెల 28న మొదటివిడత సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 28 నుంచి 30 వరకు ట్యూషన్ ఫీజు చెల్లిం చి సెల్ఫ్ రిపోర్టింగ్‌న చేయాల్సి ఉంటుంది. 212 బీ ఫార్మసీ కాలేజీల్లో 7,835 సీట్లు… 72 ఫార్మా డీ కాలేజీల్లో 1449 సీట్లు అందుబాటులో ఉన్నా యి. రెండు కాలేజీల్లో 51 బయో మెడికల్ ఇంజనీరింగ్ సీట్లు.. 4 కాలేజీల్లో 166 బయో టెక్నాలజీ సీట్లతోపాటు ఒక కాలేజీలో 30 ఫార్మాస్యూటికల్ సీట్లు అందు బాటులో ఉన్నాయి.

### గుజరాత్‌లో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌కు రూ.24,819 కోట్ల

# సాంప్రదాయేతర విద్యుత్ ట్రాన్స్‌మిషన్

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త :** గుజరాత్‌లో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సాంప్రదాయేతర విద్యుత్ ట్రాన్స్‌మిషన్ రూ. 24819 కోట్లతో ఏర్పాటు చేయడానికి లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందుకొంది. టిబిసిబి ద్వారా మొదటి హెచ్‌విడిసి ప్రాజెక్టు ఖవ్డా లో 30జిడబ్ల్యు సాంప్రదాయేతర ఇందన పార్క్ అత్యంత కీలకమైన ప్రదేశాలకు విద్యుత్ ట్రాన్స్‌మిషన్ చేయడానికి లోడ్ సామర్థ్యం పెంచుకోవడానికి ఏర్పాటు చేయబోతున్నారు. కేంద్రప్రభుత్వ మంత్రిత్వశాఖ పరిధిలోని మహారత్న పవర్ గ్రిడ్ కంపెనీ 2024 సెప్టెంబర్ 30 నుంచి తనకున్న ట్రాన్స్‌మీషన్ సిస్టమ్‌తో 99.8శాతం మేరకు విద్యుత్ ప్రసారం చేస్తున్నది. 279 సబ్‌స్టేషన్లు, 178195 సికెఎం ట్రాన్స్ మిషన్ లైన్లతో 537,276 ఎంవిఎ ట్రాన్స్‌ఫార్మర్‌లతో మానవ రహిత డిజిటల్ సొల్యూషన్‌తో మెరుగైన రీతిలో విద్యుత్ ప్రసారాలు గరిష్ఠ ప్రయోజనాలు అందేలా ఏలాంటినష్టాలు దొర్లకుండాచేస్తున్నది. ట్రాన్స్‌మీషన్ లాస్ చాలా తక్కువ మొత్తంలో ఉందని ఆ సంస్థ ప్రకటించుకొంది. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ మహా రత్న ఎంటర్‌ప్రైజ్ గుజరాత్‌లో 6000 ఎండబ్ల్యు, 800 కెవి హెచ్‌విడిసి టెర్మినల్ మహా రాష్ట్రలో నాగరపూర్ కెపిఎస్2 800కెవి హెచ్‌విడిసి బైపోల్ లైన్ కపిఎస్2నాగపూర్ 1200కిమి మధ్య గుజరదాత్ మరియు వార్ధా ఎల్ఐఎల్ఓ ఆఫ్ వార్ధ మధ్య లైన్లు వివిధ ఈక్విప్‌మెంట్ లతో విద్యుత్ ట్రాన్సిమిషన్ చేస్తున్నాయి. మహారాష్ట్రలలోని నాగపూర్‌లో 765కెవిడి/సి లైన్ సరఫరా అసోసియేటెడ్ ఈక్విప్‌మెంట్ ఇంటరక్షన్‌ఆఫన్ టెర్మినల్ వివిధ అనుబంధ పరికాలతో సమర్థవంతంగాజరగుతున్నది.



# చంచల్‌గూడ జైలు నుంచి విడుదలైన జానీమాస్టర్

**హైదరాబాద్ (సైదాబాద్), అక్టోబరు 25, ప్రభాతవార్త:** అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగికదాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీబాషా అలియాస్ జానీమాస్టర్‌కు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో శుక్రవారం చంచల్‌గూడ జైలు నుంచి విడుద లయ్యారు. లైంగిక వేధింపులు, పోక్సో కేసులో జానీమాస్టర్‌ను రాజేం ద్రనగర్ ఎస్ఒటి పోలీసులు గోవాలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గోవా కోర్టులో ప్రవేశపెట్టి పిటి వారెంట్ తీసుకుని హైదరాబాద్ తీసుకువచ్చి చంచల్‌గూడజైలుకు తరలించారు. న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరుచేయడంతో ఆయన జైలునుంచి విడుదలయ్యారు. జానీ కుటుంబ సభ్యులు, అభిమానులు జైలు వద్దకు చేరుకుని ఆయనకు స్వాగతం పలి కారు. పోక్సో చట్టం కింద కేసు నమోదవడంతో ఆయనకు ప్రకటించిన నేష నల్ అవార్డును నిలిపివేస్తున్నట్లు అవార్డుల కమిటీ ప్రకటించిన విషయం తెలిసిందే.

# భవనం పైనుంచి దూకి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బలవన్మరణం

**హైదరాబాద్ (నార్సింగి), అక్టోబరు 25, ప్రభాతవార్త :** పని ఒత్తిడిని తట్టుకోలేని ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఏడంతస్థుల భవనం పైనుంచి దూకి బలవన్మరణం చెందాడు. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీ సుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తణుకు ప్రాంతానికి చెందిన నాగ ప్రభాకర్ రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట్‌లోని ఓ వసతి గృహంలో ఉంటూ గచ్చిబౌలిలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. ఇటీవల తను పని చేస్తున్న కంపెనీలో పనిఒత్తిడి పెరిగింది. దీన్ని తట్టుకోలేక తరుచూ స్నేహితులతో తన బాధను చెప్పుకొనేవాడు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం కోకాపేట్‌లో తానుంటున్న వసతిగృహం ఏడో అంతస్థు పైనుంచి కిందకు దూకి దుర్మరణం చెందాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ప్రాంతానికి తరలించారు.

### బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో కెఎ పాల్ వాదనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 25:** బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు శుక్రవారం(అక్టోబర్ 25) మరోసారి విచారించింది. బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కెఎ పాల్ హై కోర్టులో తాజాగా పిటిషన్ దాఖలు చేశారు.

ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో పాల్ పార్టీ ఇన్ పర్సన్ (స్వయంగా) కెఎ పాల్ వాదనలు వినిపించారు.

# లక్ష్మీబాంబు, సుతిలి బాంబులకు భయపడను

## కేసు పెట్టుకుంటే పెట్టుకోనీ.. చిట్టినాయుడుకు భయపడతానా?

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు



**సిరిసిల్ల బ్యూరో, అక్టోబరు 25, ప్రభాతవార్త:** లక్ష్మీ బాంబులు...సుతిలి బాంబులకు భయపడనని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ముఖ్యమైన నేతల అరెస్టులు త్వరలో జరుగుతాయని బాంబులు పేలుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కెటిఆర్ తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. లక్ష్మీబాంబులు పేలుతాయో.. సుతిలి బాంబులు పేలుతాయో తేల్చుకుందామని సవాల్ చేశారు. తమపై కేసులు పెట్టుకుంటంటే పెట్టుకొమ్మని ఏం పీక్కుంటారో పీక్కొమ్మని ఆరోపించారు. పొంగులేటి శ్రీనివాస రెడ్డిపై ఈడి రైడ్స్ జరిగాయని, సిఎం బామ్మర్ది బాగోతం, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్లో దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్లు ఉందని ఏ బాంబులు పేల్చుతారో చూద్దామన్నారు. చిల్లర కేసులు పెట్టి జైళ్లకు పంపుతారు కావచ్చుని వాటికి తాము భయపడమని తెలిపారు. అప్పటి ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబునాయుడులతో తెలంగాణ కోసం కొట్లాడడం జరిగిందని గీ చిట్టి నాయుడు ఓ లెక్కనా అని పరోక్షంగా సిఎంను విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చాతనైతే ఇచ్చిన గ్యారంటీలు అమలు పర్చాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. అక్రమ కేసులకు భయపడమని ప్రాణాలకు తెగించి తెలంగాణ కోసం కొట్లాడామని గుర్తు చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్తో పాటు పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలను రాజకీయ వ్యభిచారులుగా ఆరోపించారు. జగిత్యాలలో కాంగ్రెస్ నాయకులే కాంగ్రెస్ నాయకులను చంపుకుంటున్నారని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో సిఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని విమర్శించారు. ఉచిత విద్యుత్ పేరుతో కాంగ్రెస్ ఉన్న విద్యుత్ను పోగొట్టేందుకు ప్రయత్నం చేస్తుందని చార్జీలు పెంచి పేద,మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచేందుకు ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఆదానీ, అంబానీలకు సిరిసిల్ల నేత కార్మికులకు ఒకే కేటగిరి ఎలా చేస్తారని ప్రభుత్వాన్ని కెటిఆర్ ప్రశ్నించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో కెసిఆర్ హయంలో పది సంవత్సరాల పాటు ఉచిత విద్యుత్ ఇచ్చి ఫైసా పెంచలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ప్రస్తుతం కరంట్ కోతలు, విద్యుత్ చార్జీల భారం మోపుతున్నారని ఆరోపించారు. విద్యుత్ చార్జీల పెంపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుద్ధి పెట్టి ఆలోచించాలని కెటిఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్పి ఎడమకాలువ 3వ జోన్కు నీరు విడుదల చేయండి

### కెఆర్ఎంబి చైర్మన్కు ఏపి సాగునీటి సంఘాల రైతుల విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎడమకాలువ పరిధిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విస్తరించి ఉన్న 3వ జోన్కు నవంబర్ 15నుంచి సాగు నీటిని విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రైతుల హక్కులు కాపాడాలని కెఆర్ఎంబి చైర్మన్ అతుల్ జైన్కు ఏపి సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం నాగార్జున సాగర్లో 589 అడుగుల ఎత్తులో 311 టిఎంసిల నీరు ఉందని లక్షా 69వేల క్యూసెక్కుల నీరు కిందికి వదిలితే మూడవ జోన్లోని 3.62 లక్షల ఎకరాలలో సాగు నీరు అందుతుందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్కు 32.25 టిఎంసిల నీరు పొందే హక్కు ఉందని అన్నారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువకు 132టిఎంసిల నీరు విడుదల చేస్తారని ఆయన వివరించారు. నవంబర్ 15న నీరు విడుదలచేస్తే మామిడి,పత్తి,మిర్చి పొగాకు జొన్న,మినుములు వంటి ఆరుతడి పంటలు సాగుచేసే రైతుల భూములకు నీటి వసతి ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా సంవత్సరానికి సరాసరి 10 టిఎంసిల నీరు వైసిపి ప్రభుత్వం వైఫల్యం కారణంగా మూడో జోన్ భూములకు అందలేదని ఆయన ఆవేదన చెందారు. కెఆర్ఎంబి చైర్మన్కు వినతిపత్రం ఇచ్చిన వారిలో వెంకట గోపాలకృష్ణారావు, యనమద్ది పుల్లయ్యచౌదరి వంటి రైతు నాయకులు ఉన్నారు.

# హైడ్రా ఆర్డినెన్స్పై హైకోర్టులో పిటిషన్

### సిఎస్సహా ప్రతివాదులకు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 25:** హైడ్రాకు ఆర్డినెన్స్ పై తెలంగాణ హైకోర్టులో పిల్ దాఖలైంది. హైడ్రాకు విస్తృత అధికారాలు కట్టబెట్టడం చట్ట విరుద్ధమని మాజీ కార్పొరేటర్ మంచిరెడ్డి ప్రశాంత్రెడ్డి ప్రజా ప్రయోజన పిటీషన్ దాఖలైంది. హైడ్రా ఆర్డినెన్స్ సస్పెన్షన్కు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. విచారణ చేపట్టిన హైకోర్టు... మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని సిఎస్,సహా ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది. హైడ్రాకి విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కు ఇటీవల రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించన్నుట్లు తెలుస్తోంది. అప్పటి వరకు హైడ్రాకు ఆ ఆర్డినెన్స్ రక్షణగా ఉండనుంది. చెరువులు,కుంటలు,నాలాలు,పార్కులు,ప్రభుత్వ స్థలాలు,ఆటస్థలాలు సహా ప్రభుత్వ ఆస్తులను సంరక్షించడం,ప్రకృతి వైపరీత్యాల సమయంలో రక్షణ చర్యలు,భారీ వర్షాలు సంభవించినప్పుడు ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని క్రమబద్ధీకరించడం, అగ్నిమాపకశాఖ సేవలకు సంబంధించి ఎన్ఓసీ జారీ తదితర లక్ష్యాలతో జులై 19న జీవోఎంఎస్ నం.99 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. హైదరాబాద్– రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాల పరిధిలో ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని దీని పరిధిలో చేర్చింది. హైడ్రా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విభాగం,విపత్తు నిర్వహణ విభాగాలు ఇప్పటికే పనిచేస్తుండగా, ఆర్డినెన్స్ తో మరిన్ని కీలకమైన అధికారాలు హైడ్రాకు లభించాయి.

# రాష్ట్రంలో అగ్రి ప్రాసెసింగ్లో పెట్టుబడులకు ఆహ్వానం

### మలేసియా కంపెనీలతో వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ఆ తెలంగాణలో అగ్రి ప్రాసెసింగ్ యూనిట్లలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు మలేషియా ప్రభుత్వాన్ని అహ్వానించారు. మలేషియా పర్యటనలో భాగంగా మూడో రోజు శుక్రవారం ఆ దేశ వ్యవసాయ శాఖ మంత్రి మహ్మద్ బిన్ సాబుతో మంత్రితో కూడిన ప్రతినిధి బృందం భేటీ అయింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల తెలంగాణలో వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిని వివరించారు. వ్యవసాయ రంగానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని స్పష్టం చేశారు. ఇదే సమయంలో రాష్ట్రంలో అగ్రి ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పేందుకు అనుకూల వాతావరణం, ప్రభుత్వ ప్రోత్సాహం ఉందన్నారు. ఈ నేపధ్యంలో తమ రాష్ట్రంలో అగ్రి ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఫెల్డా ఛైర్మన్ అహ్మద్ షబేరీ చీక్తో సమావేశమై రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగులో సాధించిన అభివృద్ధిని, అందుకు తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలు, రైతులకు ఇస్తున్న ప్రోత్సాహం తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఆయిల్ పామ్ రైతులకు ప్రయోజనకరమైన పద్దతులను గూర్చి చర్చించారు. అలాగే మలేషియాలోని భారత్ హై కమిషనర్ బిఎన్ రెడ్డితో సమావేశమయ్యారు. తదుపరి తెనాషజయా కంపెనీని సందర్శించి యాంత్రీకరణకు సంబంధించి అక్కడ వివిధ రకాల యంత్రాలు, పనిముట్లు, అవి పనిచేసే విధనాలను గూర్చి మంత్రి తుమ్మల అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా వెర్టికల్ స్టెరిలైజర్, హారిజాంటల్ స్టెరిలైజర్ల వ్యత్యాసం కోసం మలేషియా కంపెనీలో అధ్యయనం చేశారు.

**పత్తి రైతులకు వాట్స్యాప్ సేవలు: మంత్రి తుమ్మల**

పత్తి రైతులు తమ పంటను అమ్ముకోవడంలో ఎలాంటి జాప్యం జరగకుండా వాట్స్ యాప్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు తెలిపారు. దీనికి సంబంధించి శుక్రవారం ఈ యాప్ను ప్రారంభించినట్లు చెప్పారు. 8897281111 అనే వాట్స్ యాప్ నెంబరు ద్వారా రైతులు పత్తి అమ్మకం, అర్హత, తేదీ, సమయం, చెల్లింపు స్థితి, మద్దతు ధర, కొనుగోలు వివరాలు వంటి వాటిని ఇంటి వద్ద నుండి తెలుసుకోవచ్చన్నారు. పత్తిలో తేమ శాతం 8 నుండి 12 శాతం మధ్య ఉన్న వాటికి మాత్రమే మద్దతు ధర లభిస్తుందని స్పష్టం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని పత్తిని పూర్తిగా ఎండబెట్టి తేమ శాతం తక్కువగా ఉందని నిర్ధారించిన తర్వాతనే కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీలో కోవర్టుగా పనిచేసిన కౌశిక్రెడ్డి

### కెటిఆర్ను బట్టలూడదీసి కాంగ్రెస్ కార్యకర్తలు కొడతారు : ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



**హైదరాబాద్ , అక్టోబరు 25,ప్రభాత వార్త:** కాంగ్రెస్పార్టీలో కోవర్టుగా పనిచేసి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్రెడ్డి కెటిఆర్ కాళ్ళుమొక్కి గవర్నర్ పదవి తెచ్చుకొన్నాడని గవర్నర్ తిరస్కరిస్తే మహిళా అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లు తిట్టాడని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆరోపించారు, గాంధీభవన్లో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ కెటిఆర్ ఆదిలాబాద్ సభలో కాంగ్రెస్ నాయకుల గురించి లుచ్ఛాగాళ్ళని మాట్లాడినావు నీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే గుడ్డలు వూడదీసి కొడుతాం అని అయన హెచ్చరించారు. కౌశిక్రెడ్డి నువ్వు మోసం చేసి ప్రతిఒక్కరి రూపాయలు తిరిగి ఇప్పిస్తానని వెంకట్ శపథంచేశారు. ప్రజాప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మేలు గురించి కెటిఆర్ చర్చకు రావాలని వెంకట్ ఆహ్వానించారు. హుజురాబాద్లో డబుల్బెడ్రూమ్ ఇళ్ళు ఇప్పిస్తానని సర్పంచ్ కుటుంబంలో ఉద్యోగం ఇప్పిస్తానని 20లక్షల రూపాయలు తీసుకొన్నావని ఒక రిటైర్డు ఉద్యోగి మోసం చేశావని బిజిగిరు షరీఫ్లో వీణవంకలో ఇలా ఎన్నో చోట్ల లక్షలాది డబ్బులు తీసుకొన్నావని ఆయన ఆరోపించారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత గుస్సాడి కనకరాజు కన్నుమూత

### సిఎం రేవంత్రెడ్డి, మంత్రి సీతక్క సంతాపం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 25:** ప్రముఖ గుస్సాడీ నృత్య కళాకారుడు,పద్మశ్రీ అవార్డు గ్రహీత గుస్సాడీ కనకరాజు శుక్రవారం తన స్వగ్రామం మర్లవాయిలో కన్నుమూశారు. కొన్నాళ్లుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న కనకరాజు... శుక్రవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. గోండు కుటుంబంలో జన్మించి, తమ ప్రత్యేక గిరిజన నృత్యరూపం అయిన గుస్సాడీ అంతరించి పోకూడదనే లక్ష్యంగా, గుస్సాడీనే తన ఇంటి పేరుగా మార్చుకొని వేలాది మందికి ఆయన గుస్సాడీ నృత్యాన్ని నేర్పించారు. గుస్సాడీ నృత్యాన్ని జాతీయ,అంతర్జాతీయ వేదికల మీదికి ఎక్కించి, తమ కళను ఎల్లలు దాటించారు. కళారంగంలో ఆయన చేసిన విశిష్ట సేవలకుగాని భారత ప్రభుత్వం కనకరాజును 2021లో పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. కాగా,శనివారం ఆయన స్వగ్రామం ఆదిలాబాద్ లోని మర్లవాయిలో జరుగుతాయని కుటుంబ సభ్యులు ప్రకటించారు.

**సిఎం రేవంత్రెడ్డి సంతాపం**

గుస్సాడీ నృత్య కళకారుడు పద్మశ్రీ గుస్సాడీ కనకరాజు మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన మరణం తీరని లోటని సిఎం విచారం వ్యక్తం చేశారు. కనకరాజు మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కనకరాజు కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గుస్సాడీ కనకరాజు మృతి పట్ల పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క తీవ్ర సంతాపం వ్యక్త పరిచారు. కనకరాజు మృతితో గుస్సాడీ ఒక పెద్ద దిక్కును కోల్పోయిందని, గుస్సాడీ నృత్యానికి జాతీయ,అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన విలక్షణమైన కళకారుడుగా కనకరాజు తన పేరును సుసంపన్నం చేసుకున్నా రని అభిప్రాయపడ్డారు. కనకరాజు కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

# పేదల ఇళ్ల జోలికి వస్తే చూస్తూ ఊరుకోం

### వారికి అండగా భారతీయ జనతా పార్టీ

### కూల్చివేతలను నిరసిస్తూ బాధితులతో కలసి బిజెపి మహాధర్నా



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న కిషన్రెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 25, ప్రభాతవార్త:** పేదల ఇళ్ల జోలికి వస్తే చూస్తూ చూస్తూ ఊరుకోమని, మూసీ బాధితులకు అండగా భారతీయ జనతాపార్టీ ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్లో మూసీ పరీవాహక ప్రాంత పేదల ఇళ్ల కూల్చి వేతలను నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నానుద్దేసించి కిషన్రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి పదినెలలు గడుస్తున్నా ఏ ఒక్క ఇంటికి భూమి పూజ, శంఖుస్థాపన చేయలేదు కానీ పేదలు కష్టపడి కట్టుకున్న గూళ్లను కూల్చివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రాంతానికి వెళితే వారి కష్టాలు చూస్తూ ఉంటే గుండె తరుక్కుపోతోందని, గత రెండు నెలలుగా ఆ నిరుపేదలు భయాందోళనలతో కంటిమీద కునుకు లేకుండా, కడుపునిండా తినలేక, ఇళ్లు కూల్చి వేస్తూంటే ఏం చేయాలో దిక్కు తెలియని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో, రాష్ట్రంలో ఎక్కడైనా పేదవారికి కష్టం వస్తే ప్రధాని మోదీ ఆదేశాలతో వారికి అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. గతంలో బీఆర్ఎస్ మూసీ ప్రాంత ప్రజలను భయపెట్టిందని, అప్పుడు బీజేపీ పేద ప్రజల పక్షాన నిలబడి పేదల ఇళ్లను రక్షించామని గుర్తుచేశారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ బాటలోనే నడుస్తోందని, మూసీ పరీవాహక ప్రజలు ఎవ్వరూ ఆందోళనకు గురికావద్దని, పేదల కోసం భారతీయజనతాపార్టీ ఎప్పటికీ ఉంటుందని స్పష్టం చేశారు. పేద ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించి, మూసీ చుట్టూ రిటర్నింగ్ వాల్ కట్టి, మూసీ సుందరీకరణ చేపట్టాలని సూచించారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్రెడ్డి గారడీలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇండ్ల కూల్చివేతల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొనక తప్పదని హెచ్చరించారు. నగరంలో కొన్ని చోట్ల ఎక్కడ తమ ఇండ్లు కూల్చుతారోననే భయంతో గుండెపోటు వచ్చి మరణించిన ఘటనలు ఉన్నాయని, పేద ప్రజలు ఎవ్వరూ భయపడొద్దని, పేద ప్రజల కోసం కాపలాగా బీజేపీ అన్ని రకాలుగా అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ఒకప్పుడు హైదరాబాద్కు మంచినీటిని అందించిన మూసీ నేడు విష రసాయనాలతో నిండిపోయిందని గుర్తు చేశారు.

# జిఓ 317 సమస్యను వెంటనే పరిష్కరించండి

### సిఎస్ శాంతికుమారికి ఉద్యోగుల జెఎసి విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న జీఓ నం.317 సమస్యను వెంటనే పరిష్కరించాలని టీ ఉద్యోగుల జేఎసి సీఎస్ శాంతికుమారికి విజ్ఞప్తి చేసింది. 317 జీఓలో స్థానికత డిమాండ్ను పరిగణనలోనికి తీసుకోవాలని కోరింది. ఈమేరకు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై శుక్రవారం లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు సీఎస్ శాంతికుమారిని కలిసి పలు విషయాలను చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు ఎదుర్కొంటున్న 317 సమస్యపై క్యాబినెట్ సబ్ కమిటీ వేయడం సకాలంలోనే కమిటీ నివేదిక ఇవ్వడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 317 జీఓతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ జీఓకు సంబంధించి ఏ ఒక్క ఉద్యోగికీ ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. దీంతో పాటు స్థానికతను కూడా పరిగణనలోనికి తీసుకోవాలనీ, కేబినెట్ భేటీలో తాము పేర్కొన్న అంశాలను చర్చించేలా చూడాలని సీఎస్కు విజ్ఞప్తి చేశారు.

# ఎసిబికి చిక్కిన మున్సిపల్ ఎఇ, వర్క్ఇన్స్పెక్టర్

### రూ.50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎఇ

**ఘట్కేసర్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** వినాయకనిమజ్జనం క్రేన్ల బిల్లు మంజూరు కోసం ఓకాంట్రాక్టర్ నుంచి రూ.50 వేలు లంచం తీసుకుంటూ శుక్రవారం ఘట్కేసర్ మున్సిపల్ ఇంచార్జ్ ఏఈ ఏసీబీకి చిక్కారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో ఏఈగా విధులు నిర్వహిస్తున్న మంగురపు రాజశేఖర్ ఘట్కేసర్ మున్సిపల్ ఇంచార్జ్ ఏఈగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఘట్కేసర్కు చెందిన ఓలైసెన్స్కాంట్రాక్టర్ నుంచి తన నివాసంలో రూ.50 లంఛం తీసుకుంటుండగా అవినీతి నిరోధకశాఖ అధికారులకు పట్టుబడ్డారు. ఏసీబీ రంగారెడ్డి రేంజ్ డిఎస్పీ ఆనంద్కుమార్ ఆధ్వర్యంలో అధికారులు దాడి చేసి డబ్బులు తీసుకున్న ఏఈని రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. బోడుప్పల్ పట్టుబడ్డ ఏఈ రాజశేఖర్ను ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయానికి తరలించి సోదాలు జరిపి విచారణ నిర్వహించారు. గత నెలలో ఎదులాబాద్ లక్ష్మినారాయణచెరువు చెరువు కట్టపై జరిగిన వినాయక నిమజ్జనం సందర్భంగా రాచకొండ పోలీసు అధికారుల సూచన మేరకు ఘట్కేసర్ మున్సిపల్ అధికారులు 3 క్రేన్లను ఏర్పాటు చేశారు. క్రేన్ల ఏర్పాటుకు అధికారులు టెండర్లు పిలువగా ఘట్కేసర్ ఇడబ్ల్యుఎస్కాలనీకి చెందిన కాంట్రాక్టర్ మున్సిపల్ టెండర్ను దక్కించుకోవడంతో చెరువుకట్టపై 3 క్రేన్లు అందుబాటులో ఉండే పనిని ఇంజనీరింగ్ అధికారులు అతనికి అప్పగించారు. నిమజ్జనంలో క్రేన్లను ఏర్పాటు చేసినందుకు కాంట్రాక్టర్ మున్సిపల్ నుంచి రూ.10 లక్షల వరకు బిల్లు రావాలని బిల్లు మంజూరు కోసం మెజర్మెంట్బిల్లు (ఎంబీ) చేయాలని ఘట్కేసర్ మున్సిపల్ వర్క్ఇన్స్పెక్టర్ (ఔట్సోర్సింగ్) మేదె సన్నీని కలిశారు. కాంట్రాక్టర్ బిల్లు కోసం ఘట్కేసర్ ఇంచార్జ్ ఏఈగా ఉన్న బోడుప్పల్ ఎంసీ ఏఈ రాజశేఖర్ను కలిసి మాట్లాడగా ఏఈ రూ.1.50 లక్షలు లంచం డిమాండ్ చేయగా రూ.70 వేలు ఇస్తామని ఒప్పుకున్నాడు. రూ.35 వేల చొప్పున రెండుసార్లు డబ్బులు ఇస్తానని కాంట్రాక్టర్ చెప్పగా అందుకు ఏఈ మొదటగా రూ.50 వేలు చెల్లించాలని చెప్పారు. దీంతో కాంట్రాక్టర్ అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచన మేరకు కాంట్రాక్టర్ లంఛం డబ్బులు ఇచ్చేందుకు శుక్రవారం మధ్యాహ్నం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లగా ఇక్కడ వద్దు తన ఇంటికి రావాలని చెప్పడంతో కాంట్రాక్టర్ ఏఈ నివాసానికి వెళ్లి రూ.50 వేలు లంఛం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు.

# నూతన ఉపాధ్యాయుల నియామకపు తేదీ, వేతనాల చెల్లింపుపై స్పష్టత ఇవ్వాలి

### పాఠశాల విద్య డైరెక్టర్కు టిఎస్యుటిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** డీఎస్సీ–2023 ద్వారా నూతనంగా నియమితులైన ఉపాధ్యాయుల నియామకపు తేదితోపాటు.. వేతనాల చెల్లింపుపై స్పష్టత ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు పాఠశాల విద్య డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. డీఎస్సీ–2023 ద్వారా నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకి అక్టోబర్ 9న నియామక పత్రాలు ఇచ్చారని గుర్తు చేశారు. ఆ సందర్భంగా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి అక్టోబర్ 10వ తేది నుంచి వేతనాలు చెల్లిస్తామని ప్రకటించారు. ఉపాధ్యాయులను అక్టోబర్ 10, 11 తేదిల్లో డీఈవో కార్యాలయాల్లో రిపోర్ట్ చేయమన్నారని.. అక్టోబర్ 15న కౌన్సెలింగ్ నిర్వహించి పాఠశాలలను కేటాయిస్తూ పోస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చారని తెలిపారు. ఆ ఉత్తర్వుల్లో అక్టోబర్ 10వ తేదిన విధుల్లో చేరినట్టు పేర్కొన్నారని కానీ ఉపాధ్యాయులు పాఠశాల లేదా ఎంఆర్సీలో రిపోర్టు చేసిన తేదిని అంటే అక్టోబర్ 16 లేదా ఆ మరుసటి రోజును మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని కొందరు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు అంటున్నారని తెలిపారు.

# మూసీ సుందరీకరణ వద్దు.. విద్యావిధానం ముద్దు

### లక్షమంది విద్యార్థులతో సిఎం రేవంత్రెడ్డి ఇంటిని ముట్టడిస్తాం: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (మెహిదీపట్నం), అక్టోబరు 25, ప్రభాతవార్త :** అభివృద్ధి ముసుగుతో కమీషన్లు దండుకోవడానికి మూసీ సుందరీకరణ చేపడు తున్నారని మాజీ రాజ్యసభ సభ్యులు, జాతీ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మూసీ సుందరీకరణ వద్దు.. రాష్ట్రంలో నూతన విద్యావిధానం తేవడంతో పాటు ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



సంక్షేమభవన్ ముందు విద్యార్థులతో కలిసి ధర్నా చేస్తున్న ఆర్. కృష్ణయ్య.

16 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించడంతో పాటు స్కాలర్షిప్లు పెంచాలని డిమాండ్ చేస్తూ బి.సి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామక్రిష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం సంక్షేమభవన్ ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాలో విద్యార్థులు పెద్ద సంఖ్యల పాల్గొని రాజకీయ నేతలు, ఉద్యోగుల జీతాలు పెంచుతారా...మా స్కాలర్షిప్లు పెంచరా అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కార్యక్రమంలో ఆర్. కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ...పెరిగిన ధరల ప్రకారం 16 లక్షల మంది కాలేజీ విద్యార్థుల స్కాలర్షిప్లను 5500 నుంచి 20వేలకు పెంచడంతో పాటు విద్యార్థులకు పెండింగ్లో ఉన్నటువంటి 4వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటలో విద్యార్థులకు సంవత్సరానికి రూ.20వేలు, రూ.15వేలు చెల్లిస్తున్నారని గుర్తు చేశారు. 12 సంవత్సరాల క్రితం ఆనాటి ధరల ప్రకారం నిర్ణయించిన స్కాలర్షిప్లు నేటికి కొనసాగిస్తున్నారని, అవి ఏమూలకు సరిపోవడం లేదన్నారు. ప్రభుత్వం ఇస్తున్న 5500లతో నాసిరకం ఆహారం తింటూ విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు.

**విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు: వేముల రామకృష్ణ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని, విద్యార్థులతో గోక్కుంటే ప్రభుత్వ పథనం తథ్యమని బి.సి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ హెచ్చరించారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద ప్రజల పిల్లలు చదువుకోవడానికి డబ్బులు ఇవ్వలేని చేతగాని ప్రభుత్వం ఉంటే ఎంత, లేకుంటే ఎంతా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్నటువంటి 4వేల కోట్ల ఫీజు బకాయిలను చెల్లించలేని ప్రభుత్వం మూసీ సుందరీకరణ కోసం లక్షా 50వేల కోట్లు ఎక్కడినుంచి తీసుకొస్తారని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు బకాయిలను చెల్లించకుంటే లక్ష మంది విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# అటవీ సిబ్బందిపై పోడుదారుల దాడి!

### బేస్ క్యాంపు సిబ్బందికి గాయాలు

**భూపాలపల్లి రూరల్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** భూపాలపల్లి మండలంలోని ఆముదాలపల్లి, పెద్దాపూర్ గ్రామాల మధ్యలో అటవీ భూములను పోడు కోసం మూడు ట్రాక్టర్లతో చదను చేస్తున్న పనులను అడ్డుకనేందుకు వెళ్లిన అడవి సిబ్బంది ఒకరిపై పోడుదారులు దాడికి పాల్పడిన ఘటన గురువారం అర్ధరాత్రి జరిగింది. పోడుదారులు కర్రలతో దాడి చేయగా చెల్పూర్ అటవీ రేంజి పరిధిలోని బేస్కాంప్ సిబ్బంది జె.సురేష్ తలకు బలమైన గాయం తగలడంతో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చెల్పూర్ ఇంచార్జ్ అడవి రేంజ్ అధికారి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం రాత్రిపూట మూడు డోజర్ ట్రక్టర్లతో ఆముదాలపల్లి పెద్దాపూర్ గ్రామాల మధ్యలో అటవీ భూములను పోడు కోసం చదను పనులు చేస్తున్నట్లు తమకు సమాచారం అందించి దీంతో వెంటనే భూపాలపల్లి చిలుకూరు అడివి రేంజర్ సిబ్బంది కలిసి పోడుదారులు చదను చేస్తున్న ప్రాంతానికి వెళ్లి పనులు అడ్డుకుంటున్న క్రమంలోనే..డాక్టర్లు తీసుకొని వారు తప్పించుకునేందుకు ప్రయత్నం చేయడంతో అటవీ సిబ్బంది మొదటగా రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు.

# ఐఎఎస్ అధికారి అమోయ్కుమార్ను మూడోరోజు ఇడి విచారణ

### భూదాన్ భూముల బదలాయింపు..

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా నాగారం పరిధిలో గల 42 ఎకరాల విలువైన భూదాన్ భూములను రైతుల నుంచి బలవంతంగా తీసు కుని ఇతరులకు బదలాయించడంపై సీనియర్ ఐఎఎస్ అధికారి అమోయ్ కుమార్ను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వ రుసగా మూడవ రోజు కూ డా సుధీర్ఘంగా విచారించారు. బుధ, గురువారాల్లో బషీర్బాగ్లోని ఈడీ కార్యాలయంలో ఆ విభాగం అధికారులు ఆయనను 17 గంటల పాటు విచారించగా శుక్రవా రం నాడు తొమ్మిది గంటలకు పైగా విచారించారు. ఉదయం ఆరు గంటలకే ఈడీ కార్యాలయానికి తన న్యాయ వాదితో కలిసి వచ్చిన అమోయ్ కుమార్ను ఈడీ అధి కారులు తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ప్రశ్నించారు. మధ్యన గంట సేపు భోజన విరామం ఇచ్చారు. నాగారంలోని వందల కోట్ల రూపాయ ల విలువైన భూదాన్ భూములను ఎవరి ప్రమేయంతో ప్రైవేటు వ్యక్తులకు బదలా యించారు...? దీని వెనుక వున్న రాజకీయ నేతలు ఎవరు...? అప్పట్లో ఎవరైనా మీపైన ఒత్తిడి తె చ్చారా...? తెచ్చి వుంటే ఆ ఒత్తిడి ఎలాంటిది...? ఒత్తిడి తెచ్చిన వారు ఎవరు...? ఏ స్థాయి వ్యక్తి...? అని ఈడీ అధికారులు అమోయ్ కుమార్ను ప్రశ్నించారని తెలిసింది.

విచారణలో భాగంగా ఈడీ అధికారులు అమోయ్ కుమార్ను తమ కారులో ఇబ్రహీంపట్నం సమీపంలోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాల యానికి తీసుకువెళ్లి అక్కడ కొంతసేపు విచారణ జరిపారు. ఆ సమయంలో అక్కడి రికార్డులను ఆయన సమక్షంలో పరిశీలించడంతో పాటు అక్కడి సిబ్బందిని కూడా విచారించా రని తెలిసింది. ఇదే సమయంలో అమోయ్ కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్గా వున్న సమయంలో కార్యాలయంలో కీలక విభాగాల్లో పనిచేసిన అధికారుల ను కూడా విచారించారని తెలిసింది. విచారణ సందర్భంగా అమోయ్ కుమార్ వాంగ్మూలాన్ని ఈడీ అధికారులు నమోదు చేశారు. ఈ కేసులో ఎప్పుడు విచారణకు పి లిచినా హాజరు కావాలని ఈడీ అధికారులు అమోయ్ కుమార్ను ఆదేశించారు.

**తట్టి అన్నారం, మధురానగర్ కాలనీల సంక్షేమ సంఘాల నేతల ఫిర్యాదుపై ఇడి విచారణ**

ఇదిలావుండగా నాగారంలో విలువైన 42 ఎకరాల భూదాన్ భూములను ప్రైవేటు వ్యక్తులకు బదలాయించిన వైనంపై ఐఎఎస్ అధికారి అమోయ్ కుమార్ను ఓవైపు ఈడీ అధికారులు విచారిస్తున్న తరుణంలోనే ఇదే ప్రాంతంలోని తట్టి అన్నారం, మధురా నగర్ కాలనీల సంక్షేమ సంఘాల నేతలు ఈడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో మధురా నగర్లో 104 ఎకరాల భూమిని ప్లాట్లు వేయగా తాము వాటిని కొనుగోలు చేశామని తెలిపారు. అయితే దీని తరువాత అమోయ్కుమార్ రంగారెడ్డి జిల్లాకు కలెక్టర్గా వచ్చాక ధరణి పోర్టర్లో రికార్డులను తారుమారు చేసి తాము డబ్బులు చెల్లించిన ప్లాట్లను ఇతరులకు అన్యాయంగా కట్టబెట్టారని వారు తమ ఫిర్యాదులో తెలిపారు.

# 28న ఎఎన్ఆర్ అవార్డు వేడుక

లెజెండరీ అక్కినేని నాగేశ్వర రావు శత జయంతి గత నెల (సెప్టెంబర్ 20)న అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం ఎఎన్ఆర్ స్మారక ప్రత్యేక పోస్టర్ స్టాంప్‌ను విడుదల చేసింది. అక్కినేని కుటుంబం, అనేకమంది గౌరవనాయ అతిథులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో లెజెండరీ ఎఎన్ఆర్ గురించి తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. ఎఎన్ఆర్ లెగసీకి తగిన ట్రిబ్యూగా, ఇండియన్ సినిమాకి చేసిన అసాధారణ సేవలకు గుర్తింపుగా పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత చిరంజీవికిప్రతిష్టాత్మక ఎఎన్ఆర్ అవార్డును ప్రదానం చేయనున్నట్లు అక్కినేని కుటుంబం ప్రకటించింది. ఈ నెల 28వ తేదీన జరగనున్న ఈ అవార్డు ప్రధానోత్సవానికి సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు హాజరు కానున్నారు. ఎఎన్ఆర్ అవార్డు వేడుకకు ఆహ్వానించేందుకు నాగార్జున లాంఛనంగా చిరంజీవిని కలిశారు. పద్మ విభూషణ్‌ను అందుకున్న రెండవ తెలుగు వ్యక్తి చిరంజీవి, 2011లో ఎఎన్ఆర్‌గారే తొలిసారిగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును ఇండియన్ సినిమా డోయన్, పద్మ విభూషణ్ అమితాబ్‌బచ్చన్, చిరంజీవికి అందజేయనున్నారు. 'మా నాన్న ఎన్ఆర్ శత జయంతి వేడుకలు జరుపుకుంటున్న ఈ సంవత్సరం చాలా ప్రత్యేకమైనది. ఈ మైలురాయికి గుర్తుగా ఎఎన్ఆర్ అవార్డ్సు 2024కి అమితాబ్ బచ్చన్, చిరంజీవిని ఆహ్వానించడం ఆనందంగా వుంది. ఈ అవార్డు ఫంక్షన్‌ను మరుపురానిదిగా చేద్దాం! అని నాగార్జున తన ఎక్స్ అకౌంట్‌లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా కొన్ని డిలైట్‌ఫుల్ ఫొటో లేని సోషల్ మీడియాలో షేర్ చేశారు. నాగార్జున, చిరంజీవిని, ఒకే ఫ్రేంలో చూడడం అభిమానులకు స్పెషల్ ట్రీట్‌గా నిలిచింది. నాగార్జున, చిరంజీవి, అమితాబ్ బచ్చన్, పలువురు ప్రముఖులు పాల్గొనే ఈ ఈవెంట్ విజువల్ ఫీస్ట్‌గా వుండబోతోంది. ఎఎన్ఆర్ అవార్డు గతంలో పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత దేవానంద్, పద్మశ్రీ అవార్డు గ్రహీత షబనా అజ్మీ, అంజలీదేవి, డాక్టర్ వైజయంతి మాల బాలి, భారతరత్న అవార్డు గ్రహీత లతా మంగేష్కర్, పద్మశ్రీ అవార్డుగ్రహీత డాక్టర్ కె. బాల చందర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎస్.ఎస్. రాజ మౌళి, పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీదేవి బి కపూర్, పద్మశ్రీ అవార్డు గ్రహీతరేఖలాంటి దిగ్గజాలకు అందించారు. ఎఎన్ఆర్ గ్రేట్ లెగసీ, ఇండియన్ సినిమాపై ఆయన చెరగని ముద్రని సెలబ్రేట్ చేసుకునే ఈ వేడుక మరుపురాని చారిత్రాత్మక ఘట్టంగా వుండబోతోంది.



# 'కంగువ్వ ప్రెస్ మీట్

## స్టార్ హీరో సూర్య

స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ . ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశాపటానీ బాబీడియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ్వ సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్‌పై కేఈజ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను నైజాం ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు. 'కంగువ్వ సినిమా నవంబర్ 14న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రిక్ రిలీజ్‌కు వస్తోంది. హైదరాబాద్‌లో ఈ సినిమా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైటర్ రాకేందు మౌళి మాట్లాడుతూ, 'కంగువ్వ సినిమాకు మాటలు,పాటలు రాశాను. ఫస్ట్ టైమ్ దేవిశ్రీ ప్రసాద్‌తో, డైరెక్టర్ శివతో వర్క్ చేయడం హ్యాపీగా వుంది. జ్ఞానవేల్‌తో, సూర్యతో ఎప్పటి నుంచో వర్క్ చేస్తున్నాను. కంగువను థియేటర్స్‌లో చూసేందుకు మీతో పాటు నేను వెయిట్ చేస్తున్నానని అన్నారు. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ నుంచి శశి మాట్లాడుతూ, 'కంగువ్వ సినిమాను నైజాంలో ఏరియాలో మా మైత్రీ ద్వారా రిలీజ్ చేయడం హ్యాపీగా వుంది. సూర్య అభిమానుల కోసం ఏర్లీ మార్నింగ్‌షోస్ వేయడానికి ట్రై చేస్తున్నాం. మా తెలుగు ప్రేక్షకులు ఎక్కువగా ఆదరించే స్టార్స్‌లో సూర్య ఒకరు. కంగువ సీన్స్ కొన్ని చూశాను. అద్భుతంగా ఉన్నాయి. ప్రొడ్యూసర్ జ్ఞానవేల్ రాజాకి ఉన్న బెస్ట్ 'కంగువ్వలో కనిపిస్తోంది. ఈ సినిమాను పెద్ద హిట్ చేస్తారని కోరుకుంటున్నానని అన్నారు.

దర్శకుడు శివ మాట్లాడుతూ– అందరికీ నమస్కారం. చాలా రోజుల తర్వాత హైదరాబాద్ వచ్చారు. 'కంగువ్వ సినిమా ఎంతో ఫ్యాషన్‌తో సూర్య లాంటి ఎక్స్‌ట్రార్డినరీ హీరోతో కలిసి రూపొందించాను. ఒక పీరియాడిక్ మూవీ చేయాలనే ఆలోచన కంగువ స్క్రిప్ట్ బిగిన్ చేశాం. వెయ్యేళ్ల కిందట ఆదిమానవుల టైమ్ నుంచి ఐదు తెగల మధ్య పోరాటాన్ని నేపథ్యంగా ఎంచుకుని స్క్రిప్ట్ తయారు చేశాం. ఈ కథను ఒక హ్యూజ్ బ్యాక్ డ్రాప్‌లో, భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో తెరకెక్కించాం. ఎంతో ప్రిపరేషన్, ఫ్యాషన్‌తో మూవీ చేశాం. ప్రొడ్యూసర్ జ్ఞానవేల్ సపోర్ట్ వల్లే కంగువ చేయగలిగాం. నవంబర్ 14న థియేటర్స్‌లోకి వస్తున్నాం. మీ అందరికీ 'కంగువ్వ తప్పకుండా నచ్చుతుంది. మా సినిమాకు మీ అందరి సపోర్ట్ దక్కుతుందని ఆశిస్తున్నానని అన్నారు. ప్రొడ్యూసర్ కేఈ జ్ఞానవేల్ రాజా మాట్లాడుతూ, 'కంగువ్వ ఈవెంట్‌కు వచ్చినందుకు సూర్య ఫ్యాన్స్ అందరికీ థాంక్స్. ఈ సినిమా కోసం టీమ్ అంతా ఎంతో ఫ్యాషనేట్‌గా హార్డ్ వర్క్ చేశారు. నవంబర్ 14న 'కంగువ్వ మీ అందరినీ ఎంటర్‌టైన్ చేసేందుకు వస్తోంది. మా టీమ్‌కు హండ్రెడ్ పర్సెంట్ నమ్మకం ఉంది. సినిమా గొప్ప విజయాన్ని అందుకుంటుంది. తప్పకుండా మూవీ మీ అందరికీ నచ్చుతుంది. నవంబర్ 14న థియేటర్స్‌లో మనమంతా కలుద్దాం అన్నారు. హీరో సూర్య మాట్లాడుతూ, 'కంగువ్వ ఈవెంట్‌కు వచ్చిన నా అభిమానులకు, పాత్రికేయులకు ఇతర మీడియా మిత్రులకు అందరికీ థాంక్స్. 'కంగువ్వను రిలీజ్ చేస్తున్న మైత్రీ వారికి అసోసియేట్ అయిన మూవీ యూవీ సంస్థకు అందరికీ థాంక్స్. మనమంతా ఒక్కటే. నాపై మీరు చూపిస్తున్న ప్రేమకు కళ్లు చెమ్మగిల్లుతున్నాయి. నాపై చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతగా మీకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలనే 'కంగువ్వ లాంటి గొప్ప సినిమా చేశాను. అందుకే రెండున్నరేళ్ల టైమ్ తీసుకుని స్క్రీన్ మీద చూడని ఒక అరుదైన మూవీని చేశాం. దర్శకుడు శివ వల్లే ఇది సాధ్యమైంది. ఆయన ఎంతో ఫ్యాషన్‌తో 'కంగువ్వను తెరకెక్కించారు. నా ఫ్రెండ్ రాక్‌స్టార్ దేవికి నా సినిమాటోగ్రాఫర్ వెట్రికి థాంక్స్. కంగువలాంటి సినిమాలు చేసేందుకు దర్శకుడు రాజమౌళి స్ఫూర్తి నిచ్చారు. నవంబర్ 14న మన స్పెషల్ ఫిల్మ్ 'కంగువ్వ చూసేందుకు థియేటర్‌లోకి వెళ్లండని అన్నారు. నటీనటులు: సూర్య, దిశాపటాని, యోగిబాబు, బాబీడియోల్ తదితరులు.



# 'మట్కా' సెకండ్ సింగిల్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ మట్కా నవంబర్ 14న థియేటర్లలోకి రానుంది. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మించిన ఈ మూవీ టాజర్, ఫస్ట్ సింగిల్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. జివి ప్రకాష్ కుమార్ అందిస్తున్న మ్యూజిక్ మట్కాకి వన్ అఫ్ ది మేజర్ హైలెట్. తాజాగా విడుదల చేసిన సెకండ్ సింగిల్ తస్సాదియ్యా దీనికి నిదర్శనం. ఇప్పటికే ఫస్ట్ సింగిల్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. రెట్రో బీట్స్, పవర్ ఫుల్ కంపోజిషన్‌తో వచ్చిన సెకండ్ సింగిల్ తస్సాదియ్యా ఇన్స్టంట్ హిట్ అలరించింది. భాస్కరభట్ల రాసిన లిరిక్స్ వింటేజ్ టైమ్స్‌లో లైఫ్ ఎసెన్స్‌ని ప్రజెంట్ చేస్తోంది. మనో లైవ్లీ వోకల్స్ పదాలకు జీవం పోశాయి. రో విన్సెంట్ ఇఎల్ ఎఫ్ఇ కోయిర్ మరింత ఇంపాక్ట్‌ని పెంచింది. వరుణ్ తేజ్ ఈ పాటలో ఎనర్జిటిక్‌గా కనిపించారు. స్వాట్–ఆన్ స్టైలింగ్‌తో అదరగొట్టారు. వరుణ్ తేజ్ డ్యాన్స్ మూమెంట్స్ కన్నులవిందుగా ఉన్నాయి. నోస్టాల్జియా అండ్ రిఫ్రెష్ వైబ్‌తో పాట అదిరిపోయింది. ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహీ హీరోయిన్లుగా నటిస్తున్నారు. నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి.రవి శంకర్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఎ కిషోర్ కుమార్ డివోపిగా పని చేస్తున్నారు. తారాగణం: వరుణ్ తేజ్, నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి, నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి రవి శంకర్, తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణకుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, బ్యానర్లు: వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: జివి ప్రకాష్‌కుమార్, డివోపి: ఎ కిషోర్ కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, సిఇఒ: ఇవివి సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్కే జానా,ప్రశాంత్ మండవ, సాగర్,



కాస్ట్యూమ్స్: కిలారి లక్ష్మి, పిఆర్‌వో: వంశీ–శేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.

# కన్నప్ప టీం ద్వాదశ జ్యోతిర్లింగాల సందర్శనం

ప్రముఖ నటుడు మోహన్ బాబు, విష్ణు మంచు, దర్శకుడు ముఖేష్ కుమార్, నటుడు అర్పిత్ రంకాతో కలిసి కేదార్‌నాథ్, బద్రీనాథ్ రిషికేశ్‌లో ఆధ్యాత్మిక తీర్థయాత్రకు బయలుదేరారు. ఈ బృందం దైవిక ఆశీర్వాదం కోసం ఈ పవిత్రయాత్రను చేపట్టింది. పన్నెండు జ్యోతిర్లింగాలలో ఒకటైన కేదార్‌నాథ్‌ను కన్నప్ప టీం సందర్శించింది. ఆపై బద్రీనాథ్‌లో ప్రార్థనలు కూడా చేశారు. రిషికేశ్ సందర్శనతో వారి ప్రయాణం ముగిసింది. అనంతరం విష్ణు మంచు మాట్లాడుతూ.. 'కేదార్‌నాథ్, బద్రీనాథ్, రిషికేష్‌కు రావటం ఆనందంగా ఉంది. పరమశివుడి పరమ భక్తుడి కథగా కన్నప్ప చిత్రం విడుదలకు ముందే మొత్తం 12 జ్యోతిర్లింగాలను సందర్శించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. మా ఎపిక్ యాక్షన్ చిత్రం విడుదల కోసం మేము ఎదురు చూస్తున్నాము' అని అన్నారు. విష్ణు మంచు కన్నప్ప ఫస్ట్ లుక్, టీజర్ అభిమానులలో ఉత్సాహాన్ని నింపిన సంగతి తెలిసిందే. ది లార్డ్ ఆఫ్ ది రింగ్స్ వంటి ఇతిహాసాల స్ఫూర్తితో, ప్రముఖ హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ షెల్డన్ చౌ చేత న్యూజిలాండ్‌లోని సుందరమైన ప్రకృతి దృశ్యాలలో చిత్రీకరించబడిన ఈ చిత్రం విజువల్ వండర్‌గా రాబోతోంది. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, శరత్ కుమార్‌తో సహా భారీ తారాగణం ఉంది. కథానాయకుడిగా నటిస్తున్న విష్ణు మంచు ఈ చిత్రాన్ని భక్తి, శౌర్యం, ఆధ్యాత్మిక అన్వేషణతో కూడిన ప్రయాణంగా అభివర్ణించారు.



# 'క' సినిమా ట్రైలర్ రిలీజ్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా 'క' ట్రైలర్ రిలీజైంది. ఈ ట్రైలర్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్‌డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో 'క' సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 31న దీపావళి పండుగ సందర్భంగా తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. 'క' సినిమా ట్రైలర్ చుట్టూ కొండల మధ్య ఉన్న కృష్ణగిరి అనే అందమైన ఊరిలో పోస్ట్ మ్యాన్‌గా పని చేస్తుంటాడు అభినయ వాసుదేవ్. మధ్యాహ్నామే చీకటి పడే ఆ ఊరు భౌగోళికంగా ఎంతో ప్రత్యేకం. అక్కడ సత్యభామ అనే అందమైన అమ్మాయితో ప్రేమలో పడతాడు వాసుదేవ్. ఉత్తరాలు పంచే క్రమంలో 1979 ఏప్రిల్ 22న అభిషేక్ పేరుతో వచ్చిన ఉత్తరం వాసుదేవ్ జీవితాన్ని మలుపు తిప్పుతుంది. ఆ ఉత్తరంలో ఏముందో చెప్పమంటూ ఓ ముసుగు వ్యక్తి వాసుదేవ్‌ను బెదిరిస్తాడు. ఆ ఉత్తరంలో ఏముంది? వాసుదేవ్‌ను ఆ ముసుగు వ్యక్తి, అతని గ్యాంగ్ ఎందుకు వెంటాడుతున్నారు? అనే అంశాలు ఆసక్తిని కలిగించాయి. ట్రైలర్ చివరిలో జాతర మొదలుపెడదామా అంటూ ముసుగు వ్యక్తిగా వాసుదేవ్ రావడం సర్‌ప్రైజ్ ట్విస్ట్ ఇచ్చింది.



# 'సీత పయనం' షూటింగ్ షురూ




ఫామ్‌కు, ఫేమ్‌కు నిలయం సినిమా. అందుకే ఈ రంగుల ప్రపంచంలో రాణించాలని చాలామంది ఆశ పడుతుంటారు. ఇందులో లోతు తెలిసేది దిగిన తరువాతనే. కొందరు సక్సెస్ అవుతారు. మరికొందరు అందుకోసం మొక్కవోని ప్రయత్నం చేస్తూనే ఉంటారు. అలాంటి వారిలో నటి ఐశ్వర్య అర్జున్ ఒకరని చెప్పవచ్చు. ఈమె యాక్షన్ కింగ్ అర్జున్ వారసురాలు అన్న విషయం ప్రత్యేకంగా చెపాల్సిన అవసరం ఉండదు. ఆయన పెద్ద కూతురు అయిన ఐశ్వర్య అర్జున్‌కు కథానాయకిగా రాణించాలన్న ఆశచాలానే ఉంది. అలా గత 10ఏళ్ల క్రితమే నటుడు విశాల్‌కు జంటగా 'పట్టత్తుయానై' చిత్రం ద్వారా కథానాయకిగా ఎంట్రీ ఇచ్చారు. అయితే, ఆ చిత్రం ఆశించిన విజయాన్ని సాధించలేదు. అందువల్ల మరో అవకాశం రాలేదు. దీంతో నటుడు అర్జున్ తన కూతురి డ్రీమ్‌ను నిజం చేయటానికి తనే మెగాఫోన్ పట్టి 'సొల్లిడవా' అనే చిత్రాన్ని తెరకెక్కించారు. అయితే ఆయన ప్రయత్నం సఫలం కాలేదు. ఆ తరువాత తెలుగులో కూతురిని కథానాయకిగా పరిచయం చేయాలని ప్రయత్నించారు. అందులో టాలీవుడ్ నటుడు 'విశ్వక్‌సేన్'ను హీరోగా ఎంపిక చేశారు. అయితే ఆయనతో విభేదాల కారణంగా ఆ చిత్రం సెట్‌పైకి వెళ్లలేదు. కాగా, ఇటీవల ఐశ్వర్య అర్జున్ నటుడు ఉమాపతి తంబిరామయ్యను ప్రేమించటంతో ఆయనతోనే ఇటీవల పెళ్లి చేశారు. అయినప్పటికీ తన కూతుర్ని హీరోయిన్‌గాసక్సెస్ చేయటానికి తాజాగా మరోసారి ప్రయత్నంచేస్తున్నారు అర్జున్. ఈయన స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తూ ఐశ్వర్య అర్జున్‌ను హీరోయిన్‌గా 'సీత పయనం' అనేచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో కన్నడ నటుడు ఉపేంద్ర బంధువు నిరంజన్ హీరోగా నటిస్తున్నారు. ఈ చిత్ర షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఈ చిత్రం అయినా నటి ఐశ్వర్య అర్జున్‌కు మంచి రీ ఎంట్రీ అవుతుందేమో చూడాలి.

# సందేహాలపై కియారా క్లారిటీ!

ఈ సందేహాలపై కియారా క్లారిటీ ఇచ్చేసింది! తాజాగా కియారా అద్వానీ ఇటీవల దినేష్ విజన్ కార్యాలయంలో కనిపించడం ఆసక్తికరంగా మారింది. 'మ్యూంజ్యా స్త్రీ-2 లాంటి భారీ విజయాలతో మడాక్ ఫిల్మ్స్ బాలీవుడ్‌లో సంచలన నిర్మాణ సంస్థగా మారిపోయింది. ఈ రెండు విజయాలతో కంటెంట్ బెస్ట్ చిత్రాలు నిర్మించడంలో మడాక్ యూనిక్ సంస్థగా హైలైట్ అయింది. దీంతో ఇప్పుడు హీరోయిన్ల అందరి చూపు ఆ సంస్థపైనే పడింది. సదరు నిర్మాణ సంస్థలో ఛాన్స్ వస్తే ముందుకు ఎస్ చెప్పిన తర్వాతే స్టోరీ వినాలని డిసైడ్ అయిపోతున్నారు. తాజాగా కియారా అద్వానీ ఇటీవల దినేష్ విజన్ కార్యాలయంలో కనిపించడం ఆసక్తి కరంగా మారింది. 1.56% చైనా, జపాన్, రష్యాలోనూ పుష్ప–2! దీంతో ఇది ఫ్రెండ్లీ మీట్ నా? లేక ప్రాజెక్ట్ కోసం ఇలా భేటీ అయ్యారా? అన్న డిస్కషన్ నెట్టింట సాగింది. అయితే తాజాగా ఈ సందేహాలపై కియారా క్లారిటీ ఇచ్చేసింది. ఇద్దరు కలిసి ఒక ప్రాజెక్ట్ అయ్యారా? అన్న డిస్కషన్ నెట్టింట సాగింది. అయితే తాజాగా ఈ సందేహాలపై కియారా క్లారిటీ ఇచ్చేసింది. ఇద్దరు కలిసి ఒక ప్రాజెక్ట్ చేయాలనుకుంటున్నట్లు తెలిసింది. ఒక కొత్త ఫాంటసీ సినిమా కోసం ఇద్దరి మధ్య చర్చలు జరిగినట్లు స్పష్టం చేసింది. అయితే ఇది సూపర్ నేచురల్ యూనివర్స్‌లో భాగం కాదని సహకార ప్రాజెక్ట్ చెప్పుకొచ్చింది. 'స్త్రీ–2 రిలీజ్ కంటే ముందుగానే ఇరువురి మధ్య ఈ రకమైన చర్చలు జరుగుతున్నట్లు అంతర్గత వర్గాలు పేర్కొన్నాయి. బెయిల్ తర్వాత జానీ మాస్టర్ థాంక్స్ పోస్ట్..! ఈ చిత్రం భిన్నమైన కాన్సెప్ట్‌తో తెరకెక్కుతుంది. ఇది ఓ కొత్త ఫ్రాంచైజీకి నాంది పలికేలా ఉంటుందట. అతీంద్రియ అంశాలతో పాటు ఫాంటసీ కామెడీని మిళితం చేసిన కాన్సెప్ట్ అని సమాచారం. స్క్రిప్ట్ సహా అన్ని పనులు పూర్తిచేసి వచ్చే ఏడాది చిత్రాన్ని పట్టా లెక్కించాలని ప్లాన్ చేస్తున్నారట. దీనికి సంబంధించిన త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందంటున్నారు. ప్రస్తుతం కియారా నటిగా బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్‌తో 'గేమ్‌ఛేంజర్‌లో నటిస్తోంది. చరణ్‌తో చేస్తోన్న రెండవ చిత్రమిది. అంతకు ముందుకు వినయ విధేయ రామలో నటించింది. ఆ సినిమా ఫ్లాప్ అయింది. అయినా ఫ్లాప్‌తో సంబంధం లేకుండా శంకర్ ఆమెని తీసుకున్నాడు. అలాగే యశ్ రాజ్ రాజ్ ఫిలింస్‌లో స్పై యూనివర్స్‌లో భాగమైన 'వార్2 లోనూ కియారా నటిస్తోంది.





# చేతిరాతతో ప్రపంచ విజేతగా !

'నా రాత ఎలాగూ బాగోలేదు, నువ్వు అయినా చేతిరాతను అందంగా తీరినచదిద్దుకో' అంటూ పిల్లలతో దగ్గరుండి ప్రాక్టీసు చేయించే అమ్మల మాటలు వింటుంటాం. కానీ ఈ తల్లి మాత్రం తాను సైతం అంటూ.. స్వీయ సాధనతో ప్రపంచ చేతిరాత పోటీల్లో విజేతగా నిలిచింది. బెంగళూరుకు చెందిన రోజ్లిన్ రిచర్డ్ సాధించిన ఈ విజయం వెనుక ఎనిమిదేళ్ల కఠోరదీక్ష ఉందట. స్కూల్, కాలేజీలో ఉన్నప్పుడు నా చేతిరాత బాగుండేది. అక్షరాలను పొందికగా తీర్చిదిద్దేదాన్ని అని చెప్పే రోజ్లిన్‌కు పెళ్లై, పిల్లలు ఎదుగుదున్నప్పుడు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే చేతిరాత పోటీల్లో పాల్గొనాలనే ఆసక్తి వచ్చింది. న్యూయార్క్‌కు చెందిన 'హ్యాండ్‌రైటింగ్ ఫర్ హ్యూమానిటీ గ్రూపు ఏటా వరల్డ్ హానయండ్‌రైటింగ్ పోటీలు జరుపుతుంది. ఇందులో పెద్దవాళ్ల విభాగంలో ఫంక్షనల్ హ్యాండ్‌రైటింగ్ (కర్సీవ్) క్యాటరిగీలో పాల్గొనాలనుకొని 2017 నుంచి రోజ్లిన్ తన ప్రయత్నాలతోపాటు పోటీకి వెళ్లడం మొదలుపెట్టింది. దీని కోసం ఇంటిపని, పిల్లల బాధ్యతలన్నీ పూర్తిచేసిన తర్వాత రాత్రి సమయాల్లో రెండుగంటపాటు సాధన చేసేది. తల్లి నుంచి స్ఫూర్తి పొందిన 12 ఏళ్ల ఆమె కొడుకు రేమన్ స్మిత్ రిచర్‌నడ 'ప్రీ-టీన్స్' క్యాటగిరీ-2020లో పోటీపడి కరీనసవ్ హ్యాండ్‌రైటింగ్‌లో ప్రథమ బహుమతినీ అందుకున్నాడు.

**సాధనతో సాధించి...** 2017 నుంచి పోటీలో పాల్గొంటున్నాను. వైఫల్యం చెందినా కూడా సాధన మాత్రం ఆపలేదు. ఎనిమిదేళ్ల నుంచి పట్టుదలగా ప్రయత్నిస్తూ, ఈ ఏడాది విజేతగా నిలిచా. జనవరి నుంచి జూన్ వరకు జరిగే ఈ పోటీలో నిర్వాహకులు పంపించే టెక్స్ట్‌ను ఏ 4 షీట్‌లో రాసి పంపాలి. అలా నేను 112 పదాలను 60 నిమిషాల్లో రాసి పంపించా. ప్రతి వాక్యానికి సమాన దూరం, అక్షరాల తీరు, ఆయా అక్షరాలు రాసేటప్పుడు ప్రతిసారీ ఒకేలా ఉండాలనే నియమాన్ని పరిగణనలోకి తీసుకుని విజేతను నిర్ణయిస్తారు.ఓడిన ప్రతిసారీ కొత్త పాఠాలు నేర్చుకుంటూ, నైపుణ్యాలను




సాధించడానికి చాలా సహనంగా సాధన చేశా. అలసట, వేళ్ల నొప్పులు వంటివన్నీ ఉండేవి. విరామం తీసుకుంటూ చిన్నచిన్న వ్యాయామాలతో వేళ్ల కండరాలు బలోపేతం చేసుకొని తిరిగి సాధన చేసేదాన్ని. అలా చివరకు లక్ష్యాన్ని చేరుకోగలిగా నంటున్న 46 ఏళ్ల రోజ్లిన్ కాలిగ్రఫీ, గ్రాఫాలజీలో ప్రొఫెషనల్ ట్రైనర్‌గా, విద్యార్థులకు కౌన్సెలింగ్ సైకాలజిస్ట్‌గా పనిచేస్తోంది. అందమైన రాత మంచి మార్కులు తెచ్చిపెట్టడమే కాదు. విద్యార్థుల్లో సహనాన్నీ, ఆత్మవిశ్వాసాన్నీ నింపుతుందని చెప్పే రోజ్లిన్ విద్యారంగంలో అందిస్తున్న సేవలకుగాను ఈ ఏడాది విమెన్ పవర్ ఇండియా అవార్డునూ అందుకుంది. □

# ఆమె సృజనాత్మకతకు నోబెల్..

చరిత్ర గురించి మనం పుస్తకాల్లోనే చదువుకున్నాం. ఈ క్రమంలో ఆ కాలం నాటి పరిస్థితులు, భయంకరమైన సంఘటనలు, బానిసలుగా మగ్గిన జీవితాలు..ఇలా వీటన్నింటి గురించి కొంతవరకు మనం ఊహించుకోగలం.కానీ ఈ పరిస్థితుల్ని తన రచనలతో కళ్లకు కడుతున్నారు దక్షిణ కొరియా రచయిత్రి హాన్ కాంగ్. ఈ సృజనాత్మకతే తాజాగా ఆమెకు సాహిత్య నోబెల్‌ను కట్టబెట్టింది. తద్వారా సాహిత్యంలో ఈ ప్రతిష్టాత్మక పురస్కారం గెలుచుకున్న తొలి దక్షిణ కొరియా రచయిత్రిగా, తొలి ఆసియా మహిళగా చరిత్ర లిఖించారామె. హాన్ కాంగ్ దక్షిణ కొరియాలోని గ్వాంగ్జు సిటీలో పుట్టారు. తనకు తొమ్మిదేళ్లన్నప్పుడు ఆమె కుటుంబం సియోల్‌కు వెళ్లి స్థిరపడింది. ఆమెది సాహిత్య నేపథ్యం ఉన్న కుటుంబం. ఆమె తండ్రి పేరుమోసిన నవలా రచయిత. ఆమె తల్లికీ రచనల్లో ప్రవేశం ఉంది. అలాగే ఆమె సోదరుడు కూడా ప్రముఖ రచయితే! ఇలా తల్లిదండ్రులు, సోదరుడి స్ఫూర్తితో తాను రచయిత్రిని కావాలని చిన్నతనంలోనే సంకల్పించుకున్నారు హాన్. ఈ ముక్కువతోనే స్కూల్లో ఉన్నప్పుడు వ్యాస రచన. కవితల పోటీల్లో చురుగ్గా పాల్గొంటూ పలు బహుమతులూ గెలుచుకున్నారామె.

**ఆ ఐదు పద్యాలు ..** కొరియన్ సాహిత్యంలో ఉన్నత విద్యనభ్యసించిన హాన్. ఆపై యూనిర్సిటీ ఆఫ్ లోవా'లో ఇంటర్నేషనల్ రైటింగ్ ప్రోగ్రామ్‌కీ దరఖాస్తు చేసుకున్నారు. ఎక్కువగా గద్య-పద్యాలు రాయడానికి ఆసక్తి చూపుతుం టారామె. అలా ఆమె రాసిన ఐదు పద్యాలు 1993 'క్వార్టర్లీ పత్రిక'లో ప్రచురితమయ్యాయి. ఇలా రచయిత్రిగా తొలిసారి అంతర్జాతీయ వేదికపై తనను తాను పరిచయం చేసు కున్నారామె. ఆపై 'ది స్కార్లెట్ యాంకర్' పేరుతో ఆమె రాసిన తొలి కథ ఓ సాహిత్య పోటీలో ఆమెను విజేతగా నిలబెట్టింది. 'A love of yosu' అనే తన తొలి కథా సంపుటితో ప్రపంచ దృష్టిని తనవైపు తిప్పుకొన్న హాన్..ఇంతింతై అన్నట్లుగా తన రచనా శైలిని వృద్ధి చేసుకుంటూ ముందుకు సాగారు. ఈ పట్టుతోనే 'ఎ సాంగ్ టు సింగ్ కామ్లీ' పేరుతో ఈసారి ఏకంగా పుస్తకమే రాసి విడుదల చేశారు హాన్. కథే కాదు.. తానే స్వయంగా పాడిన పాటలతో రూపొందించిన మ్యూజిక్ ఆల్బమ్‌తో సహా విడుదల చేసిన పుస్తకమిది! కళలూ, సంగీతంలోనూ పట్టున్న హాన్.. ఈ నైపుణ్యాలను తన రచనల్లో ప్రస్ఫుటం చేయడంలో దిట్ట.

**'ది వెజిటేరియన్' ఆయనే స్ఫూర్తి ! .......** చదువుకొనే సమయంలో ప్రముఖ కొరియన్ కవితా రచయిత' యి సాంగ్' రాసినకవితలు, పుస్తకాలు తరచూ చదివేవారు హాన్. 1910-45 మధ్య కాలంలో కొరియాను ఆక్రమించి పాలించిన జపాన్ రాజులు, వాళ్ల కింద బానిసల్లా మగ్గిన తమ దేశ ప్రజల పరిస్థితుల గురించి ఆయన రచనల ద్వారా తెలుసుకున్నారామె. ఇలా వీటన్నింటి స్ఫూర్తితోనే ' ది వెజిటేరియన్' అనే నవల రాశారు హాన్. మూగజీవాల హింసకు వ్యతిరేకంగా ఓ దక్షిణ కొరియా మహిళ ఉన్నట్లుండి శాకాహారిగా మారడమే ఈ నవలలోని కీలకమైన అంశం. ఇంగ్లీష్‌తో పాటు పలు విదేశీ భాషల్లోకీ అనువాదమైన ఈ నవల 'ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్' గెలుచుకుంది. అంతేకాదు.. 2016లో ది న్యూయార్క్ టైమ్స్ బుక్ రివ్యూ ఎంపిక చేసిన 10 పుస్తకాల్లో ఒకటిగా నిలిచింది. ఈ ఏడాది జులైలో 'ది న్యూయార్క్ టైమ్స్' పత్రిక రూపొందించిన 21వ శతాబ్దానికి చెందిన 100 పుస్తకాల జాబితాలో 49వ స్థానాన్ని కైవలసం చేసుకోవడం మరో విశేషం మూడు భాగాలుగా రాసిన ఈ నవలను ఆపై 'వెజిటేరియన్' పేరుతో సినిమాగానూ తెరకెక్కించారు. ఇలా ఎన్నో ఘనతలు తెచ్చి పెట్టిన ఈ పుస్తకాన్ని నేను స్వయంగా చేత్తో రాశాను. ఆపై ప్రతి పేజీ నేనే టైప్ చేసుకున్నా. ఇలా గంటల తరబడ టైప్ చేస్తుంటే నా చేతి మణికట్టుకు గాయం కూడా అయింది. అంటూ తన అనుభవాల్ని ఓ సందర్భంలో పంచుకున్నారీ కొరియన్ రైటర్.




**'సృజన'కు నోబెల్ .......** అది కాల్పనిమైనా, నిజ జీవితానికి సంబంధించిన కథైనా, నవలైనా, గద్య పద్యాలైనా.. సృజనాత్మకంగా, ఆయా పరిస్థితుల్ని కళ్లకు కట్టినట్లుగా రచనలు చేయడం హాన్‌కు వెన్నతో పెట్టిన విద్య. ఈ అరుదైన నైపుణ్యాలే తాజాగా ఆమెను ప్రతిష్టాత్మక 'నోబెల్ పురస్కారం' గెలుచుకునేలా చేశారు. ఇలా సాహిత్య విభాగంలో నోబెల్ అవార్డు వరించిన మొట్టమొదటి దక్షిణ కొరియా రచయిత్రిగా చరిత్రకెక్కారు హాన్. అంతేకాదు.. ఈ ఘనత సాధించిన తొలి ఆసియా మహిళగానూ గుర్తింపు పొందారామె. కొరియన్ సంగీతానికి, చిత్రాలకు అంతర్జాతీయంగా ఆదరణ లభిస్తోన్న ప్రస్తుత తరుణంలో సాహిత్య విభాగంలో ఆ దేశ మహిళకే నోబెల్ అవార్డు దక్కడంతో అక్కడి సాహితీ ప్రియుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇక హాన్ వ్యక్తిగత జీవితానికి వస్తే..తనకు మైగ్రెయిన్ సమస్య ఉందని, అయితే దీన్ని బలహీనంగా కాకుండా తన బలంగా భావిస్తానంటారామె. ఎందుకంటే ఈ నొప్పి నుంచి బయటపడే క్రమంలోనే తాను ప్రశాంతతను అలవర్చుకున్నానని ఓ సందర్భంలో వెల్లడించారు హాన్. □

# మెరిసే రంగుల గళ్ల డ్రెస్సు



మెరిసే రంగులు.. పెద్ద పెద్ద గళ్లు.. ఒకప్పుడు ఈ అందం నేత చీరలదే! ఇప్పటికీ ఈ వర్ణన వాటినే గుర్తుకు తెస్తుంది. పట్టుచీరల్లోనూ ఆ అందం అడపాదడపా పలకరిస్తూనే ఉంటుంది. మనకి మాత్రం ఈ గళ్ల ఫ్యాషన్ కొత్తా? జీన్స్ మీదకి వేసే టాప్‌లు, ఫ్రాకుల్లో ఎప్పుడో అలరించింది. మరిప్పుడెందుకు ప్రస్తావన అంటరా? సస్టెయినబిలిటీ.. దీనికి ఎంత ప్రాధాన్యం పెరుగుతోందో తెలుసు కదా! దానికి వస్త్ర ప్రపంచంలో అనువైనదంటే చేనేతే! ఈ వస్త్రాలు పర్యావరణహితం.. భూమిలోనూ త్వరగా కలిసిపోతాయి. నేతతీరు చర్మానికి గాలి తగిలేలా చేసి మేనికి హాయినిస్తుంది. పైగా కాలంతో సంబంధం లేకుండా అనువుగానూ ఉంటాయి. సమస్యల్లా.. అవి కనిపించే తీరే! ఆధునిక అమ్మాయిలు ఆ తరహావి ఎలా మెచ్చుతారు? అలాగని ఊరుకుంటే ఎలా.. అందుకే డిజైనర్లు నేత వస్త్రాలపై దృష్టిపెట్టారు. ఆనాటి గళ్ల డిజైన్లలో ఇలా ట్రెండీగా ఫ్రాక్‌లను తీసుకొచ్చేశారు. ఫలితమే సంప్రదాయ వస్త్రానికి ఇలా ఆధునిక లుక్! బాగున్నాయి కదూ! నాటి లుక్‌లో నేటి ఫ్యాషన్.. మీకూ నచ్చిందా? ఇంకేం ప్రయత్నించేయండి. ట్రెండీగా కనిపించొచ్చు. పర్యావరణానికీ మేలు భలే జోడీ కదూ!







# ఆరోగ్యానికి సుగంధాల లవెండర్



పురాతన ఈజిప్టు కాలం నుంచీ వాడే సుగంధ నూనెల్లో లావెండర్ ఒకటి. దీనిలో ఔషధ గుణాలు పుష్కలంగా ఉండటం వల్ల రోమన్లు వైద్య చికిత్సల్లో వాడేవారు.స్నానాలకూ, సౌందర్య పోషణకూ వినియోగించేవారట. లావెండర్ నూనె ఆందోళనల్ని, ఒత్తిడిని తగ్గిస్తుంది. సువాసన నిద్ర నాణ్యతను పెంచడంతో పాటు డిప్రెషన్ లక్షణాల్నీ తగ్గిస్తుందట. ఇక , దీనికి ఉన్న అనాల్జిసిక్ లక్షనాలు తల, కండరాల నొప్పుల్ని తగ్గించగలదంటున్నాయి పలు అధ్యయనాలు. ముఖ్యంగా చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుందట. ముఖ్యంగా లవెండర్ నూనెకి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీసెప్టిక్ గుణాలు ఎక్కువ. ఇవి బ్యాక్టీరియాతో పోరాడతాయి. ముఖంపై మొటిమలు, వాటి తాలూకూ మచనచల్ని తగ్గస్తాయి. గాయాల్ని నయం చేస్యాఇ. మెనోపాజ్‌లో ఉన్నవారికి లవెండర్ ఆయిల్‌తో మసాజ్ మేలు చేస్తుంది. ముఖ్యంగా వేడి ఆవిర్లను తగ్గిస్తుందట అయితే దీన్ని తప్పనిసరిగా బాదం, కొబ్బరి.. వంటి క్యారియర్ ఆయిల్‌లో రెండు చుక్కలు కలిపి మానరతమే వాడాలి. □

# కార్డియో వాస్కులార్ ట్యూబెర్క్యులోసిస్-2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**మూడవ రకం కన్‌స్ట్రిక్టివ్ పెరికార్డైటిస్..** ఫైబ్రోసిస్ వల్ల కేసియేటింగ్ గ్రాన్యులోమాటస్ వ్యాధి నయమయ్యే టప్పుడు ఇది వస్తుంది. 2/3 మందిలో రెండు సంవత్సరాలకు కాని ఇది ఏర్పడదు. పెరికార్డియం రెండు పొరలు మందమెక్కి ఒక దానితో ఒకటి కలిసి అతుక్కొని వుంటాయి. దీని వల్ల పెరికార్డియల్ కేవటీ సన్నబడుతుంది. దీనివల్ల గుండె, పెద్ద దమనులపై కన్‌స్ట్రిక్టివ్ స్కార్ ఏర్పడుతుంది. దీనివల్ల డయాస్టలిటిక్ రిలాక్సేషన్‌లో మార్పు ఉంటుంది. వెంట్రికిల్స్ వ్యాకోచిస్తాయి. దీనివల్ల బి.పి (బ్లడ్ ప్రెషర్) పెరుగుతుంది. మెడ నరాలు ఉబ్బి ఉంటాయి. ఇది ముసలి వారిలో ఎక్కువగా కన్పిస్తుంది. ముఖ్యంగా 6-75 సంవత్సరాల మధ్యవారిలో వస్తుంది. 11-30 సంవత్సరాల వారిలో కూడా వచ్చే అవకాశం ఉంది. మగవారిలో కన్నా ఆడవారిలో 3:1 ఎక్కువ. వీనస్ ప్రెషర్ ఎక్కువడం వల్ల లివర్, స్ప్లీన్, అబ్డామిన్‌లోని నరాలు ఉబ్బుతాయి. జలోదరం వస్తుంది. సర్వైకల్ వెయిన్స్ ఊపిరి తీసినప్పుడు డబ్బుతాయి. దీన్నే కుష్మల్స్ సైన్ అంటారు.



**వ్యాధి లక్షణాలు :** నిదానంగా వ్యాధి లక్షణాలేర్పడతాయి. జలోదరం, (అసైటిస్), ఫ్లూరల్ ఎఫ్యూజన్, ఆయాసం, లివర్ వాపు, బిపి గుండెల్లో తేడా, ముఖం, పాదాలు వాపు పొట్ట ఉబ్బరించి ఉంటాయి. కుడి ప్రక్క డొక్కలో కడుపునొప్పి,ఫ్లూరల్ ఎఫ్యూజన్, ఛాతీ నొప్పి, గుండె కొట్టుకునే విధానంలో లోపం, పల్స్‌లో తేడా, ఛాతీలో గురగురలుంటాయి.

**వ్యాధి నిర్ధారణ పరీక్షలు :** ఇసిజి, ఎక్స్‌రే (లంగ్ ఇన్ఫెక్షన్, పెరికారినడయల్ కాల్సిఫికేషన్), ఎలక్ట్రో కార్డియో గ్రామ్, ఎకో కార్డియోగ్రామ్, కార్డియక్ కాథటరైజేషన్, ట్యూబర్క్యులిన్ టెస్ట్, ఎండో మయోకార్డియల్ బయాప్సీ, సిటి, ఎమ్ఆర్ఐ స్కానింగ్. రక్త పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేయాలి.

**కాంప్లికేషన్స్ :** కార్డియోమయోపతీ, కంజెస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్, ఎపిడిడైమిస్, లారింజైటిస్,కిడ్నీ, బ్లాడర్ ఇన్ఫెక్షన్స్, టిబి ఎంటరైటిస్,టాక్సేమియా , మయోకార్డటిస్, వయోకారినడయల్ డిజనరేషన్, మ్యామో థొరాక్స్, ఫ్లూరసీ, న్యూమోథొరాక్స్, సయానోసిస్, వెంట్రిక్యులార్ హైపర్‌ట్రోఫీ, కార్డియాక్ అరెస్ట్ వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**వ్యాధి చికిత్స :** వైద్య పర్యవేక్షణలో జరగాల్సి ఉంటుంది. ఇన్ఫెక్షన్ ఎక్కువగా లేనప్పుడు ఎక్కువ కేసుల్లో చికిత్స 9-12 నెలలు తీసు కోవాల్సి ఉంటుంది. ఆక్టివ్ డిసీజ్ ఉండి సెకండరీ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు వైద్య చికిత్సకు టైమ్ పడుతుంది. జీవితాంతం మందులు (ఆంటి ట్యూబర్క్యులర్) వాడాల్సి ఉంటుంది.

**సైడ్ ఎఫెక్ట్స్ :** 1.లివర్ ప్రాబ్లమ్స్ (వికారం, దురదలు, జ్వరం, చర్మం పసుపు వర్ణంలో ఉండడం) 2. కంటి సమస్యలు - చూపులో తేడా, అంధత్వం 3.న్యూరో సమస్యలు - తిమ్మర్లు, చచ్చుగా ఉండడం, న్యూరోపతీ తరచూ స్క్రీనింగ్ టెస్ట్స్ చేసి రోగిని అవసరమైతే ఐసోలేట్ చేసి వైద్య చికిత్స అందించాల్సి ఉంటుంది. □

# శ్రీవారి నిజరూప దర్శనం

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీవారి వైభవం. వెంకటేశ్వర స్వామి వారు 'కో' అని పిలిస్తే ఆ అని పలికే అద్భుతమైనవి. తిరుమల క్షేత్రంలో వేకువ జామున రెండవ అర్చన తరువాత శ్రీహరి నిజరూప దర్శన భాగ్యం తన భక్తులకు కల్పిస్తోంది తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి గురువారం చేసే ఈ సేవలు అద్భుతమైనవి వాటిలో మొదటిది నిజ రూప దర్శనం. నిజరూప దర్శనం అంటే... తిరుమల శ్రీవారి నిజరూప దర్శనం ప్రతి గురువారం ఉంటుంది. ఆ రోజు వేకువ జామున రెండవ అర్చన తరువాత, స్వామి వారికి ఎలాంటి అలంకారాలు లేకుండా ఆభరణాలు తీసేసి వాటి స్థానంలో పట్టు వస్త్రం కడతారు. కిరీటానికి బదులు పట్టు వస్త్రం చూడతారు. స్వామివారికి పచ్చ కర్పూరంతో వున్న పెద్ద నామం చిన్నదిగా చేస్తారు. ఈ నిజరూప దర్శనంలోనే స్వామి వారి నేత్ర దర్శనం కూడా మనకు కలుగు తుంది. గురువారం అంటే గురు దర్శనంగా కొందరు భావిస్తారు. తిరుమల శ్రీవారి నిజరూప దర్శనం సందర్భంగా గురువారం పరమ పవిత్రమైన శుభ దినంగా భావిస్తారు నిజరూప దర్శనంలో స్వామి వారి దివ్యమంగళ స్వరూపం చూసిన వారికి కోరిన కోరికలు లభిస్తాయని ప్రతీతి. అందుకే వారంలో ప్రతి గురువారం జరిగే స్వామి వారి నిజ రూప దర్శనం అంటే సకల భక్త కోటి అమితంగా ఇష్టపడతారు. ఈ నిజరూప దర్శనం చేసుకున్న సకలభక్త కోటికి మనోభీష్ట సిద్ధి కలుగుతుంది. నిజరూపం దర్శనంలో ఎంతో శక్తి సౌభాగ్యం వుంది. చూసిన వారికి పుణ్యం లభిస్తుంది. శుభ ప్రదమైన కోరినకోరికలు నరవేరుతాయి. ప్రత్యక్షదైవంగా భావించే వారికి గురువారం నిజరూప దర్శనం ఒక వరంగా భావించాలి.గురువారం స్వామి వారికి గొప్ప విశేషం స్వామి వారి నిజరూప దర్శనంగా భావిస్తారు. అదేవిధంగా గురువారం రోజువారి సేవలులో భాగంగా పూలంగిసేవగా ఈ ప్రత్యేక సేవలు ప్రత్యేక పూల అలంకరణతో అలంకరిస్తారు. రోజు స్వామి వారికి ప్రత్యేకంగా పులిహోర, పాయసం, వడ నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ రోజు అక్కడున్న వ్యాపారులు ఇతరులను మోసం చేయరు. ఎందుకంటే ఈ రోజు నేత్ర దర్శన భాగ్యం కూడా కలుగుతుంది. కాబట్టి కేవలం లాభం లేకుండా వస్తువులని విక్రయిస్తారు తప్ప అధిక ధరలతో అమ్మడానికి ఇష్టపడరు. శ్రీవారు తమ భక్తులని వ్యాపారులని స్వయంగా గమనిస్తారని నమ్మకం. ఏది ఏమైనా కలియుగ వైకుంఠం తిరుమల శ్రీహరి కళా వైభవం కనులారా చూసిన వారికి ఈ నిజ రూప దర్శనం పుణ్యఫలం.

-ఎల్. ప్రఫుల్ల చంద్ర

ఆధ్యాత్మికం

# మీట తిప్పితే చాలు !



బియ్యం, పప్పులు లాంటివి ఎంత జాగ్రత్తగా పదిల పరచినా పురుగు చేరుతుంది. కొన్నిసార్లు బూజు పడుతుంది కూడా. అందుకు ముఖ్య కారణం.. తడి చేత్తో కొలత డబ్బాను పట్టుకోవడం. చెయ్యి తుడుచుకున్నాం కదా అనుకుంటాం కానీ.. మిగిలి ఉన్న అతి కొద్ది చెమ్మ వల్ల కూడా పదార్థాలు పాడైపోతాయి. మనకు అందుబాటులోకి వచ్చిన 'రొటేటింగ్ రైస్ డిస్పెన్సర్' అలాంటి ఇబ్బందులను తొలగిస్తుందిఒ. ఇందులో కింది భాగంలోకి పెద్ద అరలో బియ్యం, పైనున్న చిన్న అరల్లో కందిపప్పు, మినపప్పు, రవ్వ లాంటివి నిలవచేయొచ్చు. మీట తిప్పితే చాలు..కావాలనుకున్నది పంపులోంచి నీళ్లలా వచ్చేస్తుంది. చుట్టూతిరిగే వీలు ఉంటుంది. అవసరమైన అర ఎదురుగా వచ్చేట్లు తిప్పి కావలసినంత పటుకుని మీట ఆపితే సరిపోతుంది. గాలి చొరబడక పోవడమే కాదు. వాటర్ ప్రూఫ్, డస్ట్ ప్రూఫ్ ఉంటుంది. పదార్థాలు తాజాగా ఉంటాయి. నాణ్యమైన ఫుడ్ గ్రేడ్ ప్లాస్టిక్‌తో తయారయ్యింది కనుక ఆరోగ్య సమస్యలు రావు, పర్యావరణానికీ నష్టం లేదు. □

# ఆపిల్ బాసుంది



**కావాల్సినవి :** టోన్డ్‌మిల్క్- అరలీటరు, కుంకుమపువ్వు రేకలు - ఎనిమిది (వీటిని గోరువెచ్చని పాలల్లో నానబెట్టాలి), యాలకుల పొడి-పావు టీస్పూన్, సన్నగా తురిమిన ఆపిల్-కప్పు, చియాసీడ్స్ -టీస్పూన్, షుగర్ సబ్‌స్టిట్యూట్- నాలుగు నరగా. నిమ్మ రసం-అర టీస్పూన్, బాదం, పిస్తా తురుము- రెండు టీస్పూన్లు.

**తయారీ :** మందపాటి గిన్నెలో పాలు పోసి తక్కువ మంట మీద గంటపాటు మరిగించాలి. మధ్యమధ్యలో కలుపుతూ ఉండాలి. దీంట్లో మూడు గ్రాముల షుగర్ సబ్‌స్టిట్యూట్, యాలకుల పొడి వేసి కలిపి పావుగంటపాటు మరిగించాలి. ఇప్పుడు గిన్నెలో ఆపిల్‌తురుము, కొద్దిగా షుగర్ సబ్‌స్టిట్యూట్ వేసి కాసిన్ని నీళ్లు పోయాలి. దీన్ని మూడు నిమిషాల పాటు ఉడికించి, చల్లార్చి ఈ మిశ్రమాన్ని పాలల్లో వేయాలి. దీంట్లో నానబెట్టిన చియాసీడ్స్ వేసి బాగా కలిపితే ఆపిల్ బాసుందీ సిద్ధమవుతుంది. చివరగా బాదం, పిస్తా తురుముతో అలంకరించాలి. □

# ఎదురు లేని టీమిండియా



## పేస్ అస్త్రంతో సత్ఫలితాలు
## సొంత గడ్డపై టెస్టుల్లో జెట్ స్పీడ్

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా టీమిండియాతో సిరీస్ అంటేనే ఇతర దేశాల జట్లు భయపడే పరిస్థితి ఏర్పడుతోంది. గతంలో స్పిన్‌తో దెబ్బకొట్టిన టీమిండియా, ఇప్పుడు పేస్ అస్త్రాన్ని ప్రయోగించి ఫలితం రాబట్టడంలో పట్టు బిగిస్తోంది. ఇలాంటి ఫిట్‌ను సాధించిన ఏకైక జట్టుగా భారత్ నిలిచింది. ఒకటి రెండు టెస్టు మ్యాచ్‌ల్లో మినహా టీమిండియా గత 12 ఏళ్లుగా సిరీస్ ఓటమే లేకుండా జైత్ర యాత్రను కొనసాగిస్తోంది. దీంతో ఎంతటి ప్రత్యర్థి అయినా సొంత గడ్డమీద భారత్ జట్టును ఓడించాలంటే భయపడే పరిస్థితి వచ్చింది. తాజాగా స్వదేశంలో తమకు తిరుగులేదని టీమిండియా మరోసారి నిరూపించింది. పాకిస్థాన్‌ను ఓడించి జోష్ మీదున్న బంగ్లాదేశ్‌ను రెండు టెస్టుల సిరీస్‌లో టీమిండియా మట్టి కరిపించింది.

బంగ్లాదేశ్‌తో తొలుత చెన్నై మైదానంలో జరిగిన మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిచిన భారత్, వర్షం కారణంగా ఫలితం వస్తుందో లేదోనన్న సందేహాల మధ్య సాగిన రెండో టెస్టులోనూ ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయం సాధించింది. ఇప్పటికే ఓటముల కంటే విజయాలే ఎక్కువగా సాధించిన జట్టుగా టీమిండియా చరిత్ర సృష్టిస్తోంది. ఇప్పటి వరకూ 581 టెస్టులు ఆడిన టీమిండియా 180 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, 178 టెస్టుల్లో ఓటమి పాలైంది. అయితే గత 12 ఏళ్లుగా భారత్ ఒక్క సిరీస్‌ను కూడా కోల్పోలేదు. ధోనీ కెప్టెన్సీలో టీమిండియా 2012/13 సీజనులో ఇంగ్లండ్‌తో 1-2 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. ఆ తర్వాత నుండి తాజాగా బంగ్లాతో సిరీస్ వరకూ 18 టెస్టు సిరీస్‌లను వరుసగా గెలుచుకుంది. ఇప్పటి వరకూ స్వదేశంలో జరిగిన ఏ ఒక్క సిరీస్‌ను ప్రత్యర్థికి ఇవ్వలేదు. అంటే దాదాపు 4,300కు పైగా రోజుల నుండి గెలుస్తూనే ఉంది. ఇక దక్షిణాఫ్రికా జటుటన దాదాపు 1,704 రోజుల పాటు స్వదేశంలో సిరీస్ ఓటమే లేకుండా సాగిపోయింది. చివరిసారిగా 2019/20లో ఆ జట్టు ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగు టెస్టు సిరీస్‌ను 3-1 తేడాతో కోల్పోయింది. అలాగే ఆస్ట్రేలియా స్వదేశంలో బలమైనదే కాని భారత్ చేతిలోనే బోర్డర్-గవస్కర్ ట్రోఫీ-2021ని కోల్పోయింది. అప్పటినుండి 1,348 రోజుల పాటు సొంత మైదనాంలో ఒక్క టెస్టు సిరీస్‌ను కూడా చేజార్చుకోలేదు. కాగా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ టీమ్‌ల మధ్య పోరాటం ఉత్కంఠంగా ఉంటుంది. స్వదేశంలో ఇంగ్లండ్‌కు చెక్ పెట్టే అవకాశం భారత్‌కు వచ్చినా కాస్తలో అది మిస్ అయింది. కానీ ఆసిస్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వదలిపెట్టే జట్టు కాదు. దాదాపు మూడున్నరేళ్ల క్రితం 1,200 రోజులకు పైగా ఇంగ్లండ్‌ను ఆస్ట్రేలియా దెబ్బ కొట్టింది. ఆ తర్వాత బజ్‌బాల్ క్రికెట్‌తో ఇంగ్లీష్ జట్టు వరుసగా గెలుస్తూ వస్తోంది. ఇక పసికూనగా పేరొందిన జింబాబ్వే కూడా గత 589 రోజులుగా తమ దేశంలో టెస్టు సిరీస్‌ను కోల్పోలేదు. చివరిగా 2023 ఫిబ్రవరిలో వెస్టిండీస్ చేతిలో సిరీస్‌ను చేజార్చుకుంది. ఆ తర్వాత ఒక్క టెస్టూ ఆడకపోవడం గమనార్హం.

పాకిస్థాన్ విషయానికి వస్తే గత కొన్నేళ్లలో ఎవరిపైనైనా గెలిచిందంటే అది ఒక్క శ్రీలంకపైనే అని చెప్పుకోవచ్చు. 2023 జూలైలో రెండు టెస్టుల సిరీస్‌ను శ్రీలంక కోల్పోయింది. అప్పటి నుండి మూడు సిరీస్‌లు జరిగితే అన్నింటినీ లంక కైవసం చేసుకుంది. దీంతో 427 రోజులుగా సిరీస్‌ను ఓడిపోని జట్టుగా శ్రీలంక కొనసాగుతోంది.



## భారత్ ముంగిట భారీ లక్ష్యం
### టెస్ట్‌లో 301 పరుగుల ఆధిక్యంలో కివీస్

**న్యూఢిల్లీ:** టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్ పట్టు బిగిస్తోంది. భారత్ కంటే ఇప్పటికే భారీ స్కోర్ చేసి ఆధిక్యంలో కొనసాగుతోంది. పూణే వేదికగా భారత్‌తో జరుగుతున్న టెస్టులో రెండో రోజు శుక్రవారం నాటి ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 301 పరుగుల ఆధిక్యంలో కానసాగుతోంది. రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 5 వికెట్ల నష్టానికి 195 పరుగులతో ఉంది. ఓపెనర్ టామ్ లేధమ్ 133 బంతుల్లో 86 పరుగులు, 10 ఫోర్లు చేసి సెంచరీతో ఆకట్టు కున్నాడు. ప్రస్తుతం క్రీజులో గ్లెన్ ఫిలిప్ 9 పరుగులు, టామ్ ట్లండెల్ 30 పరుగులతో ఉన్నారు. భారత్ బౌలర్లు వాషింగ్టన్ సుందర్ 4 వికెట్లను పడగొట్టగా, రవిచంద్రన్ అశ్విన్ 1 వికెట్ దక్కించుకున్నాడు. అంతకు ముందుకు తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 156 పరుగులకు ఆలౌట్ అయింది. బౌలింగ్‌లో అదరగొట్టిన టీమిండియా, బ్యాటింగ్‌లో తడబాటుకు గురైంది. 16-1 ఓవర్ నైట్ స్కోర్‌తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ రెండో రోజు శుక్రవారం పెద్దగా రాణించ లేకపోయింది. వరుసగా వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ 30 పరుగులు, శుభ్‌మన్ గిల్ 30 పరుగులు, రవీంద్ర జడేజా 38 పరుగులు చేసి ఫర్వాలేదనిపించాడు. భారీ అంచనాలతో క్రీజులోకి దిగిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 1పరుగుతో తీవ్ర నిరాశ పర్చాడు. మిచెల్ శాట్నర్ 7 వికెట్లతో సత్తా చాటగా, గ్లెన్ ఫిలీప్ 2 వికెట్ల, టిమ్ సౌథీ 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా తొలి ఇన్నింగ్స్‌లోనే 103 పరుగుల ఆధిక్యం సంపాదించిన కివీస్, రెండో ఇన్నింగ్స్‌లోనూ పట్టు బిగిస్తోంది. ఇప్పటికే సగం వికెట్లు కోల్పోయినా 301 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇక మూడో రోజు న్యూజిలాండ్ ఎక్కువ సమయం బ్యాటింగ్ కొనసాగితే టీమిండియా ముందు భారీ టార్గెట్ ఉంచడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఓపెన్ టెన్నిస్ టోర్నీలో సహజ ఓటమి



**న్యూఢిల్లీ:** అబిర్టో టాంపికో ఓపెన్ డబ్ల్యూటీఏ-125 ఛాలెంజర్స్ టెన్నిస్ టోర్నీలో భారత్‌కు ఎదురు దెబ్బతగిలింది. భారత్ నంబర్ వన్, తెలంగాణ క్రీడాకారిణి యామలపల్లి సహజ ఓటమిని చవిచూసింది. మెక్సికోలో జరుగుతున్న ఈ టోర్నీలో మహిళల సింగిల్స్ మెయిన్ డ్రా తొలి రౌండ్‌ను దాట లేక సహజ పరాజయం పాలైంది. టాప్ సీడ్, ప్రపంచ 97వ ర్యాంకర్ స్పెయిన్‌కు చెందిన నూరియా పారిజా దియాజ్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ 284వ ర్యాంకర్ సహజ 5-7, 4-6తో ఓడిపోయింది. గంటా 55 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ తన సర్వీస్‌ను మూడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీసును ఒకసారి బ్రేక్ చేసింది.

## ఒక్క పరుగుకు 8 వికెట్లు



### 53 పరుగులకే కుప్పకూలిన ఆస్ట్రేలియా

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా దేశీ టోర్నీ వన్డే కప్‌లో వెస్టర్న్ ఆస్ట్రేలియాకు ఊహించిన పరాభవం ఎదురైంది. టాస్మానియాతో మ్యాచ్‌లో 52 పరుగుల వద్ద కేవలం 2 వికెట్లు కోల్పోయిన ఈ జట్టు తదుపరి ఘోర వైఫల్యాన్ని ఎదుర్కొంది. ఈ స్కోరుకు కేవలం ఒక్క పరుగు జత చేసి మిగిలిన 8 వికెట్లు నష్టపోయింది. ఆ ఒక్క రన్ కూడా వైడ్ రూపంలో కావడం విశేషం. లిస్ట్-ఎ మ్యాచ్‌లో భాగంగా టాస్ గెలిచిన టాస్మానియా కెప్టెన్ జోర్డాన్ సిల్క్ వెస్టర్న్ ఆసియాను తొలుత బ్యాటింగ్‌కు అహ్వానించాడు. ఈ క్రమంలో ఓపెనర్ అరోన్ హారీడ్ 7 పరుగులతో పేసర్ టామ్ రోజర్స్ ఔట్ చేయగా, మరో ఓపెనర్ ఆర్సీ షార్ట్ 22 పరుగులకు చేరుకోగానే బ్యూ వెబ్‌స్టర్ పడగొట్టాడు. వన్‌డౌన్ బ్యాటర్ బాన్ క్రాఫ్ట్ 14 పరుగులుతో ఉండగా అతడిని కూడా పడగొట్టి తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ నేపథ్యంలో వెస్టర్న్ ఆస్ట్రేలియా 15 ఓవర్లలో 2 వికెట్లు నష్టానికి 49 పరుగులు చేసింది. అయితే ఆ తర్వాతి ఓవర్ నుంచే టాస్మానియా స్పిన్నర్ బ్యూ వెబ్‌స్టర్ తన మ్యాజిక్ మొదలుపెట్టాడు. 16వ ఓవర్లో 2 వికెట్లు తీయగా, వెస్టర్న్ ఆస్ట్రేలియా స్కోరు 52/4గా ఉంది. ఇక ఆ తర్వాత వెబ్‌స్టర్ వెనుదిరిగి చూడలేదు. పేసర్ బిల్లీ స్టాన్‌లేక్‌తో కలిసి కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టు బ్యాటర్లకు దిమ్మతిరిగేలా షాకిస్తూ వరుసగా పెవిలియన్‌కు పంపాడు. వెస్టర్న్ ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 17వ ఓవర్లో బిల్లీ స్టాన్‌లేక్ 2 వికెట్లు కూల్చగా, 18వ ఓవర్ ఆఖరి బంతికి వెబ్‌స్టర్ తన ఖాతాలో మరో వికెట్‌ను జమ చేసుకున్నాడు. అదే విధంగా 20వ ఓవర్లో మరో 2 వికెట్లు తీసిన ఈ రైటార్మ్ ఆఫ్ బ్రేక్ స్పినర్నర్ ఆ మరుసటి ఓవర్లో 10 వికెట్‌ను కూల్చాడు. దీంతో వెస్టర్న్ 20.1 ఓవర్లలో 53 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ క్రమంలో 28 బంతుల వ్యవధిలో వైడ్ రూపంలో ఒక్క పరుగు పొందిన వెస్టర్న్ ఏకంగా 8 వికెట్లు కోల్పోవడంగమనార్హం. 53 పరుగులకే చాపచుట్టేసిన వెస్టర్న్ ఆస్ట్రేలియా వన్డే కప్ చరిత్రలో రెండో అత్యల్ప స్కోరు నమోదు చేసింది.

## హాకీ టెస్ట్‌లో జర్మనీ గెలుపు

### రెండో ఆటలో భారత్ ఆధిక్యం




**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్, పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత జర్మనీకి భారత్ గట్టి షాక్ ఇచ్చింది. పురుషుల హాకీ టెస్ట్ టోర్నమెంట్‌లో ఢిల్లీ మేజర్ ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియంలో జర్మనీతో తన చివరిదైన రెండో మ్యాచ్‌లో టీమిండియా 5-3 గోల్స్ తేడాతో ఆధిక్యం సంపాదించి జర్మనీని ఓడించింది. భారత్ తరపున సుఖ్‌జీత్ సింగ్ 34వ నిముషం, 48వ నిముషంలో 2 గోల్స్ చేశాడు. అలాగే కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ 42వ నిముషంలోను, 43వ నిముషంలోను 2 గోల్స్ కొట్టాడు. ఇక అభిషేక్ 45వ నిముషంలో ఒక గోల్ చేసి భారత్ హాకీ జట్టు విజయానికి మార్గం చూపించాడు. ఈ విజయంతో జర్మనీ, భారత్ గోల్స్ సమమైంది. ఇక జర్మనీ జట్టుకు ఇలియన్ మస్కోర్ 7వ నిముషం, 57వ నిముషంలో 2 గోల్స్ అందిచాడు. అలాగే 60వ నిముషంలో హెన్రిక్ మెర్ట్‌జెన్స్ ఒక గోల్ చేశాడు. ఈ టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లో భారత్ జట్టు 0-2 తేడాతో ఓడిపోయింది. దీంతో రెండో మ్యాచ్‌లో భరత్ నెగ్గడంతో సిరీస్ 1-1తో సమమైంది. ఈ నేపథ్యంలో సిరీస్ విజేతను నిర్ణయించేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ప్రత్యేకంగా షూటౌట్ నిర్వహించి విజేతను నిర్ణయించారు. ఈ షూటౌట్‌లో 3-1 తేడాతో జర్మనీ గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకుంది.

# వాణిజ్యం

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, అక్టోబరు 25:** గత కొన్నిరోజులుగా ఇన్వెస్టర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు, శుక్రవారం మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 900 పాయింట్లు మేర నష్టపోగా, తర్వాత కాస్త కోలుకుంది. నిఫ్టీ 24,200 పాయింట్ల దిగువకు చేరింది. బలహీన త్రైమాసిక ఫలితాలు, ఎఫ్ఐఐల అమ్మకాల కారణంగా సూచీలు వరుసగా ఐదో రోజూ నష్టపోయి రెండున్నర నెలల కనిష్ట స్థాయికి చేరాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.6లక్షల కోట్లు క్షీణించి దాదాపు రూ.43.7 లక్షల కోట్లకు చేరింది. ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా నష్టాల్లోనే చలించింది. చివరికి సెన్సెక్స్ 662 పాయింట్ల నష్టంతో 79,402 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 218.60 పాయింట్లు క్షీణించి 24,180.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.09గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, భారీ నష్టాలను చవిచూసింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్‌టి, ఎన్‌టిపిసి, అదానీ పోర్ట్స్ ప్రధానంగా నష్టపోయాయి. ఐటిసి, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకువంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.70 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2,732 డాలర్ల వద్ద ట్రేడయింది. బలహీన త్రైమాసిక ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశపరుస్తున్నాయి. పెద్ద పెద్ద, ప్రధాన కంపెనీల త్రైమాసిక ఫలితాల్లో మెరుపులు లేకపోవడం సూచీల పతనానికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు. గతేడాదితోపోలిస్తే లాభంలో 40శాతం క్షీణత నమోదు చేసిన ఇండస్ ఇండ్ బ్యాంకు, శుక్రవారం ఇంట్రాడేలో ఏకంగా 19శాతం నష్టపోయింది.



విదేశీయ ఇన్వెస్టర్ల అమ్మకాలు కూడా మన సూచీలపై ఒత్తిడి పెంచుతున్నాయి. గత 19సెషన్లుగా ఎఫ్ఐఐలు విక్రయదారులుగా కొనసాగుతున్నారు. ఈ యేడాది ఎన్నడూ లేనిరీతిలో అమ్మకాలకు తెగబడుతున్నారు. గురువారం నాటి ట్రేడింగ్‌లో రూ.5,062కోట్ల విలువైనషేర్లను వీరు విక్రయించగా,డిఐఐలురూ.3,620కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.

## 63% పెరిగిన సత్య నాదెళ్ల వేతనం

**వాషింగ్టన్, అక్టోబరు 25:** ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్ల జీతం పెరిగింది. 2024 ఆర్థిక సంవత్సరంలో ఆయన 79.1 మిలియన్ డాలర్ల వేతనం అందుకోనున్నారు. ఈ విషయాన్ని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. 2023 ఆర్థిక సంవత్సరంలో అదుకున్న 48.5 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఇది 63శాతం ఎక్కువ. జూన్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో మైక్రో సాఫ్ట్ వృద్ధిలో దూసుకెళ్లింది. దీంతో కంపెనీ షేర్లు దాదాపు 31.2 శాతం లాభపడ్డాయి. అలా మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ 3 లక్షల కోట్ల డాలర్లను దాటింది. దీంఓ నాదెళ్ల స్టాక్ అవార్డులు 39 మిలియన్ డాలర్ల నుంచి 71 మిలియన్ డాలర్లకు పెరిగాయి. కృత్రిమ మేధ (ఎఐ) రేసులో రాణించేందుకు కంపెనీ ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. అందులో భాగంగానే చాట్‌జిపిటి మాతృసంస్థ ఓపెన్ ఎఐ పెట్టుబడులు పెట్టింది. మైక్రోసాఫ్ట్‌లో అందించిన సేవలకుగానూ నాదెళ్ల కు 5.2 మిలియన్ డాలర్లు నగదు ప్రోత్సాహకం అందుకున్నట్లు కంపెనీ ఫైలింగ్ తెలిపింది. అయితే ఆయనకు రావాల్సిన 10.7 మిలియన్ డాలర్ల కంటే ఇది తక్కువ. ఈ ఆర్థిక సంవత్సరంలో అనేక సైబర్ సెక్యూరిటీ ఉల్లంఘనల కారణంగా



ప్రోత్సాహకం తగ్గినట్లు తెలుస్తోంది. ఇక కంపెనీ సిఇఒల వేతనాల విషయానికి వస్తే, ఆపిల్ సిఇఒ టీమ్ కుక్ 2023లో 63.2 మిలియన్ డాలర్ల జీతం పొందారు. చిప్ తయారీ కంపెనీ ఎన్వీడియా సిఇఒ జెన్సన్ హువాంగ్ 2024లో 34.2 మిలియన్ డాలర్ల వేతనం అందుకోనున్నారు.

## పిఎం ముద్ర యోజన రుణ పరిమితి రెట్టింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** ప్రధాన మంత్రి ముద్ర యోజన రుణ పరిమితిని కేంద్రం పెంచింది. ఈ పథకం కింద అందించే రుణాలను రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. సూక్ష్మ, చిన్నతరహా సంస్థలకు రుణాలను అందించడమే లక్ష్యంగా కేంద్రం తీసుకొచ్చిన ఈ పథకానికి సంబంధించి రుణ పరిమితిని పెంచుతున్నట్లు బడ్జెట్‌లో ఇదివరకే నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ పథకంలో మూడు రకాల రుణాలు ఉంటాయి. శిశు రుణాల కింద రూ.50వేల వరకు, కిశోర రుణాల కింద రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు, తరుణ్ రుణాల కింద రూ.5-10 లక్షల మేర ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నారు. అయితే తాజాగా తరుణ్ ప్లస్ పేరిట కొత్త కేటగిరీని జోడించారు. ఈ తరహా రుణ పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అయితే ఇంతకుముందు ఎవరైతే ఈ తరహా రుణాలు పొంది వాటిని తిరిగి చెల్లించి ఉంటారో వారికి మాత్రమే ఈ రుణాలు అందుతాయని స్పష్టం చేసిది. 2015లో కేంద్రం పిఎంఎంవైను ప్రారంభించింది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు నిధులు సమకూర్చాలనే ఉద్దేశంతో కేంద్రం దీన్ని తీసుకొచ్చింది.



## బాధలో కూరుకుపోయిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, అక్టోబరు 25:** ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో సేవలు అందిస్తున్న ట్విట్టర్ ప్లాట్‌ఫారమ్‌ను దాదాపు 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. మస్క్ వచ్చిన తర్వాత ట్విట్టర్ పేరును ఎక్స్‌గా మార్చారు. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ కంపెనీలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. వీటన్నింటి తర్వాత 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆర్థిక ఫలితాల వివరాలను కార్పొరేట్ వ్యవహారాల శాఖలో దాఖలు చేసింది. ఇండియాలో ట్విట్టర్ కమ్యూనికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా పనిచేస్తున్న ఎక్స్ ఆదాయాలతో పాటు లాభాలు భారీగా క్షీణించినట్లు వెల్లడైంది. గత యేడాదితో పోలిస్తే కంపెనీ భారతీయ విభాగం ఆదాయం దాదాపు 90శాతం పడిపోయింది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.207.7 కోట్లుగా ఉన్న ట్విట్టర్ ఆదాయం ప్రస్తుతం రూ.21.1 కోట్లకు తగ్గింది. ఇదే క్రమంలో కంపెనీ లాభం కూడా 90శాతం తగ్గి రూ.30.4 కోట్ల నుంచి రూ.3.1 కోట్లకు పడిపోయింది. ట్విట్టర్ కంపెనీని మస్క్ స్వాధీనం చేసుకున్న తర్వాత ఇండియాలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో 90శాతం మందిని తొలగించింది. దీని తర్వాత కంపెనీ ఆదాయం కూడా భారీ క్షీణతను చూసింది. ట్విట్టర్‌లో ప్రస్తుతం భారతదేశంలో 12 మంది మాత్రమే పని చేస్తున్నారు. వారి జీతాలు,ఖర్చులు కేవలం రూ.6.2 కోట్లుగా, తొలగింపులకు ముందు వ్యయాలురూ.130.1 కోట్లుగా ఉన్నాయి. ఉద్యోగుల తొలగింపులతో ఖర్చులు దాదాపు 95శాతం తగ్గిపోయాయి. మస్క్ ట్విట్టర్ కంపెనీని సొంతం చేసుకున్న తర్వాత సబ్‌స్క్రిప్షన్ మోడల్ తీసుకురావడంతో ఆదాయాల మార్గం ఏర్పడింది. అయితే ఇతర మార్గాల్లో వస్తున్న ఆదాయాలు భారీగాక్షీణతను చూసినట్లు వెల్లడైంది. వాస్తవానికి ఇండియాలో కోట్ల మంది కస్టమర్లు ఉన్న ట్విట్టర్ దాని ద్వారా ఆదాయాలను ట్యాప్ చేయడంలో భారీగా వెనపడిందని చెప్పుకోవచ్చు. కేవలం ఒక్క రోజులో ఎలాన్ మస్క్ సంపద ఏకంగా 33.5 బిలియన్ డాలర్లు పెరిగి 270 బిలియన్ డాలర్లకు చేరుకుంది. వాస్తవానికి ఇదొక పెద్ద రికార్డు. ఎందుకంటే ఇంత భారీ స్థాయిలో డబ్బును కేవలం ఒక్క రోజులో ఏ బిలియనీర్ సంపాదించి ఉండకపోవచ్చు. మస్క్ తర్వాత బిలియనీర్ల జాబితాలో రెండవ స్థానంలో ఉన్న జెఫ్ బెజోస్ మధ్య దాదాపు 61 బిలియన్ డాలర్లు తేడా ఉంది.





## రతన్ టాటా పెంపుడు శునకం 'టిటో'కు వాటా!

**ముంబై, అక్టోబరు 25:** రతన్ టాటా మూగజీవాలపై ఎంత ప్రేమ చూపించేవారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తన చివరి శ్వాస వరకూ తన పెంపుడు జంతువుల సంరక్షణకు లోటు రాకుండా ఏర్పాట్లు చేశారు. ఒక నివేదిక ప్రకారం రతన్ టాటా రాసిన రూ.10వేల కోట్ల వీలునామాలో తన పెంపుడు జర్మన్ షెపర్డ్ శునకం 'టిటో'ను చేర్చారు. ఈ శునకానికి 'అపరిమిత' సంరక్షణ కోసం ప్రత్యేక నిబంధనలను రూపొందించినట్లు తెలిసింది. ఐదారేళ్ల క్రితం ఇదే పేరుతో ఇంతకు ముందున్న శునకం చనిపోయిన తర్వాత ఇప్పుడున్న టిటోను ఆయన తెచ్చుకుని సంరక్షణ బాధ్యతలు చూసేవారు. రతన్ టాటా దగ్గర చాలా యేళ్లుగా వంటమనిషిగా పనిచేస్తున్న రాజన్ షా ఇకపై టిటో సంరక్షణ బాధ్యతలు చూసుకుంటారు. నివేదిక ప్రకారం టాటాతో మూడు దశాబ్దాలుగా ఉంటున్న పనిమనిషి సుబ్బయ్యకు సంబంధించిన నిబంధనలను కూడా వీలునామాలో చేర్చారు. రూ.10 వేల నాణ్యతకు సీల్, కోట్లకుపైగా ఉన్న రతన్ టాటా ఆస్తులలో అలీ బాగ్‌లోని 2వేలచదరపు అడుగుల బీచ్ బంగ్లా, ముంబైలోని జుహు తారా రోడ్‌లోని 2-అంతస్తుల ఇల్లు, రూ.350 కోట్లకు పైగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు, టాటా సన్స్‌లో 0.83శాతం వాటా లున్నాయి. దీన్ని రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్‌కి బదిలీ చేయనున్నారు.



## మరో కొత్త సేవలకు స్విగ్గీ శ్రీకారం

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** త్వరలో పబ్లిక్ ఇష్యూకు రాబోతున్న ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ మరో కొత్త తరహా సేవలకు శ్రీకారం చుట్టింది. విదేశాల్లో ఉంటున్న వారు భారత్‌లో ఉండే తమ బంధుమిత్రులకు ఫుడ్ ఆర్డర్ చేసుకునేలా ఇంటర్నేషనల్ లాగిన్ సదుపాయాన్ని తీసుకొచ్చింది. అమెరికా, కెనడా, జర్మనీ, యుకే తదితర దేశాల నుంచి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని స్విగ్గీ ఓ ప్రకటనలో తెలిపింది. స్విగ్గీలో ఫుడ్ ఆర్డర్‌తో పాటు స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లో వస్తువులు, డైనవుట్ ద్వారా టేబుల్స్ కూడా బుక్ చేయొచ్చని స్విగ్గీ తెలిపింది. ఇంటర్నేషనల్ క్రెడిట్ కార్డులు, యుపిఐ ద్వారా చెల్లింపులు చేయొచ్చని పేర్కొంది. విదేశాల్లో ఉంటున్న వారు భారత్‌లో నివసిస్తున్న తమ వారిని సర్‌ప్రైజ్ చేసేందుకు ఈ సదుపాయం వినియోగించుకోవచ్చని స్విగ్గీ సహ వ్యవస్థాపకులు ఫణి కిషన్ పేర్కొన్నారు. త్వరలో స్విగ్గీ ఐపిఒకు రాబోతోంది. ఇప్పటికే సెబి నుంచి ఆమోదం పొందిన ఆ సంస్థ, సుమారు రూ.10వేల కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనుంది. ఫ్రెష్, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించనుంది. ఈ క్రమంలోనే ఇటీవల ప్లాట్‌ఫామ్ ఫీజు పెంచింది. దీంతో పాటు ఆహార బోల్ట్ పేరుతో 10 నిమిషాల్లోనే ఫుడ్ డెలివరీ, బల్క్ ఆర్డర్ల కోసం ఎక్స్‌ఎల్ పేరిట కొత్త తరహా సేవలకు శ్రీకారం చుడుతూ వస్తోంది. తాజాగా ఇంటర్నేషనల్ లాగిన సదుపాయాన్ని తీసుకురావడం విశేషం.





Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.